www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 16   సంచిక : 209   శుక్రవారం, ఏప్రిల్ 24, 2026 , పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad






- కార్మికులు ఎలాంటి ఉద్రేకపూరిత చర్యలకు దిగొద్దు
- కాళేశ్వరం తీర్పు పరిశీలించాక తదుపరి చర్యలు
- సిబిఐ విచారణ కోసం ఒత్తిడి పెంచాలని నిర్ణయం
- మంత్రుల జీతాల్లో 50శాతం రిటైర్డ్ ఉద్యోగుల బకాయల చెల్లింపు
- వందరోజుల్లోగా బకాయిలు పూర్తిగా చెల్లింపు
- సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం
- వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, ఉత్తమ్, వాకిటి

# ఆర్టీసీ ఉద్యోగులతో నేడు మంత్రుల బృందం చర్చలు


**హైదరాబాద్,ఏప్రిల్ 23 :** ఆర్టీసీ ఉద్యోగులతో నేడు మంత్రుల బృందం చర్చలు జరుపనుంది. కార్మికులు ఎలాంటి ఉద్రేకపూరిత చర్యలకు దిగొద్దని కేబినేట్ విజ్ఞప్తి చేసింది. కాళేశ్వరం తీర్పు పరిశీలించాక తదుపరిచర్యలు తీసుకోవాలని, న్యాయనిపుణులతో సంప్రదించాలని, సిబిఐ విచారణ కోసం ఒత్తిడి పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేల జీతాల్లో 50శాతం రిటైర్డ్ ఉద్యోగుల బకాయల చెల్లింపునకు ఉపయోగించాలని నిర్ణయించారు. వందరోజుల్లోగా బకాయిలు పూర్తిగా చెల్లింపు చేయనున్నారు. సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. తెలంగాణ కేబినేట్ సమావేశంలో కీలక నిర్ణయాల వివరాలు మంత్రులు పొంగులేటి, ఉత్తమ్, వాకిటి శ్రీహరిలు వెల్లడించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెపై తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో కీలకంగా చర్చ జరిగింది. సమస్య పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు వేగవంతం చేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తూ, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ప్రాణాలు తీసుకోవడం సమస్యకు పరిష్కారం కాదని స్పష్టం చేసిన ఆయన.. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో నేడు కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రుల కమిటీతో చర్చలకు రావాలని కార్మిక సంఘాలకు పిలుపు నిచ్చింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రుల బృందం కార్మిక సంఘాలతో భేటీ మిగతా2లో...

## బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో
# భాజపాదే విజయం

- మే4న రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతాం
- ప్రశాంత వాతారణంలో ఎన్నికలు జరగడం విశేషం
- నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ



**కోల్‌కతా,ఏప్రిల్ 23 :** బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తప్పకుండా విజయం సాధిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గతంలో మనం చూసుకుంటే భారీగా ఓటింగ్ జరిగిన ప్రాంతాల్లో భాజపా ఘన విజయం సాధించింది. బెంగాల్‌లో కూడా మే 4న భాజపా చరిత్ర సృష్టించనుంది. ఆ తర్వాత రాష్ట్రమంతా మిఠాయిలు పంచి వేడుక చేసుకుందాం. దాంతో పాటు ఝాల్‌ముఢీ కూడా పంచుతాం. ఈ మధ్యే నేను విన్నాను. ఝాల్‌ముఢీ కొందరికి షాక్ కొట్టించింది. అది నేను తింటే మంట మాత్రం టీఎంసీకి తగిలిందని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అయిదు దశాబ్దాలుగా రాజకీయాల్లో మిగతా2లో...



2లో

## ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- అదుపుతప్పి ముందున్న వాహనాలను ఢీకొన్న ట్రక్కు
- వాహనాలు ఢీకొనడంతో మంటలు
- చెలరేగి 11మంది సజీవ దహనం

## రాహుల్‌తో పిసిసి చీఫ్ భేటీ

- రాష్ట్రంలో తాజా రాజకీయాలపై వివరణ
- పార్టీ సంస్థాగత నిర్మాణపైనా చర్చ
- నామినేటెడ్ పదవులు, బిసి కులగణనపై ప్రస్తావన



2లో

# పోలింగ్ ప్ర-శాంతం

- తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో రికార్డు స్థాయిలో ఓటింగ్
- బెంగాల్‌లో ఘర్షణలు.. పోలింగ్ కేంద్రాల వద్ద ఉద్రిక్తం
- ఓటేసిన సినీతారలు, ప్రముఖులు



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 23 :**తమిళనాడు, పశ్చిమ బెంగాల్(తొలివిడత) అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ రెండు రాష్ట్రాల్లోనూ రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. గతంతో పోల్చితే పశ్చిమబెంగాల్‌లో 91.35 శాతం నమోదైనట్టు ఎన్నికల సంఘం వెల్లడించింది. తమిళనాడులో 82.24శాతం పోలింగ్ నమోదైంది. చెన్నైలో 84.29 శాతం పోలింగ్ నమోదు కాగా బెంగాల్‌లోని దక్షిణ్ దినాజ్‌పూర్‌లో అత్యధికంగా 93.12శాతం పోలింగ్ నమోదైనట్టు మిగతా2లో...

# ఆజాద్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్

- ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



**గజ్వేల్,ఏప్రిల్ 23 :** సిద్దిపేట జిల్లా ములుగు మండలం తునికి బొల్లారం టీజీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్ లోని 'ఆజాద్ - సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్,ఇన్నోవేషన్ సెంటర్'లో 7,600 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన 'ది ఎక్స్ క్లూజివ్ లీన్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ బేకర్ హ్యూస్'ను గురువారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు. అమెరికాకు చెందిన గ్లోబల్ ఎనర్జీ టెక్నాలజీ కంపెనీ 'బేకర్ హ్యూస్'...ఆయిల్ ఫీల్డ్ సర్వీసెస్/ ఎక్విప్ మెంట్(వోఎఫ్ సీఈ), ఇండస్ట్రియల్ / ఎనర్జీ టెక్నాలజీ మిగతా2లో...

## హైకోర్టు తొలి మహిళా సిజెగా
# జస్టిస్ లిసా గిల్

- అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు



2లో



## నేటినుంచి స్కూళ్లకు
# వేసవి సెలవులు

- తిరిగి జూన్ 12న పాఠశాలలు ప్రారంభం
- ఆర్టీసీ సమ్మెతో గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి


**హైదరాబాద్,ఏప్రిల్ 23 :**తెలంగాణలోని పాఠశాల విద్యార్థులకు వేసవి సెలవుల సందడి మొదలైంది. పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం 23తో ప్రస్తుత విద్యా సంవత్సరం అధికారికంగా ముగిసింది. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వేసవి విరామం ప్రారంభం కానుంది. ప్రభుత్వ క్యాలెండర్ ప్రకారం, ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు సెలవులు కొనసాగుతాయి. దాదాపు 50 రోజుల సుదీర్ఘ విరామం మిగతా2లో...

## కెసిఆర్ కుటుంబంపై చర్యలు
# తీసుకునే దమ్మేది..?

- హైకోర్టు తీర్పు పుణ్యం రేవంత్ రెడ్డిదే
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్ 23 :** కాళేశ్వరం అంశంలో హైకోర్టు తీర్పుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. మాజీ సీఎం కేసీఆర్‌కు ఊరట కలిగించింది హైకోర్టు కాదని.. రేవంత్ రెడ్డి ప్రభుత్వమంటూ వ్యాఖ్యానించారు. గురువారంఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబంపై అనేక ఆరోపణలు చేసిన రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చి రెండేళ్ళైనా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్ములేకే తమపై విమర్శలు చేస్తున్నారని మిగతా2లో...



## వర్సిటీలు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలి: గవర్నర్

**హైదరాబాద్,ఏప్రిల్ 23 :** విశ్వవిద్యాల యాలు కేవలం డిగ్రీలు అందించే కేంద్రాలుగా కాకుండా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సామర్థ్యం, పరిశోధన ఆధారిత వృద్ధిపై దృష్టి సారించాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా సూచించారు. గురువారం లోక్‌భవన్‌లో వర్సిటీల వీసీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉపకులపతులు స్వయంగా తరగతులు బోధిస్తూ విద్యా నాయకత్వానికి ఆదర్శంగా నిలువాలని కోరారు. ప్రభుత్వం కోర్సుల రూపకల్పన, స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి జాతీయ కార్యక్ర మాలపై దృష్టిసారించాలని తెలిపారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. జాతీయ, మిగతా2లో...

## ఆర్టీసీ సమ్మెకు ప్రభుత్వానిదే బాధ్యత

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



2లో

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాదే విజయం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నానని, ఈ ఎన్నికల్లో మాత్రమే హింస తక్కువగా జరిగిందని పేర్కొన్నారు. ఎన్నికలు ఇంత ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగడం కీలకమైన పరిణామం అన్నారు. పశ్చిబెంగాల్ లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ కి ఝుల్మురి భయంకరమైన షాక్ ఇచ్చిందని ప్రధాని మోడీ అన్నారు. టిఎంసి చొరబాటు దారులకు ఆశ్రయం కల్పించడం, మహా జంగల్ రాజ్ ను ప్రోత్సహిస్తోందని మోడీ ఆరోపించారు. బెంగాల్ లో బిజెపి అధికారంలోకి వస్తే మతువా, నమశూద్ర వర్గాలకు ఆశ్రయం కల్పిస్తామని మోడీ కృష్ణనగర్లో జరిగిన ఎన్నికల ర్యాలీలో హామీనిచ్చారు.. ఈ ర్యాలీలో మోడీ ప్రసంగించారు. 'మీరు బిజెపి- ఎన్డిఎ విజయ పతాకాన్ని ఎగురవేయా లి. మే 4న బెంగాల్లో బిజెపి విజయోత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేస్తారు. ఝుల్మురిని కూడా అందజేస్తారు. ఝుల్మురి కొంతమందికి పిడుగులాంటి షాక్ ఇచ్చింది. నేను ఝుల్మురి తిన్నాను. కానీ ఆ ఝుల్ (మసాలా) టిఎంసిని తాకింది' అని అన్నారు. బెంగాల్ ప్రజలు టిఎంసి పాలనను వ్యతిరేకిస్తున్నారు. 15 ఏళ్ల క్రితం కమ్యూనిస్టులను వ్యతిరేకించారు. ఇప్పుడు టిఎంసి జంగిల్ రాజ్ కి వ్యతిరేకంగా నిలబడ్డారు. దీనికి అణచివేతదారులు, అవినీతిపరులే జవాబుదారీగా ఉంటారు. మా మంత్రం సబ్కా సాథ్, సబ్కా వికాస్ అని మీకు తెలుసు. మే 4వ తేదీ తర్వాత పశ్చిమ బెంగాల్లో సుపరిపాలనకు కొత్త హామీ ప్రారంభం కానుందని అన్నారు. మతువా సమాజం, నమశ్రూద సమాజం, శరణార్థి కుటుంబాలు టిఎంసికి భయపడాల్సిన పనిలేదు. మీకు ఎవరు హానీ చేయలేరు. ఆశ్రయం, గౌరవం కోరుతూ భారతదేశానికి వచ్చిన వారందరికీ తాను అండగా నిలుస్తారని మోడీ హామీనిచ్చారు. బెంగాల్లో ఏర్పడే బిజెపి ప్రభుత్వం సిఏఎ కింద పౌరసత్వం మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేస్తోందని మోడీ అన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులతో నేడు మంత్రుల బృందం చర్చలు

(మొదటి పేజీ తరువాయి)

కానుంది. ఈ క్రమంలోనే తెలంగాణ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరాలు వెల్లడించారు. మీడియా సమావేశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి కూడా పాల్గొన్నారు. ఇకపోతే మంత్రులు, ఎమ్మెల్యేల వేతనాల్లో 50 శాతం రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాలని కేబినెట్ నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. అలాగే, సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని కూడా నిర్ణయించినట్లు చెప్పారు. ఆర్టీసీ సమ్మెపై కేబినెట్లో సుదీర్ఘంగా చర్చ జరిగినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. సమస్య పరిష్కారానికి ఐదుగురు మంత్రులతో కార్మిక సంఘాలతో చర్చలు జరపనున్నట్లు వెల్లడించారు. కార్మికులు క్షణికావేశానికి లోనుకావొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని, చర్చల ద్వారా పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. అలాగే, రెవెన్యూ రిసోర్సెస్ కమిటీని ఏర్పాటు చేసినట్లు కూడా కేబినెట్ నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కార్మికులు తొందరపడొద్దని, డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. కార్మికులు ప్రాణాలు తీసుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే, కార్మికులు సంయమనం పాటించాలని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. ప్రాణాలు తీసుకోవడం సరైంది కాదని, ఆర్టీసీ కార్మికుల పాత్ర రాష్ట్ర సాధనలో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని ఆయన కోరారు. అలాగే, కేబినెట్ సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపైనా కూడా చర్చ జరిగింది. ఈ కేసులో సిబిఐ విచారణకు ఒత్తిడి తేవాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఇకపోతే గతంలో పదేండ్లు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించి వేల కోట్ల బిల్లులు పెండింగ్ లో పెట్టింది. తెలంగాణ ఏర్పడే నాటికి ఒక్క రూపాయి కూడా బకాయి లేదు. రిటైర్మెంట్ ఏజ్ పెంచటంతో పాటు రిటైరైన ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ ఇవ్వకపోవటంతో రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. రాష్ట్ర మంత్రివర్గం ఈ సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. రిటైర్డ్ ఉద్యోగులు ఆఫీసుల చుట్టూ, సచివాలయం చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా వెంటనే వారికి ఇచ్చే బకాయిల చెల్లింపులకు తగిన చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. రెగ్యులర్ ఉద్యోగులకు సంబంధించి రూ.6,200 కోట్లు, రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సినవి రూ.8 వేల కోట్లు పెండింగ్ లో ఉన్నాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వీటిని వెంటనే ఇవ్వలేని పరిస్థితి ఉన్నప్పటికీ వెంటనే ప్రత్యామ్నాయ మార్గాలన్నీ అన్వేషించి, అవసరమైన నిధులు సర్దుబాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. అవసరమైతే తమ జీతాలు, ప్రజా ప్రతినిధులకు ఇచ్చే జీతాల నుంచి 50 శాతం రిటైర్డ్ ఉద్యోగులకు వెంటనే సర్దుబాటు చేయాలని మంత్రులందరూ ఉదారంగా ముందుకువచ్చారు. రిసోర్స్ మొబిలైజేషన్ సబ్ కమిటీ వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘాలు, బాధ్యులైన వారందరినీ పిలిచి చర్చలు జరపాలని, వీలైనంత తొందరగా ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. వంద రోజుల్లోగా రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపు దిశగా తగిన ఏర్పాట్లు చేయాలని నిర్ణయించింది. పీఏసీఎస్ ఛైర్మన్లను రాబోయే రోజుల్లో నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేస్తాం. గచ్చిబౌలి స్టేడియాన్ని అభివృద్ధి చేసేందుకు టాటా సంస్థ అంగీకరించింది. ఈ స్టేడియంలోని 76 ఎకరాలను రూ.700 కోట్లతో అభివృద్ధి చేయనుందని తెలిపారు.

# కాళేశ్వరంపై సుప్రీం కోర్టులో అప్పీల్

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్,ఏప్రిల్ 23 :** కాళేశ్వరం ప్రాజెక్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాళేశ్వరం తీర్పును సవాలు చేస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని టీజీ సర్కార్ నిర్ణయించింది. ఇప్పటికే న్యాయ విభాగంతో చర్చలు పూర్తయ్యాయని, తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలపై న్యాయస్థానంలో పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లోనూ, పాలనా వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. కాగా, కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెల్లడించిన సంగతి తెలిసిందే. కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా బీఆర్ఎస్ అధ్యక్షుడు,



మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్, మాజీ ఐఏఎస్ ఎస్‌కే జోషిపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అంతేకాకుండా, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణలో పలు నిబంధనలు పాటించలేదని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో కమిషన్ నివేదిక ఆధారంగా ముందస్తు చర్యలు చేపట్టరాదని స్పష్టం చేసింది.

## నేటినుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత, జూన్ 12న పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి. సాధారణంగా ఏప్రిల్ నెలాఖరు వరకు తరగతులు నిర్వహించేవారు, కానీ ఈసారి ఎండలు తీవ్రమవుతుండటంతో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగానే సెలవులు ప్రకటించారు. విద్యా సంవత్సరం చివరి రోజైన గురువారంతో తరగతులు ముగియనుండటంతో, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ఒక ముఖ్యమైన ఆదేశాన్ని జారీ చేసింది. అన్ని ప్రభుత్వ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు , కేజీబీవీలలో 'తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం' నిర్వహించాలని సూచించారు.

ఈ సమావేశాల్లో విద్యార్థుల ప్రగతి నివేదికలను అందజేయడమే కాకుండా.. వేసవి కాలాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో చర్చించారు. వరుస పరీక్షల ఒత్తిడి తర్వాత విద్యార్థులకు ఈ 50 రోజుల సెలవులు గొప్ప ఉపశమనాన్ని ఇస్తాయి. అయితే ఎండలు ఎక్కువగా ఉన్నందున, పిల్లలు బయట తిరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. మొత్తానికి సందడి, కేరింతల మధ్య పిల్లల వేసవి విడిది రేపటి నుంచే ప్రారంభం కాబోతోంది. అయితే ఆర్టీసీ సమ్మెతో గ్రామాలకు వెళ్లాలనుకున్న వారికి తీవ్రనిరాశ ఎదురయ్యింది. సమ్మెతో ఊళ్లకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. సమ్మె ముగిస్తేనే ఎక్కడికైనా వెళ్లడానికి అవకాశం ఉంటుంది.

## రాహుల్‌తో పిసిసి చీఫ్ భేటీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 23 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ దిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాహుల్‌కు టీపీసీసీ చీఫ్ వివరించారు. అదేవిధంగా రాష్ట్రంలో తాజా రాజకీయ అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. కాంగ్రెస్ ఆర్గనైజేషన్ కార్యక్రమాలు, డీసీసీ అధ్యక్షుల నియామకాలు, జిల్లా కమిటీలు, మండల కమిటీల నియామకాలను రాహుల్‌కు వివరించారు. తెలంగాణలో కులగణన సమాచారాన్ని ప్రకటించినట్లు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. మహిళా రిజర్వేషన్లలో బీసీ రిజర్లేషన్లనూ జోడించాలని రాహుల్‌కు విజ్ఞప్తి చేశారు. రాబోయే ఏఐసీసీ జాతీయ ఓబీసీ సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించాలని కోరారు. ఈ విజ్ఞప్తులకు రాహుల్ గాంధీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలోని రాష్ట్ర కాంగ్రెస్ ప్రతినిధి బృందం నేడు ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసింది. ఈ బృందంలో రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, సీనియర్ నేత వి. హనుమంతరావు కూడా ఉన్నారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం, ప్రభుత్వ పనితీరుపై ఈ సందర్భంగా కీలక చర్చలు జరిగాయి. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాల పురోగతిని రాహుల్ గాంధీ ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నట్టు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలు ప్రజల్లోకి ఏ మేరకు వెళ్తున్నాయనే అంశంపై రాహుల్ ఆరా తీసినట్టు సమాచారం. ముఖ్యంగా సంస్థాగత వ్యవహారాలు, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపే దిశగా మహేష్ కుమార్ గౌడ్ రాహుల్‌కు వివరణ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ భేటీలో బీసీ జనగణన ప్రధానాంశంగా చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. 'బీసీ గణన చేస్తామని ప్రధాని మోదీ చెప్పారు, కానీ అది క్షేత్రస్థాయిలో అమలు కావాలి' అని రాహుల్ పేర్కొన్నట్టు సమాచారం. బీసీ మహిళలకు కూడా రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌ను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. తెలంగాణలో పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు తీపి కబురు అందిస్తూ మహేష్ కుమార్ గౌడ్ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పోస్టులను మే నెలలోగా భర్తీ చేస్తామని ఆయన వెల్లడించారు. దీనికి సంబంధించి ఇప్పటికే కసరత్తు పూర్తయిందని, త్వరలోనే తుది నిర్ణయం వెలువడుతుందని తెలిపారు. రాహుల్ గాంధీతో భేటీ అత్యంత సంతృప్తికరంగా సాగిందని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి రాహుల్ కొన్ని సూచనలు చేశారని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

## ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**లక్నో,ఏప్రిల్ 23 :** ఉత్తర్‌ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ఒక ట్రక్కు అదుపుతప్పి పలు వాహనాలను ఢీకొట్టడంతో 11 మంది సజీవ దహనమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు లసోడా ప్రాంతం వైపు వెళుతున్న ఓ ట్రక్కు బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో అది అదుపుతప్పి ముందువెళుతున్న కారును, కంటైనర్‌ను ఢీకొట్టింది. ఈ క్రమంలో కంటైనర్ దానిముందు ప్రయాణికులతో వెళుతున్న ఓ బొలేరును ఢీకొట్టడంతో మంటలు చెలరేగాయి. దీంతో బొలేరోలోని 11 మంది ప్రయాణికులు మంటల్లో చిక్కుకొని సజీవదహనం అయ్యారు. ఈ ప్రమాదానికి కారణమైన ట్రక్కు డ్రైవర్ కూడా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక దళాలు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తీసుకొచ్చి.. డ్రైవర్‌ను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. మృతుల వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయని, ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తును కూడా ప్రారంభించినట్లు తెలిపారు. ప్రమాదం నేపథ్యంలో ఈ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

## పోలింగ్ ప్రశాంతం

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. సాయంత్రం 6గంటలతో పోలింగ్ సమయం ముగియగా.. అప్పటికే క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు వేసేందుకు అనుమతించారు.తమిళనాడులో 234 స్థానాలకు, పశ్చిమ బెంగాల్‌లో తొలివిడతలో భాగంగా 152 స్థానాలకు పోలింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఉదయం 7గంటలకే పోలింగ్ ప్రారంభమైనప్పటికీ ఓటర్లు ఎండను సైతం లెక్క చేయకుండా భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తొలి గంటల్లోనే పలువురు ప్రముఖులు పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తన కుటుంబసభ్యులతో వచ్చి ఓటు వేశారు. సినీతారలు, ప్రముఖ రాజకీయ నాయకులు రజనీకాంత్, కమల్‌హాసన్, టీవీకే అధినేత విజరు తదితరులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. **పశ్చిమబెంగాల్‌లో అక్కడక్కడ ఉద్రిక్తతలు** పశ్చిమ బెంగాల్‌లోని పలు జిల్లాల్లో ఉద్రిక్తత, అశాంతి నెలకొన్నట్టు వార్తలు వచ్చాయి. ముర్షిదాబాద్‌లో టీఎంసీ కార్యకర్తలకు, ఏయూజేపీ వ్యవస్థాపకుడు హుమాయున్ కబీర్‌కు మధ్య ఘర్షణ జరిగింది.సిలిగురిలో టీఎంసీ, బీజేపీ కార్య కర్తల మధ్య వేర్వేరు ఘర్ష ణలు జరిగినట్టు సమా చారం. కుమార్ గంజ్‌లో తన పోలింగ్ ఏజెంట్లను పలు బూత్‌ల నుంచి తొల గించారని బీజేపీ అభ్యర్థి సువేందు సర్కార్ ఆరోపిం చారు.తనపై దాడి జరిగిం దనీ ఆయన పేర్కొన్నారు.

## హైకోర్టు తొలి మహిళా సిజెగా జస్టిస్ లిసా గిల్

**అమరావతి,ఏప్రిల్ 23 :** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తి (సీజే)గా నియమితులైన జస్టిస్ లిసా గిల్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ చరిత్రాత్మక మైలురాయి.. ఉన్నత న్యాయవ్యవస్థలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపొందించే దిశగా కీలక ముందడుగును సూచిస్తోందని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. సివిల్, క్రిమినల్, రాజ్యాంగ సంబంధిత విభిన్న కేసులను సమర్థంగా నిర్వహిస్తూ.. విశిష్టమైన, ఆదర్శప్రాయమైన న్యాయవృత్తిని నిర్మించుకున్నారని తెలిపారు. న్యాయం పట్ల నిబద్ధతతో గౌరవాన్ని సంపాదించుకున్నారని చెప్పారు. జస్టిస్ లిసా గిల్ పదవీకాలం విజయవంతంగా, స్ఫూర్తిదాయకంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే)గా జస్టిస్ లిసా గిల్ నియమితులైన విషయం తెలిసిందే. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ నియామకానికి ఆమోదముద్ర వేయడంతో కేంద్ర న్యాయశాఖ బుధవారం నోటిఫికేషన్ జారీచేసింది. సీజేగా జస్టిస్ లిసా గిల్ నియామకం ఈ నెల 25 నుంచి అమల్లోకి వస్తుందని అందులో పేర్కొంది. హైకోర్టు ప్రస్తుత సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ఈ నెల 24న పదవీ విరమణ చేయనున్నారు.

## ఆర్టీసీ సమ్మెకు ప్రభుత్వానిదే బాధ్యత

**హైదరాబాద్,ఏప్రిల్ 23 :** కార్మికుల పక్షాన ఉంటానని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ ఇద్దరే అంటూ వ్యాఖ్యానించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు ఇస్తుందని రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెపై ఆయన తీవ్రంగా స్పందిం చారు. ప్రభుత్వం అసలు సమస్యలు పక్కన పెట్టి కేబినెట్ అంటూ కాలయాపన చేస్తోందని మండిప డ్డారు. పీఆర్సీ మీద అప్పుడు కేసీఆర్ మాట ఇచ్చి తప్పారని గుర్తుచేశారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని విమర్శించారు. అన్ని జిల్లాల వ్యాప్తంగా బీజేపీ పార్టీ కార్యకర్తలు వారికి మద్దతుగా ఉంటారని తెలిపారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని.. లేదంటే బీజేపీ తరుఫున ఆందోళనలో పాల్గొంటామని అన్నారు. రేపు(శుక్రవారం) ఆర్టీసీ కార్మికు లతో ప్రభుత్వం చర్చలు జరపాలని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు డిమాండ్ చేశారు.

## కెసిఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్మేది..?

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. రెండేళ్లు ఫామ్‌హౌస్‌లో పడుకుని ఇప్పుడు మళ్లీ కేసీఆర్ మోటార్లకు మీటర్లు అంటు న్నారని కేంద్ర మంత్రి సెటైర్ విసిరారు. పదేళ్ల నుంచి అదే పాట పడుతున్న కేసీఆర్ ఒక్కరోజూ దాన్ని నిరూపించలేకపోయారని విమర్శించారు. మైక్ దొరికితే ఆయనంత మేధావి ఎవరూ లేరని కేసీఆర్ అనుకుంటారన్నారు. ఆర్టీసీ కార్మికులకు రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి న్యా యం చేయాలని డిమాండ్ చేశారు. ఒక్క జీవోతో వాళ్ల సమస్యలు పరిష్కారం అయ్యేవని.. కానీ ఆర్టీసీ కార్మికులను రేవంత్ రెడ్డి ఇబ్బంది పెడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆజాద్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్

(మొదటి పేజీ తరువాయి)

(ఐఈటీ), టెక్నాలజీ / డిజిటల్ సొల్యూషన్స్ తదితర రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా 120 దేశాల్లో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. తాజాగా ప్రారంభమైన ఈ యూనిట్ లో బేకర్ హ్యూస్.... ఇండస్ట్రియల్ / ఎనర్జీ టెక్నాలజీ విభాగానికి అవసరమైన హై ప్రెసిషన్ ఉత్పత్తులు తయారవుతాయి.కొత్తగా 230 హై స్కిల్డ్ వర్క్ ఫోర్స్ కి ఉపాధి లభిస్తుంది. తయారీ రంగంలో 'మేడ్ ఇన్ తెలంగాణ' మరింత విశ్వవ్యాప్తం అవుతుంది.

## వర్సిటీలు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలి: గవర్నర్

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను ఉన్నత విద్య, పరిశోధనలో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ ఈ పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్కే మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్, ఆయా వర్సిటీల వీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ టి సి కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**వారికి మా సంపూర్ణ మద్దతు**
**సేవాలాల్ స్టూడెంట్**
**యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్**



**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23(పీపుల్స్ న్యూస్)**ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మె పట్ల సేవాలాల్ స్టూడెంట్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్ స్పందించారు.ఆర్టీసీ సమ్మె కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు బస్సులు లేకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. తాత్కాలికంగా పోలీస్ పర్యవేక్షణలో కొన్ని ప్రైవేట్ బస్సులు నడపడం కాకుండా, పూర్తి స్థాయిలో ప్రభుత్వ ఆర్టీసీ బస్సులు నడపాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే సాధారణ ప్రజలు కూడా ఈ సమ్మె వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్కూల్, కాలేజీలకు సెలవుల సమయంలో ఇంటికి వెళ్లేందుకు కూడా రవాణా సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.ఆర్టీసీ కార్మికులు తమ హక్కుల కోసం చేస్తున్న ఈ సమ్మెకు మేము సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాము. అయితే విద్యార్థులు ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి, కార్మికుల న్యాయమైన డిమాండ్లను త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల మధ్య చర్చలు జరిపి, త్వరలోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నాము. విద్యార్థులు మరియు ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి.గుగులోత్ సంతోష్ నాయక్ రాష్ట్ర అధ్యక్షుడు సేవాలాల్ స్టూడెంట్ యూనియన్, తెలంగాణ

# మిస్సయిన సెల్ ఫోన్ అందజేసిన ఎస్పీ రామ్నాథ్ కేకన్ ఎస్ఐ చల్ల రాజు



**ములుగు జిల్లా ప్రతినిధి 23 (పీపుల్స్ న్యూస్)**గత రెండు సంవత్సరాల క్రిందట నా ఫోన్ మిస్సింగ్ అయింది నాతోని పాటు 25 మంది ఫోన్ మిస్సింగ్ అయింది అదే సంవత్సరంలో.. ప్రభుత్వ నూతనంగా ప్రవేశ పెట్టిన ఈసీఆర్ పోర్టల్ ద్వారా వెంకటాపురం ఎస్ఐ చల్ల రాజు, కానిస్టేబుల్ సాంబయ్య ఇద్దరి సమన్వయంతో 25 ఫోన్ లను రికవరీ చేయడం జరిగింది. ములుగు ఎస్పీ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు వెంకటాపూర్ ఎస్ఐ చల్ల రాజు సహకరించిన కానిస్టేబుల్ సాంబయ్య కి అదేవిధంగా ములుగు జిల్లా పోలీసు అందరికీ కూడా కృతజ్ఞతలు వందనాలు తెలియజేసుకుంటున్నాము...

# ములుగు మండలం వెన్నెల గ్రామ సంఘం జంగాలపల్లి ఆధ్వర్యంలో

**ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ములుగు మార్కెట్ చైర్మన్ రేగ కళ్యాణి ప్రారంభం**





**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (పీపుల్స్ న్యూస్)** ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్ ఆత్మ చైర్మన్ రవీందర్ రెడ్డి ,స్థానిక సర్పంచ్ మోహన్ ఇంచర్ల సర్పంచ్ కుమార్ గౌడ్ బంజరు పల్లి సర్పంచ్ కునూర్.అశోక్ గౌడ్ డిపిఎం మార్కెటింగ్ శ్రీనివాస్ , శ్రీనిధి ఆర్ ఎం ,ఏపీఎం ములుగు, విజయలక్ష్మిసీసీ,వివో అధ్యక్షురాలు లక్ష్మీ పిపిసి కమిటీ సభ్యులు, వివో ఏలు, రైతులు, హమాలీలు, మహిళలు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ పుస్తక దినోత్సవం.

**కుల నిర్మూలన పుస్తకం బహుకరణ.**




**ఖమ్మం /నేలకొండపల్లి/ఏప్రిల్ 23/(పీపుల్స్ న్యూస్)** బుద్ధ సొసైటీ ఆఫ్ ఇండియా ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు కట్టెకోల వెంకటేశ్వరరావు గౌడ్ నేలకొండపల్లి మండలంలోని బోదుల బండ గ్రామ గ్రంథాలయ ఇన్చార్జి వై. చిన్నప్ప కి డాక్టర్ బాబాసాహెబ్ బి. ఆర్. అంబేద్కర్ రచించిన "కుల నిర్మూలన' గ్రంథాన్ని బహుకరించటం జరిగింది. ప్రపంచ ప్రఖ్యాత రచయిత షేక్స్పియర్ పుట్టినరోజును ప్రపంచ పుస్తక దినోత్సవం గా జరుపుకుంటారని అన్నారు. అలాగే,"చినిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ మంచి పుస్తకం కొనుక్కో" అని అన్న ప్రముఖ సంఘ సంస్కర్త, రచయిత కందుకూరి వీరేశలింగం పంతులు మాటను ఈ సందర్భంగా గుర్తు చేశారు. పుస్తక పఠనం ద్వారా వచ్చే జ్ఞానం, బాహ్య సౌందర్యం (దుస్తులు) కంటే చాలా ముఖ్యమని ఆయన తెలియజేశారు. గ్రామ గ్రంథాలయ అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బోదులబండ గ్రామ సర్పంచ్ కట్టెకోల నాగార్జున్, గ్రామస్తులు మరికంటి కన్నయ్య, వి. కిషోర్, మొక్క వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ సమ్మెకు సీపీఎం సంపూర్ణ మద్దతు

**రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి ఆర్టీసీ కార్మిక సమస్యలు పరిష్కరించాలి**
**--సీపీఎం మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్**



**బాలానగర్ ఏప్రిల్ 24 ( పీపుల్స్ న్యూస్)**రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సీపీఎం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కూకట్ పల్లి డిపో ముందు ఆర్టీసీ కార్మికులు ఈ నెల 22 నుండి సమ్మె బాట పట్టగా, వారికి సంఘీభావంగా ప్రకటించి సీపీఎం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, కూకట్పల్లి మండల కార్యదర్శి ఎం. శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల సమస్యలపై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. ఫిబ్రవరి 24న నిర్వహించిన "చలో ఇందరా పార్క్" కార్యక్రమం తర్వాత కూడా ప్రభుత్వం, అధికారులతో చర్చలు కొనసాగుతున్నప్పటికీ, సమస్యల పరిష్కారంలో ఎలాంటి పురోగతి లేదని అన్నారు. 45 రోజుల ముదే సమ్మె నోటీస ఇచ్చినా ప్రభుత్వం నుంచి స్పందన లేదన్నారు. కార్మిక సంఘాలు ఉమ్మడిగా జేఏసీ ఏర్పాటు చేసి, 45 రోజుల ముందే సమ్మె నోటీసు ఇచ్చినా, ఇప్పటివరకు ప్రభుత్వం చర్చలకు ముందుకు రాకపోవడం దురదృష్టకరమన్నారు. ఆర్టీసీని ప్రైవేట్ బస్సులతో నడపాలని ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని విమర్శించారు. "కార్మికులు కూడా తమ హక్కుల కోసం ఎంత వరకు పోరాడతారో ప్రభుత్వం చూడాల్సిందని హెచ్చరించారు.

కార్మికుల ప్రధాన డిమాండ్లు

- ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయాలి, ఆర్టీసీని ప్రైవేటీకరణ చేయకూడదు, ఎలక్ట్రిక్ బస్సులను కాంట్రాక్టులపై కాకుండా ప్రభుత్వం స్వయంగా కొనుగోలు చేయాలి, ప్రస్తుత బస్సులను ఎలక్ట్రిక్గా మార్పిడి చేస్తే మరింత ప్రయోజనం ఉంటుందని సూచించారు. అదేవిధంగా గత రెండేళుగా ఉన్న పెండింగ్ ఉన్న రిటైర్డ్ కార్మికులకు ఇవ్వాల్సిన గ్రాట్యుటీ, బెనిఫిట్స్ను వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి హెచ్చరించారు. ప్రభుత్వం ప్రజా ధనం కాంట్రాక్టర్లకు మళ్లిస్తూ, కార్మికులను రోడ్డున పడేయడం సరైంది కాదని సీపీఎం నాయకులు హెచ్చరించారు.

"కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల నాయకులు ఏ. విజయ, ధర్మరావు, రాములు, సత్తయ్య, జోగారావు, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. కార్మికుల పోరాటానికి సీపీఎం అండగా నిలుస్తూ, ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేసింది.

# జనగణన కార్యక్రమం సమర్ధవంతంగా నిర్వహించాలి

**జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారి ఎం. ప్రకాష్.**





**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23( పీపుల్స్ న్యూస్)**జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారి ఎం. ప్రకాష్ ఎన్యుమరేటర్స్/సూపర్ వైజర్లు కు తెలిపారు.గురువారం మొదటిరోజు మున్సిపాలిటీ ములుగు జనగణన, ఇండ్ల గణన శిక్షణ కార్యక్రమాన్ని ఆర్ అండ్ బి గేస్ట్ హౌస్ ములుగు లో ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య ప్రణాళికా అధికారి మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ నిర్వహణ, మొత్తము 33 ప్రశ్నలతో కూడిన వివరాలు ఉంటాయని ప్రతి ప్రశ్నకు తగిన సమాధానాన్ని సరిగా నమోదు చేయాలన్నారు. తొలుత మే 11 నుంచి జూన్ 9 వరకు సర్వే చేపడతామని ఆ తర్వాత రెండో విడత 2027 ఫిబ్రవరిలో జనాభా గణన సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గణన చేయాలని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ పద్ధతి ద్వారా చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ములుగు మున్సిపాలిటీ కమిషనర్ రమేష్ ఇంచార్జ్ అధికారిగా వ్యవహరిస్తారు. ఏ.మధుసూదన్, డి. వెంకటేశ్వర్లు పర్యవేక్షకులకు శిక్షణ అందించారు.ఈ కార్యక్రమంలో భూక్య లాల్, గణాంకాధికారి, హమీద్, మాస్టర్ ట్రైనర్ పాల్గొన్నారు.

# వెంకటాపూర్(రామప్ప )యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా రెండవసారి అవకాశం

**అందుకున్న-కట్టెకోళ్ల.వెంకటేష్ యాదవ్**
**నా ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన ప్రతిఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు,కృతజ్ఞతలు**
**కట్టెకోళ్ల.వెంకటేష్ యాదవ్**



**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23(పీపుల్స్ న్యూస్)** వెంకటాపూర్(రామప్ప )యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా మరొకసారి అవకాశం కల్పించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు-జక్కిడి.శివచరణ్ రెడ్డి, మంత్రి-సీతక్క కు జిల్లా అధ్యక్షులు-పైడాకుల.అశోక్ కు,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి-కుంజా.సూర్య కు గ్రంధాలయ చైర్మన్-భానోతు.రవిచందర్ కి,పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్-బైరెడ్డి.భగవాన్ రెడ్డి కి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు-ఇస్సార్ ఖాన్ కి,నియోజకవర్గ యూత్ అధ్యక్షులు-మారం.సుమన్ రెడ్డి కి,వెంకటాపూర్ మండల అధ్యక్షులు-చెన్నోజు.సూర్యనారాయణ కు మండల వర్కింగ్ ప్రెసిడెంట్-బండి.శ్రీనివాస్ నాకు సామాజిక మాధ్యమాల్లో(సోషల్ మీడియా)నాకు ఎల్లప్పుడూ సహకరిస్తూ,నా కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే దిశగా సహాయ-సహకారాలు అందిస్తున్న సోషల్ మీడియా కో-ఆర్డినేటర్-జానపట్ల.రాజ్ కుమార్ తమ్ముడికి నాకు సహకరించిన ప్రతి ఒక్క నాయకులకు,కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు,ఎల్లప్పుడూ పార్టీకి అందుబాటులో ఉంటూ మంత్రి-సీతక్క అడుగుజాడల్లో నడుచుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని,నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు-కృతజ్ఞతలు ఇట్లు కట్టెకోళ్ల.వెంకటేష్.

# నేటి తో ముగిసిన పాఠశాలలు....

**ఈ నెల 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ...**
**పేరెంట్స్ ఉపాధ్యాయుల మీటింగ్ లో విద్యార్థులకు వార్షిక ప్రోగ్రెస్ రిపోర్ట్స్ పంపిణీ....**
**విద్యార్థులకు వేసవి సెలవుల పై పలు సూచనలు చేసిన హెచ్ఎం భాగ్యలక్ష్మి.....**







**ములుగు/వెంకటాపూర్, ప్రతినిధి ఏప్రిల్23( పీపుల్స్ న్యూస్)** వెంకటాపూర్ మండలం లోని నల్లగుంట గ్రామ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో గురువారం రోజున పాఠశాలకు చివరి రోజు కాగా విద్యార్థుల యొక్క తల్లితండ్రులకు మరియు ఉపాధ్యాయులకు ఈ వార్షిక సం.రం చివరి మీటింగ్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా గా గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్ హాజరు కావడం జరిగింది.ఇందులో భాగం గా విద్యార్థులకు ఆన్లైన్ ప్రోగ్రెస్ రిపోర్టర్ లను గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్ మరియు పాఠశాల హెచ్ఎం భాగ్యలక్ష్మి చేతుల మీదుగా విద్యార్థులకు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం ను ఉద్దేశించి గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఉత్తీర్ణులైన విద్యార్థులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే వచ్చే అకాడమిక్ ఇయర్ గాను ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని దానికి గాను తల్లిదండ్రులతో మమేకమై విద్యార్థులను పాఠశాలకు వచ్చేలా అందరం కలిసికట్టుగా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, తెలియజేయడం జరిగింది.హెచ్ఎం భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవు లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కే. భాగ్యలక్ష్మి,పాఠశాల వార్డ్ మెంబర్ ఇటికాల సుమలత,ఉపాధ్యాయులు కే. సుబ్బారెడ్డి, జి.సృజన, నాసిమ్మత్తర్,ఎ స్.శ్రీనివాస చారి,సిహెచ్.శ్రీనివాస్,కే. నరేష్,ఎస్. పద్మకర్ రెడ్డి, మక్బూల్ పాషా,తల్లి తండ్రులు రామగిరి శ్రీనివాస్,బుర్ర సదానందం,బొడ్డుపెల్లి రాజకోమరయ్య, అనూష,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# మొగుళ్ళపల్లి మండలంలో ఆటో బోల్తా

**-ఒకరి మృతి -ఇద్దరికీ గాయాలు**




**మొగుళ్ళ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 23( పీపుల్స్ న్యూస్)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో తీవ్ర విషాదం నెలకొంది. సైదాపూర్ మండలం సోమారం గ్రామానికి చెందిన కోల సాన్విక-అనిల్ దంపతుల కుమార్తె సాత్విక మండలంలోని కొరికిశాల గ్రామంలో గల కస్తూర్బా గురుకుల పాఠశాలలో విద్యనభ్యసిస్తుంది. ప్రస్తుతం ప్రభుత్వం వేసవి సెలవులను ప్రకటించడంతో..గురువారం అమ్మాయిని ఇంటికి తీసుకెళ్లేందుకు సొంత ఆటోపై దగ్గరి బంధువైన ఎదురుకొల్ల స్వప్నతో కస్తూర్బా గురుకుల పాఠశాలకు చేరుకున్నారు. కాగా కస్తూర్బా గురుకుల పాఠశాల నుండి ఇంటికి తిరుగు ప్రయాణంలో పర్లపల్లి, పెద్దకొమటిపల్లి గ్రామాల మధ్యన ఆటో అదుపుతప్పి బోల్తా పడడంతో కోల సాన్విక (24) అక్కడికక్కడే మృతి చెందింది. కోల అనిల్ తీవ్ర గాయాల పాలయ్యాడు. కోల సాత్విక, ముదురుకోళ్ల స్వప్నలు స్వల్ప గాయాల పాలయ్యారు. అక్కడున్న స్థానికులు వెంటనే 108కి కాల్ చేయగా..చికిత్స నిమిత్తం వారిని జమ్మికుంటలోని ప్రభుత్వ ఆసుపత్రికి, మెరుగైన వైద్యం కోసం హుజురాబాద్ లోని సివిల్ ఆస్పత్రికి తరలించారు. కాల్ చేయగానే వెంటనే స్పందించిన 108 సిబ్బంది శీలపాక రాజు, సత్యంలను ప్రజలు, అధికారులు అభినందించారు.

శుక్రవారం,
ఏప్రిల్ 24, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక


# కాటమయ్య రక్షా కిట్ల పంపిణీ పాల్గొన్న భూపాలపల్లి ఎం ఎల్ ఎ

**గండ్ర సత్యనారాయణరావు**

**తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్**



**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (పీపుల్స్ న్యూస్)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ గౌడ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారినిఇందిరా అధ్యక్షతన భూపాలపల్లి శాసన సభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా 110కాటమయ్య రక్షా కిట్ల ను ప అంపిని చేశారుఇట్టి కార్యక్రమం లో భూపాలపల్లి మున్సిపల్ చైర్మెన్ బుర్ర కొమురయ్య గౌడ్ వి ఐ ఎస్ చైర్మెన్ శ్రీనివాస్ ఎక్సయిజ్ సి ఐ ఎస్ ఐ తెలంగాణ గౌడ సంఘము గౌరవ అధ్యక్షులు ఎరుకొండ సంపత్ కుమార్ గౌడ్ తెలంగాణ గౌడ సంఘము రాష్ట్ర కమిటీ మెంబర్ కొండపాక సాంబయ్య గౌడ్ తెలంగాణ గౌడ సంఘము జిల్లా కార్యదర్శి మామిండ్ల శ్రీనివాస్ గౌడ్ ట్రెజరర్ గడ్డం సదానందం గౌడ్ జిల్లా నాయకులు కోటగిరి సతీష్ గౌడ్ జిల్లా నాయకులు తాటి అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# కూకట్ పల్లి డిపో వద్ద ఆర్టీసీ కార్మికుల గళం -- ప్రభుత్వంలో విలీనమే శాశ్వత పరిష్కారమని డిమాండ్




**బాలానగర్ ఏప్రిల్ 24 ( పీపుల్స్ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా కొనసాగు తున్న ఆర్టీసీ కార్మికుల సమ్మె నేడు కూకట్ పల్లిలో ప్రాంతంలో మరింత ఉధృతమైంది. కూకట్ పల్లి ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు భారీగా కూడగట్టి తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ముఖ్యంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని గట్టిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమా నికి హాజరైన కూకట్ పల్లి సిపిఐ మండల కార్యదర్శి జి. కృష్ణ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తీవ్రమైనవని, సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. కార్మికుల జీవనోపాధి, భద్రత కోసం ప్రభుత్వంలో విలీనం తప్ప మరో శాశ్వత పరిష్కారం లేదని ఆయన స్పష్టం చేశారు. ధర్నా కార్యక్రమంలో సిపిఐ నాయకులు కే. మనోచారి, ఎం. దావీద్, గంగన్న, రాజు గౌడ్ తదితరులు పాల్గొని కార్మికులకు సంఘీభావం తెలిపారు. కార్మికుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమ్మె ప్రభావంతో సాధారణ ప్రజలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని నాయకులు కోరారు.

# మంత్రి జూపల్లి కృష్ణారావు ను కలిసిన డా. సత్యం శ్రీరంగం.





**కూకట్ పల్లి, ఏప్రిల్ 23 (పీపుల్స్ న్యూస్) :** రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక , పురావస్తు శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు ను గురువారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకం గా సమావేశమైన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కొల్లాపూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ గా నియమించినందుకు కొల్లాపూర్ నియోజకవర్గంలోని గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీలలో కమిటీల గురించి సచివాలయంలో రాష్ట్ర మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు ని మర్యాదపూర్వకంగా కలిసి చర్చించిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

# మహిళను హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు




**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఏప్రిల్ 23 (పీపుల్స్ న్యూస్):** మహిళను హత్య చేసిన కేసులో నింధితుడికి జీవిత ఖైదు విధించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మృతురాలు మోతిపాటి మాధవి (30 సంవత్సరాలు), నివాసం ప్రభాకర్ రెడ్డి నగర్, సనత్‌నగర్, తన భర్త మోతిపాటి సతీష్ కుమార్‌తో నివసించేది. దంపతుల మధ్య తరచుగా కుటుంబ కలహాలు, వేధింపులు జరుగుతూ ఉండేవి. 2016, డిసంబర్ 11న జరిగిన గొడవలో నిందితుడు తన భార్యపై కిరోసిన్ పోసి నిప్పంటించాడు. తీవ్ర గాయాలతో ఆమెను సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. అనంతరం పేద్దపల్లి వద్ద తల్లిదండ్రుల ఇంటికి తరలించగా 2017 జనవరి 19న గాయాల కారణంగా మృతి చెందింది. ఆమె స్టేట్‌మెంట్ ఆధారంగా మొదట సెక్షన్ 307 ఖూజ కింద కేసు నమోదు చేయగా, ఆమె మరణం తరువాత సెక్షన్ 302 ఖూజ కింద మార్పు చేయబడింది. దర్యాప్తులో భాగంగా సంఘటనా స్థల పరిశీలన, సాక్షుల వాంగ్మూలాలు, వస్తువుల స్వాధీనం, వైద్య ఫోరెన్సిక్ ఆధారాలు సేకరించబడినవి. నిందితుడిని2016 జనవరి 24 న అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో హాజరు పరచగా రిమాండ్‌కు పంపించారు. అనంతరం చార్జ్ షీట్ దాఖలు చేశారు.

# టీఎస్ జేయు రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జిగా జోడు ప్రదీప్






TELANGANA STATE JOURNALISTS UNION (TSJU)
Affiliated to
National Union of Journalists India (NUJ-I)
TSJU Regd.No.: H-116/2024/TS

23.04.2026.
Hyderabad.

Mr. Jodu Pradeep,
Praja Prathiba,
Bureau,
Bhupalapally.

Sub:- Appointed as state social media Incharge of Telangana state Journalist Union.

This Appointment Comes as a Recognition of your Exceptional contributions to Journalism and your Unwavering Commitment to upholding the Values and Principles of Our Profession. We look forward to your active participation and leadership in driving the Initiatives of the Telangana state Journalist Union. We are excited to work with you and achieve great milestones together.

Yours Sincerely
State President

State General Secretary

info@tsju.org | 88 973 88 393, 90 595 91 313 | www.tsju.org | # 1-1-101/A/7, 2nd Floor, City Cultural Centre Complex, RTC 'X' Roads, Musheerabad, Hyderabad-500020. Telangana.

Scanned with OKEN Scanner

**హైదరాబాద్ ఏప్రిల్ 23 (పీపుల్స్ న్యూస్)** ఆర్టీసీ క్రాస్ రోడ్ లో నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్టు ఇండియా వారి జాతీయ కార్యవర్గ సమావేశం అనంతరం టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షు,కార్యదర్శులు పురుషోత్తం నారగోని, తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జోడు ప్రదీప్ ముదిరాజ్ ని టీఎస్ జేయు తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జిగా ప్రకటించడం జరిగింది. అనంతరం ప్రదీప్ ముదిరాజ్ ఇన్చార్జిగా ప్రకటించిన సందర్భంగా టీఎస్ జె యు కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్ స్టేట్ సంయుక్త కార్యదర్శి తడుక సుధాకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్ ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# 25 మిస్సింగ్ మొబైల్స్‌ను గుర్తించి బాధితులకు అందజేసిన ములుగు పోలీసులు

**మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయాలి**

**వ్యక్తిగత వస్తువుల పట్ల జాగ్రత్త ప్రదర్శించాలి**

**-- జిల్లా ఎస్ పి కేకన్ సుధీర్ రామనాథ్ ఐ పి ఎస్**



**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (పీపుల్స్ న్యూస్)**ములుగు జిల్లా వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న భాధితులు ఆన్లైన్ (సి ఈ ఐ ఆర్ పోర్టల్ ) ద్వారా ఫిర్యాదు చేయగా ఫిర్యాదు నమోదు చేసుకున్న స్టేషన్ సిబ్బంది, వాటిని తిరిగి బాధితులకు అప్పగించడంలో భాగంగా ములుగు ఐ టీ కోర్ టీం సహాయంతో ఈ నెలలో మిస్సైన 25 మొబైల్ ఫోన్లను విజయవంతంగా గుర్తించి, వాటిని గురువారం బాధితులకు ఎస్ పి చేతుల మీదుగా అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్పీ వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఐటి కోర్ టీమ్ ను అభినందించారు. వారి కృషి వల్ల తక్కువ సమయంలోనే మొబైల్ ఫోన్లు తిరిగి సాధించగలిగామని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల సిబ్బందికి మిస్సింగ్ మొబైల్స్ రికవరీపై వేగవంతమైన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై క్రమం తప్పకుండా ఫాలోఅప్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రజలు తమ వ్యక్తిగత వస్తువుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించకుండా జాగ్రత్తగా ఉంచుకోవాలని, మొబైల్ ఫోన్లు కోల్పోయిన వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేసుకోని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పి ఆర్ ఓ ములుగు జిల్లా పోలీస్

# మత్తు మాదక ద్రవ్యాలు మన ఒంటికి అనారోగ్యం....

**బాల్య వివాహాలు మన ఇంటికి అనారోగ్యం....**

**రెండింటి నిర్మూలన కోసం అంతా ఓ ఉద్యమంలా కదలాలి...**

**క్రమశిక్షణాయుతమైన జీవన శైలితోనే యువత ఎదగాలి.**

**సి డి పి ఒ ఈ పి ప్రేమలత.**









**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (పీపుల్స్ న్యూస్):** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక (99 రోజుల ప్రత్యేక కార్యాచరణ) లో భాగంగా గురువారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని టీ జి డబ్ల్యూ ఆర్ ఎస్ స్పోర్ట్స్ (బాయ్స్) మరియు జెడ్ పీ హెచ్ ఎస్ పాఠశాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగము – ములుగు ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తు మాదకద్రవ్యాల నిషేధం మరియు వివిధ బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డి సి పి యూ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్ హరికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాలకు ల్లా సంక్షేమ అధికారిణి ఈ పి ప్రేమలత ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి ఈ పి ప్రేమలత మాట్లాడుతూ డ్రగ్స్ రహిత జిల్లాగా మన ములుగు జిల్లాను తీర్చిదిద్దడం కోసం స్త్రీ ఢ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) సూచన ప్రకారం ఈ అవగాహన కార్యక్రమాలను న్రివహించడం జరుగుతున్నదని తెలిపారు. డ్రగ్స్ అనేవి మానవ సంబంధాలను విచ్ఛిన్నం చేస్తున్నాయని అవి ఆనంద కారకాలు కాదని, అవి ప్రమాదం మాత్రమే కాకుండా ప్రాణాంతకం అని అన్నారు. మత్తు, మాదక ద్రవ్యాల వినియోగం వలన వాటిని వినియోగించే వారు సమాజంలో వావి వరుసలు మరచి మృగంలా మారే ప్రమాదం ఉందని అన్నారు. అలాగే టెక్నాలజీ ఎంత చేతిలో ఉన్నా, దాన్ని సరైన దిశలో వినియోగించే విధానం తెలియకపోతే అది మన జీవితాలను వినాశకరం చేస్తుందని అన్నారు. కావున వేసవికాల సెలవుల్లో విద్యార్థులు సెల్ ఫోన్ ను వినియోగించి అనవసరమైన వ్యాపకాలపై దృష్టి పెట్టకుండా ఏదైనా కొత్త విషయాలను వినూత్నం గా నేర్చుకునే ప్రయత్నం చేయాలని ఎదగాలని సూచించారు. వేసవికాలం సెలవుల్లో బయట తిరగవద్దని, వడదెబ్బ తగిలి అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని జాగ్రత్తలు చెప్పారు. అదేవిధంగా పోషణ పఖ్వాడా లో భాగంగా పోషకాహార ప్రాధాన్యాన్ని కూడా పిల్లలకు వివరించడం జరిగింది. అనంతరం సభాధ్యక్షత వహించిన ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్ హరికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు "బాల్య వివాహం – బ్రతుకు ఆగం" అనే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బాల్య వివాహాల వలన కలిగే నష్టాలను, ఒకవేళ బాల్య వివాహాలను జరిపినా, సహకరించినా లేదా ప్రోత్సహించిన సదరు వ్యక్తులపై తీసుకునే చట్టపరమైన శిక్షలను గూర్చి వివరించడం జరిగింది. అలాగే మిగతా బాలల హక్కుల చట్టాలను – ఉల్లంఘించిన వారిపై విధించే చట్టపరమైం చర్యలను గూర్చి వివరించి, ఒకవేళ ఎవరైనా పిల్లలు అత్యవసరమైన ఆపదలో ఉన్నట్లు గమనిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098/112 టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేసి ములుగు జిల్లాను బాలలకు స్నేహపూర్వకంగా తీర్చిదిద్దాలనే మన జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టీ ఎస్. ఐఏఎస్ సంకల్పంలో అంతా భాగస్వామ్యం అవుదామని కోరారు. అనంతరం జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ ఎన్ స్వప్న మాట్లాడుతూ పిల్లలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలవుతున్న వివిధ బాలల సంక్షేమ పథకాలను గూర్చి వివరించారు. బాలికల సంరక్షణ, వారికి చదువు, వారి అభివృద్ధి ఇలా వారికి అన్ని రంగాల్లో సమ ప్రాధాన్యతను ఇవ్వాల్సిన అవసరాన్ని గూర్చి "భేటీ బచావో – భేటీ పడావో" కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా తెలిపారు. చివరగా ఈ కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థులతో డ్రగ్స్ నిర్మూలన కొరకు కట్టుబడి ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీ జి టి డబ్ల్యు ఆర్ ఎస్ స్పోర్ట్స్ ( బాయ్స్) జడ్ పి హెచ్ ఎస్ ఏటూరునాగారం పాఠశాలల ప్రిన్సిపాల్ లు వాసం సాంబశివ రావు, బానోత్ రాజు నాయక్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయు లు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు మైనర్లు పోలీసుల అదుపులో




**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఏప్రిల్ 23 (పీపుల్స్ న్యూస్) :** ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు మైనర్లను బండ్లగూడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి సుమారు 5 లక్షల రూపాయల విలువైన మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలు: మహమ్మద్ నగర్, బండ్లగూడకు చెందిన రాషెద్ బిన్ అహ్మద్ షిబిబి తన ఇంటి ముందు పార్క్ చేసిన బజాజ్ పల్సర్ RS-200 మోటార్ సైకిల్ (TS-09-EJ-8122) ఏప్రిల్ 9/10 తేదీల మధ్య రాత్రి దొంగతనానికి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు బండ్లగూడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వాహనాల తనిఖీలలో భాగంగా గురువారం బండ్లగూడ 'X' రోడ్డు వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, దొంగిలించబడిన మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. బండ్లగూడ 'X' రోడ్డు వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, దొంగిలించబడిన మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు వాహనాన్ని దొంగిలించినట్లు ఒప్పుకున్నారు. వారి సమాచారం మేరకు షాహీన్ నగర్‌లో ఉన్న మరో నలుగురు సహచరులను పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. నిందితులందరూ స్నేహితులని, గంజాయి మరియు ఇతర వ్యసనాలకు బానిసలై, సులభంగా డబ్బు సంపాదించడం కోసం ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్నారని విచారణలో తేలింది. వీరు గతంలో హైదరాబాద్ మరియు పరిసర ప్రాంతాలలో పలు దొంగతనాల కేసులలో పాలుపంచు కున్నారు. అదుపులోకి తీసుకున్న మైనర్లను జువైనల్ జస్టిస్ బోర్డు ముందు హాజరుపరిచారు. ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలను రహదారులపై కాకుండా సురక్షితమైన ప్రదేశాలలో పార్క్ చేయాలని మరియు అదనపు లాక్ సిస్టమ్స్ ఉపయోగించా లని పోలీసులు సూచించారు. ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించిన ఇన్‌స్పెక్టర్ ఆర్. దేవేందర్, డి.ఐ. విష్ణు వర్ధన్ రెడ్డి, కె. యాదయ్య మరియు వారి బృందాన్ని రాజేంద్రనగర్ జోన్ డిసిపి ఎస్. శ్రీనివాస్, ఏసిపి ఎ. సుధాకర్ అభినందించారు.

# హైదరాబాద్ నగరాన్ని మాదకద్రవ్య రహిత నగరంగా మార్చడానికి, సమాజాన్ని కాపాడటానికి హైదరాబాద్ పోలీస్ కట్టుబడి ఉంది






**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఏప్రిల్ 23 (పీపుల్స్ న్యూస్) :** హైదరాబాద్ నగరాన్ని మాదకద్రవ్య రహిత నగరంగా మార్చడానికి, సమాజాన్ని కాపాడటానికి హైదరాబాద్ పోలీస్ కట్టుబడి ఉందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ అన్నారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ మార్గదర్శకత్వంలో, నగరంలో మాదకద్రవ్యాల నేరాలను సమర్థవంతంగా అరికట్టేందుకు హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్ న్యూ)ను 2 బృందాల నుండి 5 ప్రత్యేక విభాగాలకు విస్తరించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (H-NEW) విస్తరణ మేధో సమాచార సేకరణ ప్రాతిపదికన పనిచేసే ఈ విభాగం, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై రాజీలేని పోరాటం సాగిస్తుందన్నారు. కార్యాలయ ప్రారంభోత్సవం: రాజేంద్రనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన H-NEW కార్యాలయాన్ని టాస్క్ ఫోర్స్/H-NEW డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, ఈరోజు ప్రారంభించారు. ఈ విభాగంలోని 'టీమ్ 14' కు ఇన్‌స్పెక్టర్లు శ్రీకాంత్ మరియు నాగార్జున్ నేతృత్వం వహిస్తారు. మాదకద్రవ్యాల నివారణ, గుర్తింపు, దాడులు, సీజ్ చేయడం, లోతైన విచారణ మరియు నిందితులకు శిక్ష పడేలా చేయడం వంటి అంశాలపై ఈ బృందం 'జీరో టాలరెన్స్' (సహించేది లేదు) విధానంతో పనిచేస్తుందన్నారు. వ్యవస్థీకృత డ్రగ్ నెట్‌వర్క్‌లను ఛేదించడానికి పక్కా సమాచారంతో దాడులు నిర్వహించారు. మాదకద్రవ్యాల సరఫరాదారులు, విక్రేతలు మరియు వినియోగదారుల సమగ్ర సమాచారాన్ని సేకరించి పర్యవేక్షించాలన్నారు. ఇతర శాఖల సమన్వయంతో నేరస్థులకు త్వరితగతిన శిక్షలు పడేలా చూడటం. నిరంతర నిఘా మరియు అవగాహన కార్యక్రమాల ద్వారా యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షించాలన్నారు. హెచ్చరిక: ఇప్పటికే ఉన్న హెచ్ న్యూ బృందాలు హైదరాబాద్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా అనేక కేసులను ఛేదించాయి. ఈ బలగాల విస్తరణతో డ్రగ్స్ విక్రేతలకు హైదరాబాద్ పోలీసులు స్పష్టమైన హెచ్చరిక జారీ చేస్తున్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు వినియోగానికి పాల్పడే వారిపై అత్యంత కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన అనేది సమిష్టి బాధ్యత అని, దీని కోసం నిరంతర కృషి అవసరమని అధికారులు స్పష్టం చేశారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను బాధితుడికి అప్పగింత.

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 23 (పీపుల్స్ న్యూస్) :** పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను సకాలంలో గుర్తించి, తిరిగి బాధితుడికి అప్పగించి బేగంపేట్, త్రిముల్ఘేరీ డివిజన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిజాయితీని ప్రదర్శించింది. వివరాల్లోకి వెళ్ళితే... ఈ నెల 23న నాచారం, మల్లాపూర్‌కు చెందిన శ్రీ చైతన్య (మొబైల్ నెం. 9640163524) అనే వ్యక్తి బ్రూక్ బాండ్ సిగ్నల్ వద్ద తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లు ఫిర్యాదు చేశారు సమాచారం అందిన వెంటనే, సిబ్బంది తక్షణ చర్యలు చేపట్టగా,సీటీఓ జంక్షన్ వద్ద మొబైల్ ఫోన్‌ను విజయవంతంగా గుర్తించారు. దానిని సురక్షితంగా స్వాధీనం చేసుకుని అసలు యజమానికి అప్పగించి తమ నిజాయితీని చాటుకున్నారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను సకాలంలో గుర్తించి, తిరిగి అప్పగించడంలో పిసి-5527 తోట సురేష్ , హెచ్‌జి-8155 మునీందర్ కుమార్ చూపిన చిత్తశుద్ధి గల ప్రయత్నాలు అత్యంత



ప్రశంసనీయం. వారి అంకితభావం, అప్రమత్తత , విధి పట్ల నిబద్ధతను త్రిముల్ఘేరి డివిజన్, ట్రాఫిక్, ఏబుల్-I అయిన జి.




శంకర్ రాజు ప్రశంసించారు విధి పట్ల నిజాయితీ కనబరిచినందుకు పిసి 5527 తోట సురేష్‌ను సత్కరించారు. ధన్యవాదాలు తెలిపారు.

# ఇష్టానుసారంగా బోర్లు తవ్వకం




## వాల్టా చట్టానికి తూట్లు. రహమత్ నగర్ లో అక్రమ బోరు సీజ్.



**జూబ్లీహిల్స్ : ఏప్రిల్ 23 (పీపుల్స్ న్యూస్):**నగర పరిధిలో అనుమతి లేకుండా బోర్లు తవ్వడం రోజురోజుకూ పెరుగుతోంది. వాల్టా చట్టాన్ని బేఖాతరు చేస్తూ, భూగర్భ జలాలను వందల అడుగుల లోతులో తవ్వేస్తున్న ఘటనలు విస్తృతంగా కనిపిస్తున్నాయి. అనుమతులు తీసుకోకుండా బోర్లు వేస్తూ, అధికారుల కంటికి కనిపించకుండా చర్యలు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న వాల్టా చట్టం ప్రకారం భూగర్భ జల వినియోగానికి సంబంధించి ముందస్తు అనుమతి తీసుకోవడం తప్పనిసరి. అయితే ఈ నిబంధనలను పూర్తిగా పక్కన పెట్టి, కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, గృహ యజమానులు ఇష్టానుసారంగా బోర్లు తవ్విస్తున్నారు. ఫలితంగా భూగర్భ జల మట్టం పడిపోవడమే కాకుండా, భవిష్యత్‌లో నీటి కొరత మరింత తీవ్రం అయ్యే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**అనుమతిలేని బోరు సీజ్.**

అనుమతి లేకుండా బోర్లు తవ్వే ఘటనలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో రెవెన్యూ అధికారులు అప్రమత్తమయ్యారు. భూగర్భ జలాల పరిరక్షణకు తీసుకున్న నిబంధనలను పట్టించుకోకుండా యదేచ్ఛగా వందల అడుగుల లోతుకు బోర్లు తవ్వడం వల్ల జలమట్టం తీవ్రంగా పడిపోతుందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఖైరతాబాద్ రెవెన్యూ పరిధిలోని రహమత్ నగర్ అక్రమంగా తవ్వుతున్న బోరును అధికారులు సీజ్ చేశారు. స్థానికంగా అమర్ పాయింట్ గల్లీలో అనుమతులు లేకుండా బోరు తవ్వకాలు జరుగుతున్నాయని సమాచారం అందడంతో ఖైరతాబాద్ తహసిల్దార్ ప్రేమ్ కుమార్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజు, సిబ్బంది బృందం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించింది. తనిఖీల సమయంలో బోరు తవ్వకాలు కొనసాగుతున్నట్టు గుర్తించిన అధికారులు వెంటనే యంత్రాలను నిలిపివేసి, తవ్వకాలను పూర్తిగా ఆపివేశారు. అనంతరం బోరు యంత్రాలను సీజ్ చేసి, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు ప్రారంభించారు.

# హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ గా వీసీ సజ్జనర్ బాధ్యతలు స్వీకరణ.



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఏప్రిల్ 23 (పీపుల్స్ న్యూస్) :** హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని పాత కమిషనరేట్ కార్యాలయంలో సీనియర్ ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనర్, గురువారం డీజీపీ హోదాలో హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ఇటీవల డీజీపీగా పదోన్నతి కల్పించడంతో ఈ సందర్భంగా ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీసు శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు ఆయనను కలిసి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# డిజిపిని కలిసిన పదోన్నతి పొందిన ఐ పి ఎస్ అధికారులు



**హైదరాబాద్,క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 23 (పీపుల్స్ న్యూస్) :** 1995, 1996 బ్యాచ్‌లకు చెంది డిజిపిలుగా పదోన్నతి పొందిన ఐపీఎస్ అధికారులు గురువారం రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. 1995 బ్యాచ్ కు చెందిన వీరిశెట్టి వెంకట శ్రీనివాసరావు, స్వాతి లక్రా, మహేష్ మురళీధర్ భగవత్ లతో పాటు 1996 బ్యాచ్ కు చెందిన చారు సిన్హా, డాక్టర్ అనిల్ కుమార్ లు డిజిపిని కలిశారు.

# పేగుల్లో మంచి బ్యాక్టీరియా కేవలం జీర్ణ వ్యవస్థకే కాదు, వీటికి కూడా అవసరమే..!



ఇప్పటికే చాలా మందికి ప్రోటీన్ తీసుకోవడం, స్ట్రెంగ్త్ ట్రైనింగ్, ఎక్కువ కాలరీలు తీసుకోవడం కండరాల పెరుగుదలకు ముఖ్యమని తెలుసు. అయితే, ఇటీవల జరిగిన ఒక అధ్యయనం కండరాల శక్తి, శారీరక పనితీరును ప్రభావితం చేసే మరో ముఖ్య అంశాన్ని గుర్తించింది. పేగుల్లో ఉండే ఒక ప్రత్యేకమైన మంచి బ్యాక్టీరియా కండరాల బలం పెంచడంలో నేరుగా సహాయపడుతుందని ఈ పరిశోధన వెల్లడించింది. ఇది గట్-మసిల్ యాక్సిస్ అనే కొత్త భావనకు బలమైన ఆధారాలను అందిస్తోంది. అంటే పేగులలోని సూక్ష్మజీవుల వాతావరణం కండరాల పనితీరును ప్రభావితం చేస్తుంది. గట్-మసిల్ యాక్సిస్ అనేది జీర్ణవ్యవస్థ (గ్యాస్ట్రోఇంటెస్టైనల్ ట్రాక్ట్), కండరాల మధ్య ఉండే ద్విముఖ సంబంధం. పేగుల ఆరోగ్యం కండరాల పరిమాణం, పనితీరును ప్రభావితం చేస్తుంది. అదే సమయంలో శారీరక వ్యాయామం కూడా పేగులలోని మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేందుకు దోహదపడుతుంది .పెరిగిన కండరాల పనితీరు..గట్ అనే జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనం ప్రకారం రోసిబ్యూరియా ఇనులినివోరాన్స్ (Roseburia inulinivorans) అనే మంచి బ్యాక్టీరియా కండరాల పనితీరుకు సహజ బూస్టర్‌లా పనిచేస్తుందని వెల్లడైంది. ఇది కేవలం ఆహారాన్ని జీర్ణం చేయడమే కాకుండా, కండరాలు నిర్మాణం అయ్యేందుకు, సమర్థవంతంగా పనిచేయడానికి సంకేతాలు పంపుతుంది. ఇక ఈ పరిశోధనల్లో కొన్ని ముఖ్యాంశాలను కూడా పరిశోధకులు గుర్తించారు. వృద్ధుల్లో ఈ బ్యాక్టీరియా ఎక్కువగా ఉన్నవారికి హ్యాండ్‌గ్రిప్ శక్తి దాదాపు 30 శాతం ఎక్కువగా కనిపించిందని గుర్తించారు. యువతలో ఈ బ్యాక్టీరియా శక్తి మాత్రమే కాకుండా స్టామినా పెరుగుదలతో కూడా సంబంధం కలిగి ఉంది. ఎలుకలపై చేసిన పరీక్షల్లో ఈ బ్యాక్టీరియా ఇచ్చిన గ్రూప్‌లో గ్రిప్ శక్తి 30 శాతం పెరిగింది. మనుషుల్లో కూడా ఈ బ్యాక్టీరియా అధికంగా ఉన్నవారికి లెగ్ ప్రెస్, బెంచ్ ప్రెస్ వంటి వ్యాయామాల్లో మెరుగైన ఫలితాలు కనిపించాయి.కండరాలకు శక్తిని ఇస్తుంది..ఇక ఈ బ్యాక్టీరియా శరీరంలో అమినో ఆమ్లాల వినియోగాన్ని మార్చుతుంది. ఇది కండరాలకు అవసరమైన శక్తి మార్గాలను యాక్టివేట్ చేసి, కండర కణాలు అధిక శక్తిని ఉత్పత్తి చేసుకునేలా సహాయపడుతుంది. సాధారణంగా చెప్పాలంటే ఇది కండరాలకు ఇంధనం అందించే విధానాన్ని మెరుగుపరుస్తుంది. పేగుల్లో లక్షల కోట్ల సూక్ష్మజీవులు (మైక్రోబయోమ్) ఉంటాయి. వీటిలో రోసిబ్యూరియా వంటి మంచి బ్యాక్టీరియా ఎక్కువగా ఉన్నవారు, వ్యాయామం తక్కువ చేసినా కూడా సహజంగా బలంగా ఉండే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. పేగుల ఆరోగ్యం మెరుగైతే.. పేగుల ఆరోగ్యం మెరుగైతే కండరాల శక్తి కూడా మెరుగవుతుంది. అందుకే కొన్ని అలవాట్లు పాటించడం ద్వారా గట్ మసిల్ యాక్సిస్‌ను మెరుగుపరుచుకోవచ్చు. దీని కోసం ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి. ఇది మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు దోహదపడుతుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఇది మైక్రోబయోమ్ వైవిధ్యాన్ని పెంచుతుంది. ప్రోబయోటిక్స్, ప్రీబయోటిక్స్ ఆహారంలో చేర్చాలి. ఇవి పేగుల సమతుల్యతను మెరుగుపరుస్తాయి. ఈ పరిశోధన ఒక ముఖ్యమైన విషయాన్ని చెబుతోంది. కండరాల పెరుగుదల కేవలం ప్రోటీన్ షేక్స్ లేదా బరువులు ఎత్తడంపైనే ఆధారపడదు. పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ప్రోబయోటిక్స్ కూడా కండరాల బలం పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

శుక్రవారం, ఏప్రిల్ 24, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 6

# బంగాల్‌లో మోదీకి మరమరాలు అమ్మింది ఎస్‌పీజీ అధికారా క్లారిటీ ఇచ్చిన కేంద్రం

**బంగాల్:** బంగాల్‌లో ఎన్నికల ప్రచారం సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఝార్‌గ్రామ్‌లోని ఓ చిన్న దుకాణం దగ్గర ఆగి ఝాల్‌మురీ (మసాలా మరమరాలు) రుచి చూశారు. అందుకు సంబంధించిన వీడియో కూడా సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది. అయితే దుకాణం యుజమాని స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూపు (ఎస్‌పీజీ) సిబ్బంది అని వార్తలు వచ్చాయి. ఆ షాపును కూడా ముందుగానే ఏర్పాటు చేశారని ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో(పీఐబీ) ఖండించింది. అవన్నీ అసత్య ప్రచారాలే అని పేర్కొంది. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేసింది. వైరల్ అవుతున్న పోస్టులో ప్రధాని మోదీ సందర్శించి దుకాణ యజమాని ఎస్‌పీజీ సిబ్బంది కాదు అని పీఐబీ పేర్కొంది. అతడు స్థానిక వ్యాపారి అని తెలిపింది. ఇలాంటి వార్తలను నమ్మవద్దని వెల్లడించింది. అలాగే ఐఏఎన్ఎస్ వార్త సంస్థ కూడా ఈ వాదనలకు ఎలాంటి ఆధారాలు లేవని వెల్లడించింది. ఝూల్?మురీ విక్రేతకగా కనిపించిన వ్యక్తి విక్రమ్ షా స్థానిక వ్యాపారి అని నిర్ధారించింది. ప్రధాని మోదీతో చర్చిస్తున్నప్పుడు తాను బిహార్?లోని గయాకు చెందినవాడినని, 9వ తరగతి వరకే చదువుకున్నాని తన నేపథ్య వివరాలను పంచుకున్నట్లు తెలిపింది. అయితే స్థానికులు కూడా ఇదంతా



సహజంగానే జరిగిందని, ప్రధాన మోదీ ఎలాంటి ప్రణాళిక లేకుండానే అక్కడికి వెళ్లి విక్రేతతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. ఇదీ జరిగింది ఏప్రిల్ 10న ఝార్గ్రామ్‌లో భారీ బహిరంగ సభనుద్దేశించి ప్రసంగించిన తర్వాత సాయంత్రం వేళ ప్రధాని మోదీ హెలిప్యాడ్‌కు వెళ్లే దారిలో ఆగి విక్రమ్ దుకాణం వద్దకు వెళ్లారు. అక్కడ స్వయంగా డబ్బులు చెల్లించి మరి ఝాల్ మురీ తిన్నారు. అయితే విక్రమ్? 'మీరు ఉల్లిపాయలు తింటారా?' అని మోదీని అని అడిగాడు. 'హా తింటాను, బుర్ర మాత్రం తినను' అని సరదాగా మోదీ నవ్వులు పూయించారు. ఆ తర్వాత అక్కడే ఉన్న మహిళలు, పిల్లలు, పార్టీ కార్యకర్తలతో ఆయన సరదాగా సంభాషించారు. 'ఝార్గ్రామ్‌లో ఝాల్‌మురీ బ్రేక్' అంటూ సంబంధిత ఫొటోలు, వీడియోలను ప్రధాని మోదీ తన ఎక్స్‌లో షేర్ చేశారు. దీంతో ఆ దృశ్యాలు వైరల్ అయ్యా యి.ముందుగానే ప్లాన్ అంటూ మమతా విమర్శలు దీనిపై ఏప్రిల్ 20న బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ, ఇది ముందుగా ప్లాన్ చేసిన కార్యక్రమమని విమర్శించారు. ఇదంతా బూటకమని ఝాల్‌మురీ ఎస్‌పీజీ కమాండో తయారు చేశాడని ఆరోపించారు. దుకాణంలో ముందుగానే కెమెరా ఏర్పాటు ఎలా జరిగిందని ప్రశ్నించారు. ఆ సయమంలోనే 'ఫుల్ టైం ఎస్?పీజీ- పార్ట్ టైం ఝాల్‌మురీ విక్రేత' అనే క్యాప్షన్‌తో దుకాణం దగ్గర మోదీ ఉన్న ఫొటో సోషల్? మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో పీఐబీ స్పందించి అవన్నీ అసత్యమని తెలిపింది.ఎవరీ విక్రమ్విక్రమ్ బిహార్ గయా జిల్లాలోని మనమాధో గ్రామం. వారి కుటుంబం తరతరాలుగా ఝాల్‌మురీ వ్యాపారమే చేస్తోంది. బంగాల్‌లో ఝాల్‌మురీ భారీ డిమాండ్ ఉంటుంది. బిహార్ ప్రజలు అక్కడికి వెళ్లి ఈ వ్యాపారం చేస్తుంటారు. తక్కువ పెట్టుబ డితో మంచి ఆదాయం పొందవచ్చని చేస్తారు. అలాగే విక్రమ్ తండ్రి కూడా కోల్?కతా ఝూల్?మురీ అమ్మేవాడు. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితలు కారణంగా విక్రమ్ 9వ తరగతి వరకే చదివాడు. తర్వాత కోల్‌కతా వెళ్లి వాళ్ల నాన్నతో పాటు ఝాల్‌మురీ అమ్మడం ప్రారంభించాడు. దాదాపు 10 ఏళ్లుగా తండ్రితో కలిసి విక్రమ్ ఈ వ్యాపారమే చేస్తున్నాడు. విక్రమ్ దుకాణానికి మోదీ వచ్చారని వార్త తెలియగానే మనమాధో గ్రామస్థులు సంతోషంగా ఉన్నారు. తమ గ్రామ యువకుడు ప్రధాని చేత ప్రశంస పొందడాన్ని ఆనందంగా భావించారు.

# ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. 11 మంది సజీవ దహనం



**మీర్జాపూర్:** ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్‌లో బుధవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ప్రమాదవశాత్తూ పలు వాహనాలు ఢీకొని 11 మంది సజీవ దహనమయ్యారు. నిన్న రాత్రి 08:30 గంటల ప్రాంతంలో డ్రామాండ్‌గంజ్ లోయ నుంచి లాసోడా ప్రాంతం వైపు వెళ్తున్న ఓ ట్రక్కు మరో ట్రక్కు సహా రెండు కార్లపైకి దూసుకెళ్లింది. రెండు ట్రక్కుల మధ్య చిక్కుకున్న కార్లు నుజ్జునుజ్జు అయ్యాయి. దీంతో క్షణాల్లోనే మంటలు చెలరేగి వాహనాలు దగ్ధమయ్యాయి.ఈ ప్రమాదంలో ఏకంగా 11 మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ట్రక్కు బ్రేకులు ఫెయిల్ కావడమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా నిర్ధారించినట్లు మీర్జాపూర్ ఎస్పీ అపర్ణ రజత్ కౌశిక్ తెలిపారు. ఈ ప్రమాదానికి గురైన ఒక ట్రక్కుకు బిహార్ రిజిస్ట్రేషన్ నంబర్ ఉండగా.. మరొక దానికి మధ్యప్రదేశ్ రిజిస్ట్రేషన్ నంబర్ ఉన్నట్లు ఆమె వెల్లడించారు. కార్లలో ఒకటి సోన్‌భద్ర జిల్లాకు చెందగా.. మరొకటి మీర్జాపూర్ జిల్లాకు చెందినదిగా ఎస్పీ పేర్కొన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.ప్రధాని మోదీ దిగ్భ్రాంతి.. ఈ ప్రమాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 11 మంది సజీవ దహనం కావడం విచారకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతిచెందిన వారి కుటుంబాలకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ.2లక్షలు.. గాయపడిన వారికి రూ.50వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

## హిందూ దేవుళ్లను అవమానిస్తే కేసులు వేస్తాం

**ఢిల్లీ:** హిందూ దేవాలయాలు, సంప్రదాయాలపై అవమానకర వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికలపై హిందూ దేవుళ్లపై అవమానకర వ్యాఖ్యలు పెరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఈ అంశంలో న్యాయస్థానాలను ఆశ్రయించి భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 298 ప్రకారం కేసులు వేస్తామని భాను ప్రకాశ్ హెచ్చరించారు.ఇటీవల అలాంటి వ్యాఖ్యలు చేసిన సినీ నటుడు ప్రకాశ్ రాజ్‌పై రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేసినట్లు భాను ప్రకాశ్ రెడ్డి గుర్తు చేశారు. సోషల్ మీడియా ద్వారా హిందూ దేవతలపై విమర్శలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగిస్తూనే ఉంటామని హెచ్చరించారు. కొంతమంది హిందూ ధర్మంపై విషం చిమ్ముతూ సోషల్ మీడియా ద్వారా డబ్బులు సంపాదిస్తున్నారని ఆగ్రహించారు. దేవాల



యాలు సెక్యులర్ సంస్థలు కాదని.. అవి హిందూ ప్రార్థనా స్థలాలని ఆయన తేల్చి చెప్పారు. ఈ మేరకు దేవాలయాల్లో ఉద్యోగాలు, వ్యాపారాలు హిందువులకు మాత్రమే ఉండాలన్నారు.శ్రీశైలంలో అన్యమతస్తులు సగం జనాభా ఉన్నారన్నారు భాను ప్రకాశ్. దీనిపై దేశవ్యాప్తంగా చర్చ అవసరమని.. మేధావులు, రిటైర్డ్ న్యాయమూర్తులతో సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో దేవాలయాలపై దాడుల విషయంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## ఎల్లప్పుడూ భార్య నైటీ ధరించడంపై భర్త ఆగ్రహం



**బెంగళూరు:** భార్య ఎల్లప్పుడు నైటీ ధరించడంపై భర్త ఆగ్రహించాడు. ఇంట్లో ఉన్నప్పుడు చీర ధరించకపోవడంపై పలుసార్లు ఆమెతో గొడవపడ్డాడు. ఈ నేపథ్యంలో జరిగిన వాగ్వాదంలో భార్యపై కిరోసిన్ పోసి నిప్పంటించాడు. ) కర్ణాటకలోకి బెళగావి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఖానాపూర్ తాలూకా నంద్‌గడ్ గ్రామానికి చెందిన 34 ఏళ్ల కృష్ణ పాటిల్, 32 ఏళ్ల మంజుల భార్యాభర్తలు.కాగా, భార్య ఇంట్లో ఎప్పుడూ చీర ధరించకుండా పగలు, రాత్రి నైటీ ధరించడంపై భర్త కృష్ణ పాటిల్ ఆగ్రహించాడు. ఈ విషయంపై పలుసార్లు ఆమెతో గొడవపడ్డాడు. ఏప్రిల్ 21న రాత్రి వేళ ఈ విషయంపై భార్యాభర్తల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఆగ్రహించిన కృష్ణ పాటిల్ భార్య మంజులపై కిరోసిన్ పోసి నిప్పంటించాడు. దీంతో ఆమెకు 80 శాతం కాలిన గాయాలయ్యాయి.

# ఝూల్ మురీ ఘాటు టీఎంసీకి తగిలింది- మే 4న స్వీట్లు పంచుతాం

**బంగాల్:** బంగాల్‌లో రెండో దశ ఎన్నికల వేళ అధికార తృణమూల్ కాంగ్రెస్ (ఁవీజ)పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాను ఇటీవల ఝూల్ మురీ తిన్నానని అయితే ఆ ఘాటు మాత్రం టీఎంసీకి తగిలిందని వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. టీఎంసీ చొరబాటుదారులకు ఆశ్రయం కల్పిస్తూ, మహా జంగిల్ రాజ్‌ను ప్రోత్సహి స్తోందని ఆరోపించారు. బంగాల్ ఎన్నికల ప్రచా రంలో భాగంగా నదియా జిల్లా కృష్ణానగర్‌లో జరిగిన బహిరంగసభలో పాల్గొన్న ప్రధాని, టీఎంసీపై తీవ్రస్థాయిలో మండిప డ్డారు. బంగాల్‌లో బీజేపీ విజయం సాధిస్తుందని, మే 4న స్వీట్లు పంచుతామని అన్నారు."మీరు శాయశక్తులా కృషి చేసి బంగాల్‌లో దీజీపీ-చీణూ విజయ పతాకాన్ని ఎగురవేయాలి. మే 4న బంగాల్‌లో దీజీపీ విజయ సంబరాలు జరుగుతాయి. స్వీట్లతో పాటు ఝూల్‌మురిని కూడా పంపిణీ చేస్తారు. ఈ ఝూల్‌మురి కొందరికి భారీ షాక్ కూడా ఇచ్చింది. నేను ఝూల్‌మురి తిన్నాను, కానీ ఆ 'ఝూల్' (ఘాటు) ఁవీజకి తగిలింది. పదిహేనేళ్ల క్రితం ప్రజలు కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా నిలిచారు. ఈ రోజు వారంతా ఁవీజ 'జంగిల్ రాజ్'కు వ్యతిరేకంగా నిలబడుతున్నారు. అణచివేతకు పాల్పడేవారు, అవినీతిపరులు తప్పక జవాబుదారీగా ఉంటారు. 'సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్' (అందరితో కలిసి, అందరి వికాసం) మా మంత్రం. కానీ ఁవీజ మాత్రం



'ఘుస్‌పైథియోం కా సాత్, ఘుస్‌పైథియోం కా వికాస్' (చొరబాటుదారులతో కలిసి, చొరబాటుదారుల వికాసం) అనే సిద్ధాంతాన్ని నమ్ముతుంది. వారు చొరబాటుదారులకు ఆశ్రయం కల్పిస్తారు. మే 4 తర్వాత బంగాల్‌లో సుపరిపాలన అమలు లోకి వస్తుంది."--నరేంద్ర మోదీ, ప్రధానవ ంంత్రిఈసారి అనేక జిల్లాల్లో టీఎంసీ ఖాతా కూడా తెరవదు: మోదీ జోస్యంబం గాల్‌లో ఈసారి బీజేపీ సర్కార్ అధికారం చేపట్టడం ఖాయమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తంచేశారు. ఈసారి అనేక జిల్లాల్లో టీఎంసీ ఖాతా కూడా తెరవబోదని జోస్యం చెప్పారు. చొరబాటుదారులకు మద్దతిస్తున్న ఁవీజ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. బీజేపీ అధికారం చేపట్టాక జఃూఃూ .కింద పౌరసత్వం మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేస్తుందన్నారు. శరణార్థులందరికీ భారత పౌరుల మాదిరిగా పౌరసత్వ పత్రాలు మంజూరు చేస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. మతువా, నమశూద్ర వర్గాలకు రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు."మతువా, నమశూద్ర, శరణార్థి కుటుంబాలు ఁవీజకి భయపడాల్సిన అవసరం లేదని హామీ ఇవ్వడాని కి నేను వచ్చాను. ఎవరూ మీకు హాని కలిగించలేరు. ఆశ్రయం కోరుతూ భారతదేశా నికి వచ్చిన వారందరికీ మోదీ అండగా నిలుస్తారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే జఃూఃూ కింద పౌరసత్వం మంజూరు చేసే ప్రక్రియ వేగవంతం చేస్తాం. ప్రతి భారతీయ పౌరుడికి లభించే ప్రతి హక్కు, ప్రయోజనం మీకు కూడా లభిస్తుంది. ఇదే మోదీ ఇస్తున్న హామీ. మోదీ ఒక జిల్లా ఒక ఉత్పత్తి పేరుతో లోకల్‌ను వోకల్‌గా, వోకల్‌ను గ్లోబల్‌గా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అదే టీఎంసీ ప్రభుత్వం మొత్తం బంగాల్‌లో ఈ 15ఏళ్లలో ఒకే పనిచేసింది. ఒక జిల్లా, ఒక సిండికేట్. ఈ సిండికేట్‌ను వ్యాపారులు ఏర్పాటుచేస్తారు. ఈ సిండికేట్ ద్వారా బంగాల్‌ను లూటీ చేస్తారు." అని ప్రధాని మోదీ అన్నారు.అసెంబ్లీ ఎన్నికల మొదటి దశలో భారీగా ఓటు వేసినందుకు బంగాల్ ప్రజలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. ఇప్పటివరకు నమోదైన ఓట్ల గణాంకాలు మార్పు కోసం లభించిన అఖండమైన తీర్పునకు సూచిక అని పేర్కొన్నారు. ప్రజలు భారీ సంఖ్యలో ఓటు వేయడానికి వచ్చినప్పుడల్లా బీజేపీ నిర్ణయాత్మక విజయాలు సాధించిందని ఆయన చెప్పారు. శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించినందుకు ఎన్నికల సంఘాన్ని కూడా ప్రశంసించారు. "ఈరోజు బంగాల్‌లో మొదటి దశ పోలింగ్ జరుగుతోంది. తమిళనాడులో కూడా పోలింగ్ కొనసాగుతోంది. ఓటర్లందరికీ నా శుభాకాంక్షలు. ఈసారి ప్రతి ఒక్కరూ కొత్త కోరుతున్నాను. గత 50 ఏళ్లలో హింసను తక్కువ స్థాయికి పరిమితం చేసిన మొదటి ఎన్నిక ఇదేనని నేను చెప్పాలనుకుంటున్నాను. లేకపోతే, ప్రతి వారం ఎవరో ఒకరిని ఉరితీసేవారు, అది ఆత్మహత్య అని చెప్పుకునేవారు. ఒకరకమైన గూండాల పాలన ఉండేది. మరోసారి ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టినందుకు ఎన్నికల సంఘానికి నేను హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను." ప్రధాని మోదీ అన్నారు.

# చైనాలో మరో వైరస్ కలకలం- భారత్‌కూ ముప్పు- చేపలు, రొయ్యలు, సీ ఫుడ్‌లో 'కోవర్ట్'

**చైనా:** చైనాలో మరో వైరస్ కలకలం రేపుతోంది. చేపలు, రొయ్యలు వంటి జలచరాలతో పాటు సముద్ర జీవుల్లో ఉండే ఈ వైరస్ వల్ల అరుదైన కంటి వ్యాధులు వ్యాపిస్తున్నాయి. ఈ వైరస్ వల్ల పలువురు చైనీయులు పర్సిస్టెంట్ ఆక్యులర్ హైపర్‌టెన్షన్ వైరల్ యాంటీరియర్ యువెటిస్ అనే అరుదైన వ్యాధి బారిన పడ్డారు. ఈవివరాలతో తాజాగా నేచర్ మైక్రోబయాలజీ జర్నల్‌లో ఒక అధ్యయన నివేదిక ప్రచురితమై ంది. భారత్‌లోనూ పెద్దసంఖ్యలో చేపలు, రొయ్యలు, సముద్ర జీవులను ప్రజలు తింటారు. కానీ ఇప్పటిదాకానైతే అధికారికంగా ఈ అరు దైన వ్యాధి సోకిన వారిని గుర్తించలేదు. ఒకవేళ అది సోకినా, వేరొక వ్యాధిగా కంటి వైద్యులు నిర్ధారించి ఉండొచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి. ఇంతకీ ఏమిటీ వ్యాధి మన కంటికి ఎలాంటి సమస్యలు వస్తాయి? ఈ వైరల్ వ్యాధి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలేంటి? ఆరోగ్య రంగ నిపుణులు ఏమంటున్నారు ఈ కథనంలో తెలుసుకుందాం. ఎలా వ్యాపిస్తుంది పర్సిస్టెంట్ ఆక్యులర్ హైపర్‌టెన్షన్ వైరల్ యాంటీరియర్ యువెటిస్ వ్యాధికి కారణమవుతున్న వైరస్ పేరు కోవర్ట్ మోర్టాలిటీ నోడావైరస్ . ఇది ప్రధానంగా జలచరాలలో, వాటిని పెంచే జల పరిసరాలలో ఉంటుంది. ఈ వైరస్ చేపలు, రొయ్యలు, సముద్ర జీవుల శరీరాలతో పాటు నీటిలోనూ జీవించగలదు. ఇది తొలుత రొయ్యలు, చేపలు, సముద్ర జీవులకు సోకుతుంది. వాటి ద్వారా




మనుషులకు వ్యాపిస్తుంది.పచ్చి, సరిగ్గా వండని సీ ఫుడ్‌తో వైరస్ సోకుతుంది'కోవర్ట్ మోర్టాలిటీ నోడావైరస్‌లో 49 రకాలు ఉన్నాయి. చేపలు, రొయ్యలు, సముద్ర జీవులను పచ్చిగా, సరిగ్గా వండకుండా తింటే ఈ వైరస్ సోకే ముప్పు ఉంటుంది. ఈ వైరస్ సోకిన తర్వాత కంటిలో వాపు వస్తుంది. కంటి లోపలి భాగంలో ఒత్తిడి పెరుగుతుంది. భారతదేశంలో పర్సిస్టెంట్ ఆక్యులర్ హైపర్‌టెన్షన్ వైరల్ యాంటీరియర్ యువెటిస్ కేసులను ఇంకా అధికారికంగా గుర్తించలేదు. బహుశా ఈ వ్యాధిని వైద్యులు తప్పుగా నిర్ధారించి ఉండొచ్చు. మరొక సాధారణ వ్యాధిగా భావించి ఉండొచ్చు' అని ప్రముఖ ఆరోగ్య నిపుణురాలు, ఆరోగ్య మంత్రిత్వ శాఖ సలహా కమిటీ సభ్యురాలు డాక్టర్ సునీలా గార్గ్ ఈటీవీ భారత్‌కు తెలిపారు.ఏమిటీ వ్యాధి కంటికి ఏమవుతుంది ?పర్సిస్టెంట్ ఆక్యులర్ హైపర్‌టెన్షన్ వైరల్ యాంటీరియర్ యువీటిస్ అనేది కంటి నరాల వ్యాధి. ఈ వైరల్ ఇన్ఫెక్షన్ సోకిన తర్వాత కంటి లోపలి నరాల్లో ఒత్తిడి పెరుగుతుంది. కను పాప మధ్యలో ఉండే నల్లటి చుక్క, కార్నియా, ఐరిస్‌ల పనితీరుపై ప్రతికూల ప్రభావం పడుతుంది. కంటి మధ్యపొరను యువియా అంటారు. ఇన్ఫెక్షన్ వల్ల యువియాలో వాపు వస్తుంది. దీన్నే మెడికల్ భాషలో యువీటిస్ అంటారు. కన్ను ఎర్రగా మారిపోయి, చివరకు కంటి కణజాలం దెబ్బతినే రిస్క్ కూడా ఏర్పడుతుంది.కార్నియా, ఆప్టిక్ నరాలకూ ఎసరుకార్నియా అనేది కంటి ముందు భాగంలో ఉండే పారదర్శకమైన పొర. ఇది కంటికి విండ్‌షీల్డ్ లాగా పనిచేస్తూ లోపలి భాగాలను రక్షిస్తుంది. మనం చూసే కాంతిని రెటీనాపై కేంద్రీకరించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల కార్నియా సైతం దెబ్బతినే ముప్పు ఉంటుంది. కంటిలోని ఆప్టిక్ నరం (దృక్ నాడి) అనేది మన కళ్లను మెదడుతో అనుసంధానం చేస్తుంది. ఇది మనం చూసే దృశ్యాలను విద్యుత్ సంకేతాలుగా మార్చి మెదడుకు చేరవేస్తుంది. గ్లాకోమా వ్యాధి వస్తే ఆప్టిక్ నరం దెబ్బతింటుంది. ఈ వ్యాధి ముసురుకునే ముప్పును వైరస్ క్రియేట్ చేస్తుంది.70లో 70 మందికీ ఇన్ఫెక్షన్‌చైనాలోని కింగ్డావోలో ఉన్న చైనీస్ అకాడమీ ఆఫ్ ఫిషరీ సైన్సెస్ పరిశోధకులు 2022-2025 మధ్యకాలంలో కోవర్ట్ మోర్టాలిటీ నోడావైరస్ బారిన పడిన 70 మందిపై అధ్యయనం చేశారు. వారికి వైద్య పరీక్షలు నిర్వహించగా, 70 మందికీ పాజిటివ్ వచ్చింది. అంటే వాళ్లందరికీ వైరస్ సోకిందని వెల్లడైంది. నేచర్ మైక్రోబయాలజీ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయన నివేదికలోనూ ఈ అంశాల ప్రస్తావన ఉంది.

# కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు షాక్.



**ఢిల్లీ:** ఆప్ అధినేత, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు షాకిచ్చింది. కోర్టు ప్రొసీడింగ్స్‌కు సంబంధించిన వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేసినందుకు కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం అంటే కోర్టు నియమాల ఉల్లంఘనే అంటూ కోర్టులో పిటిషన్ దాఖలైంది. జస్టిస్ వి కామేశ్వర్ రావు, జస్టిస్ మన్‌మీత్ అరోరా ఆధ్వర్యంలోని బెంచ్ ఈ కేసును విచారిస్తూ, గురువారం నోటీసులు జారీ చేశారు.అంతేకాదు.. దీనికి సంబంధించిన వీడియోలను సోషల్ మీడియా సహా అన్నిరకాల ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్ నుంచి తొలగించాలని కోర్టు ఆదేశించింది. ఈ మేరకు ఎక్స్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, గూగుల్ వంటి సంస్థలకు ఆదేశాలు జారీ చేసింది. దీనికి సంబంధించిన అన్ని వీడియోలను తొలగించాలని ఆదేశించింది. ఇది ఢిల్లీ లిక్కర్ కేసుకు సంబంధించిన అంశం విచారణ సందర్భంగా జరిగింది. ఈ కేసుకు సంబంధించి జడ్జిని మార్చాలని కోరుతూ కోర్టులో కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా కేజ్రీవాల్ స్వయంగా విచారణకు హాజరై, నేరుగా జస్టిస్ స్వర్ణ కాంత శర్మతో తన వాదనలు వినిపించారు.ఈ సందర్భంగా చిత్రీకరించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇలా వీడియోలు వ్యాప్తి చెందడం కోర్టులు, న్యాయవ్యవస్థ గౌరవాన్ని తగ్గించడమే అని కోర్టు అభిప్రాయపడింది. ఈ వీడియోలను పోస్ట్ చేసిన జర్నలిస్ట్ రవిష్ కుమార్, ఇతర వ్యక్తులకు కోర్టు నోటీసులు జారీ చేసింది.

# ప్రగతి చక్రంపై నిర్లక్ష్యపు చీడ !




అధికారంలోకి రావడానికి అనేక హామీలు గుప్పించడం, తరవాత వాటిని విస్మరించడం పరిపాటిగా మారింది. అలవికాని హామీలు ఇవ్వడం, ప్రజలను మోసం చేయడం అలవాటు చేసుకున్నారు. బిఆర్ఎస్ బాటలోనే ఇప్పుడు కాంగ్రెస్ కూడా మోసాల దారిలో నడుస్తోంది. ఇచ్చిన హామీలను అమలు చేయలేక చతికిల పడింది.రాష్ట్ర ఆదాయం మొత్తాన్ని వడ్డీలు కట్టడానికే అన్నట్లుగా అప్పులు చేసి చూపారు. అప్పులతో తెలంగాణ చితికి పోతోంది. ఇందులో అన్ని పార్టీలతది ఒకటే దారిగా ఉంది. తెలంగాణ ఏర్పడ్డాక కెసిఆర్ ప్రభుత్వ హాయంలో ఆర్టీసి దాదాపు రెండునెలల పాటు సమ్మెకు దిగింది. వారిని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేస్తామన్న హామీని ఆనాడు కెసిఆర్, ఈనాడు రేవంత్ రెడ్డి ఇద్దరూ నిలబెట్టుకోలేక పోయారు. దూరదృష్టి లేక రవాణా శాఖ.. సమ్మెకు కారణమయ్యారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, వేతన సవరణ, బకాయిల చెల్లింపు సహా మొత్తం 32 అంశాలపై కార్మిక సంఘాల జేఏసీ ఏడాది కాలంగా ప్రభుత్వ పెద్దలకు, ఆర్టీసీ యాజమాన్యానికి వినతిపత్రాలు ఇచ్చింది.. విజ్ఞాపనలు చేసింది. సమ్మెకు వేళయిన తరుణంలో మంగళవారం ఆగమేఘాలపై అధికారుల కమిటీ పేరుతో ప్రభుత్వం ఓ కంటి తుడుపు ప్రతిపాదనను తెరపైకి తెచ్చింది. ఏడాదిగా పట్టింపులేనితనం ప్రదర్శించి, ఇప్పుడు నాలుగు వారాల గడువు కోరటం విడ్డూరం.ఇలాంటి కాలయాపన కమిటీతో ఒరిగేదేమీ లేదని భావించిన కార్మికులు, సమస్యలు పరిష్కరించే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చిచెప్పి, మంగళవారం అర్ధరాత్రి నుంచే సమ్మెకు వెళ్లారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సు చక్రాలు ఆగిపోయాయి. 6,000 బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. ప్రతి రోజూ 60 లక్షల మంది ప్రయాణించే ఆర్టీసీలో సమ్మెతో ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఓ వైపు ఎండలు మండిపోతుంటే ప్రైవేటు వాహనాలు అందుబాటులో లేక ప్రయాణాలు ప్రయాసగా మారాయి. విద్యార్థులు, రోజువారీ, కూలీలు, ఉద్యోగులు, తక్కువ ఖర్చుతో కూడిన ప్రజా రవాణాను ఆశ్రయించే ఇతర ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. డిపోల వద్ద కార్మికుల ధర్నాలు, పోలీసులు అడ్డుకోవడంతో పలుచోట్ల ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది.మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ నష్టాల్లో సాగుతోంది. ఆర్టీసీ కార్మికులను ఒప్పించలేక, మెప్పించలేక చతికిలపడిన తీరు రేవంత్ సర్కార్ అసమర్థతకు నిదర్శనంగా చూడాలి. మాటలు, ఆవేశంతో కూడిన ప్రసంగాలతో ప్రజలను ఎల్లకాలం బురిడీ కొట్టించలేమని అధికార కాంగ్రెస్ నేతలు గుర్తించాలి. నిత్యం అరకోటి మందికి పైగా ప్రయాణించే ప్రజారవాణా వ్యవస్థలో సమస్యల పరిష్కారం చూపడంలో రెండున్నరేళ్లుగా నిర్లక్ష్యం వహించారు. ప్రభుత్వం ఇంకా దాటవేత ధోరణి అవలంబించి సమస్యను జటిలం చేయకుండా సమ్మెకు కారణాలను గుర్తించి పరిష్కరించాలి. ఆర్టీసీ కార్మికుల,రాష్ట్ర ప్రజల విస్తృత ప్రయోజనాల దృష్ట్యా సమ్మెకు సత్వరమే పరిష్కారం కనుగొనాలి. ఈ దిశగా సర్కార్ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఎన్నికల్లో డిక్లరేషన్లు, మ్యానిఫెస్టోలో హామీలు గుప్పించి, ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన హస్తం నేతలు పాలనను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తున్నారు. ఇప్పుడు ప్రజా రవాణా వ్యవస్థ కూడా ఆ జాబితాలో చేరిపోయింది. హామీల అమలు, సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ కార్మిక సంఘాలు సమ్మెబాట పట్టాయి.

అధికారంలోకి రావటానికి కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీలను ఇప్పుడు మరచిపోయి మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం కోసం ప్రణాళికను ప్రకటించినా ఆచరణలో పెట్టలేకపోయింది. తాము అధికారంలోకి వస్తే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు పీఆర్సీ పరిధిలోకి తీసుకొస్తామని, ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని, ఖాళీలను భర్తీ చేస్తామని కాంగ్రెస్ హామీల మీద హామీలు గుప్పించింది. దీంతో ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్ మాటలనునమ్మారు. రెండున్నరేండ్లు గడిచినా కాంగ్రెస్ సర్కార్ ఆర్టీసీ గురించి పట్టించుకోవట్లేదు. ఆరు గ్యారెంటీల్లోని ఒక గ్యారెంటీ అయిన మహాలక్ష్మి పథకంలో ఒక భాగమైన 'మహిళలకు ఆర్టీసీలో బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం' తీసుకొచ్చింది. కానీ ఆర్టీసీకి ప్రభుత్వం నిధులు ఇవ్వటంలేదు. ఇప్పుడు కార్మిక సంఘాల జేఏసీ అడుగుతున్న డిమాండ్లలో ఫ్రీ బస్ పథకం నిధుల విడుదల అంశం కీలకమైనది కావడం గమనార్హం. మహిళలకు ఉచిత ప్రయాణంతో ఆర్టీసీ లాభాల్లోకి దూసుకెళ్లిందని చెప్పుకొంటున్న ప్రభుత్వ పెద్దలు.. కార్మికుల సమస్యలు ఎందుకు పరిష్కరించటంలేదో చెప్పాలి. ఇకపోతే ఎన్నికల ముందు కాంగ్రెస్ నిరుద్యోగ మ్యానిఫెస్టోను ప్రకటించింది. తమ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని చిక్కడపల్లి లైబ్రరీకి తీసుకువచ్చి నిరుద్యోగుల్లో ఆశలు పెంచింది. ప్రియాంక గాంధీతో సరూర్‌నగర్ స్టేడియంలో యూత్ డిక్లరేషన్ ప్రకటించి నిరుద్యోగులను తమ వైపు తిప్పుకున్నది. 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగుల్లో ఆశలు కల్పించారు. అది నిజమని నమ్మిన ఎంతోమంది బస్సు యాత్రలు నిర్వహించి ఆ పార్టీకి అనుకూలంగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటు వేయడమే కాదు, ఏకంగా పత్తి చేలు, వ్యవసాయ బావుల వద్ద కూలీలు, రైతులను కలిసి, కాళ్లు మొక్కి కాంగ్రెస్‌కు ఓట్లు వేయించేలా తమ వంతు ప్రయత్నించారు. పదేండ్లపాటు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ నాయకులకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగమూ రాలేదు. ఇలా అనేక హామీలను ఇచ్చి, వాటిని మరిచారు. ఇప్పుడు గత ప్రభుత్వాన్ని తిట్టడం తప్ప రెండున్నరేళు ్లగా గట్టిగా చేసిన కార్యక్రమం ఒక్కటీ లేదు. హామీల అమలులో నిజాయితీ లేకుంటా గత బిఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుంది. పదేళ్లపాటు అధికారంలో ఉంటామన్న భరోసాకు ప్రజలు చెల్లచీటీ పలుకుతారని గుర్తించాలి.

---

## రెండోరోజూ కొనసాగిన ఆర్టీసీ సమ్మె



**ఎక్కడిక్కడే నిలిచిపోయిన బస్సులు**

**బలవంతంగా నడడిపేందుకు యత్నలు**

**పలుచోట్ల కార్మికులను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**హైదరాబాద్,ఏప్రిల్23:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండో రోజు ఆర్టీసీ కార్మికుల సమ్మె గురువారం కూడా కొనసాగింది. ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం కావడంతో ప్రయాణికులు నానా యాతన పడుతున్నారు. తమ న్యాయమైన హక్కుల కోసం ఉద్యమిస్తున్న ఆర్టీసీ కార్మికులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నది. పోలీసుల పహారాలో బస్సుకు ఒక కానిస్టేబుల్‌ను పెట్టి బలవంతంగా బస్సులను నడుపాలని చూస్తున్నది. అయినప్పటికీ ఆర్టీసీ కార్మికులు తెల్లవారుజాము నుంచే బస్సుల వద్దకు చేరి ఒక్క బస్సును కూడా కదలనీయలేదు. పోలీసులు బలవంతంగా ఆర్టీసీ కార్మికులను అరెస్ట్ చేసినా ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. బస్సులు లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్న ప్రజలను ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణికులు అధిక ధరలు చెల్లించ ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. మెదక్ ఆర్టీసీ డిపో నుంచి ఈరోజు తెల్లవారుజామున బస్సులు నడిపేందుకు ఆర్టీసీ అధికారులు ప్రయత్నం చేయగా కార్మికులు అడ్డుకోవడంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. గురువారం తెల్లవారుజామున ఆర్టీసీ అధికారులు పోలీసు బందోబస్తు మధ్య బస్సులు నడిపేందుకు డిపో నుంచి బస్టాండ్ వరకు బస్సులు తీసుకురాగా కార్మికులు సమాచారం తెలుసుకొని భారీ సంఖ్యలో చేరుకొని అడ్డుకున్నారు. ఆర్టీసీ బస్సులను అడ్డుకోవడంతో పోలీసులు కార్మికులను బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 9డిపోల్లో 600 వందల బస్సులు నిలిచి పోయాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సమ్మె కొనసాగుతున్నది. కామరెడ్డి జిల్లాలో ఆర్టీసీ కార్మికుల టెంట్‌ను పోలీసులు తొలగించడంతో వివాదం చోటు చేసుకుంది. ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా రెండో రోజు బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట, హుస్నాబాద్, దుబ్బాక, గజ్వేల్ డిపోల ఎదుట ఆర్టీసీ కార్మికులు డిపోల ఎదుట ధర్నా చేపట్టారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో బస్సులు నడుపాలని చూడగా ఆర్టీసీ కార్మికులు అడ్డుకున్నారు. మహబూబా బాద్ జిల్లాలో ఆర్టీసీ కార్మికులపై పోలీసుల అత్యుత్సాహం ప్రదర్శించారు. రెండో రోజు సమ్మె కొనసాగు తుండగా తొర్రూరు డిపో వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించారు. విధులకు రాని 21 మంది కార్మికులపై కేసు నమోదు చేశారు. సమ్మెలో పాల్గొనేందుకు డిపో వద్దకు వస్తున్న కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు. ఆర్టీసీ ఉద్యోగులను అరెస్ట్ చేసి కేసులు నమోదు చేయడంపై ఉద్యోగ సంఘాల నేతలు మండిపడుతున్నారు. తక్షణమే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ సాధనలో ఆర్టీసి కార్మికులే కీలకం



**అవసరమైతే ప్రభుత్వాన్ని కూల్చే శక్తి వారికుంది**

**రాణీగంజ్ డిపోముందు సంఘీభావం పలికిన తలసాని**

**హైదరాబాద్,ఏప్రిల్ 23:** ఆర్టీసీ సమ్మెలో భాగంగా రాణిగంజ్ డిపో ముందు కార్మికులతో కలిసి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ధర్నాకు దిగారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. ఆనాడు కేసీఆర్ సకల జనులను ఏకం చేశారని.. అందులో ఆర్టీసీ కార్మికులు ప్రధాన పాత్ర పోషించారని గుర్తుచేశారు. తెలంగాణ సాధనలో ఆర్టీసీ కార్మికుల కృషి మర్చిపోలేనిదని.. ఆ విషయం ప్రభుత్వం గుర్తుపెట్టుకోవాలని సూచించారు. అవసరమైతే ప్రభుత్వాన్ని కూల్చే శక్తి ఆర్టీసీ కార్మికులకు ఉందన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా తీసుకోవాలని ఆనాడు కేసీఆర్ కేబినెట్ నిర్ణయం తీసుకుందని.. కానీ ప్రభుత్వం మారిందని తెలిపారు. ఆర్టీసీకి ఎంతో ప్రాముఖ్యం ఉందని తలసాని చెప్పుకొచ్చారు. రెండు రోజులుగా ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తుంటే.. ప్రజలు అల్లాడిపోతున్నారని తెలిపారు. ప్రతిపక్ష నేతలు వెనకుండి సమ్మె చేయిస్తున్నారని ఓ మంత్రి అంటున్నారని.. అసలు ప్రభుత్వం ఇచ్చిన హామీలు తీరిస్తే సమ్మె ఎందుకు చేస్తారని ప్రశ్నించారు. సమ్మె చేసే ఉద్యోగులను ఆర్టీసీ ఎండీ బెదిరిస్తున్నారని మండిపడ్డారు. అందరం కలిసి సెక్రటేరియట్ ముట్టడికి వెళ్దామని.. ప్రభుత్వం మెడలు వంచి హామీలను సాధిద్దామని మాజీ మంత్రి పిలుపునిచ్చారు. పీఆర్సీ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి గుర్తుచేశారు. ఎలక్ట్రికల్ బస్సులకు ప్రైవేట్ డ్రైవర్లను పెట్టి నడిపిస్తున్నారని.. ఆర్టీసీ బస్సు నడిపిన డ్రైవర్లకు ఎలక్ట్రికల్ బస్సు నడపడం రాదా అని నిలదీశారు. 'మీరు ధైర్యంగా పోరాటం చేయండి. మీ వెనుక కేసీఆర్ ఉన్నారు. మీ వెనుక మా పార్టీ మొత్తం ఉంది' అంటూ ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. కేబినెట్ సమావేశం అయిన వెంటనే ఆర్టీసీ జేఏసీని ప్రభుత్వం చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. హామీల విషయంలో పూర్తి స్పష్టత ఇవ్వాలన్నారు. తూతూ మంత్రంగా ఒప్పుకోవద్దని జేఏసీ సంఘాల నాయకులకు విజ్ఞప్తి చేశారు. 29 డిమాండ్లు తీర్చేందుకు సిద్ధంగా ఉన్నామని అంటున్నారని.. మరి ఆ 29 డిమాండ్లు ఏంటో మీడియా సాక్షిగా విడుదల చేయాలని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు.

## ఆర్టీసీ సమ్మెపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి

**ఇచ్చిన హామీ మేరకు నడుచుకోవాలి**

**మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి డిమాండ్**

**నిజామాబాద్,ఏప్రిల్ 23:** ఆర్టీసీ కార్మికుల సమ్మె డిమాండ్లను పరిష్కరించకపోతే తెలంగాణలో 'మరో సకల జనుల సమ్మె' తప్పదని బిఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. కమిటీలతో ఇంకా ఎంతకాలం తమను మభ్యపెడుతూ, కాలయాపన చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర సాధనలో అగ్రభాగా ఉన్న ఆర్టీసీ కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదని ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి విమర్శించారు. ఆర్టీసీని ప్రైవేట్‌పరం చేయడానికి ఈ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని ధ్వజమెత్తారు. ఒక్కసారి ఆర్టీసీ ప్రైవేట్‌పరమైతే ప్రజలకు భారం తప్పదని హెచ్చరించారు. ఇది ఒక ఆర్టీసీ కార్మికుల సమస్య కాదని, యావత్తు తెలంగాణ ప్రజల సమస్య అని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల విలీనంపై సర్కార్ వైఖరేమిటో చెప్పాలని ప్రశ్నించారు. అధికారుల కమిటీ ఎలాంటి సమస్యలకూ పరిష్కారం చూపలేదని తెలిపారు. తమను పిలిచిన చర్చల్లో ఒక్క మంత్రి లేరని, అందుకే ఐఏఎస్ అధికారుల కమిటీ చేతులెత్తేసిందని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు రాష్ట్రవ్యాప్తంగా సకల జనుల మద్దతు ఉన్నదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో కాలయాపన చేయకుండా చేతల్లో తమ పనితనం చూపించాలని డిమాండ్ చేశారు. నాడు ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలపై ఇప్పుడు వైఖరి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు.



## అద్దె బస్సులను నడిపేందుకు యత్నం



**• సమ్మెను విచ్ఛిన్నం చేయవద్దని వేడుకున్న కార్మికుడు**

**జనగామ,ఏప్రిల్ 23:** రాష్ట్ర వ్యాప్తంగా రెండో రోజు ఆర్టీసీ కార్మికుల సమ్మె కొనసాగుతున్నది. పోలీసుల పహారా మధ్య బలవంతంగా అద్దె బస్సులను నడిపేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుండగా ఆర్టీసీ కార్మికులు ఎక్కడి కక్కడ అడ్డుకుంటున్నారు. తాజాగా జనగామ జిల్లాలో నిరసనకు దిగిన ఆర్టీసీ కార్మికులను అడ్డుకోవద్దంటు ఓ ఆర్టీసీ కార్మికుడు పోలీసుల కాళ్లు పట్టుకుని వేడుకున్న సంఘటన ప్రతి ఒక్కరిని కదలించింది. జనగామ ఆర్టీసీ డిపో ఎదుట సీఐ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నడుమ జనగామ డిపో నుండి వివిధ ప్రాంతాలకు బస్ కు ఒక కానిస్టేబుల్‌ను పెట్టి పంపిస్తున్నారు. ఈ క్రమంలో న్యాయమైన తమ డిమాండ్ల కోసం రోడ్డెకిన తమను అడ్డుకోవద్దంటూ పోలీసుల కాళ్లు మొక్కి వేడుకున్నాడు. కాగా, డిమాండ్స్ నెరవేర్చే వరకు సమ్మె ఆపేదే లేదని ఆర్టీసీ కార్మికులు స్పష్టం చేస్తున్నారు.

# సారపాకలో అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ

**- 84 కేంద్రాలకు డిజిటల్ బలోపేతం**
**- పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు...**



**కొత్తగూడెం :** బూర్గంపాడు మండలం సార పాకలోని వాసవి ఫంక్షన్ హాల్‌లో అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుముఖ్య అతిథిగా హాజరై స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు.మండల వ్యాప్తంగా ఉన్న 84 అంగన్వాడీ కేంద్రాల టీచర్లకు ఈ స్మార్ట్ ఫోన్లు అందజేయడం ద్వారా ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయవచ్చని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుతెలిపారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో డిజిటల్ సాంకేతికత వినియోగం పెరిగి, పిల్లలు మరియు గర్భిణీ స్త్రీలకు అందే సేవలు మరింత పారదర్శకంగా మారుతాయని పేర్కొన్నారు.అలాగే అన్ని అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ సరఫరా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.మండలంలో ఇప్పటికే పలు అంగన్వాడీ భవనాలు నిర్మించామని, నూతనంగా ఐటీసీ లిమిటెడ్ సిఎస్ఆర్ నిధుల ద్వారా సారపాకలో మరో 4 అంగన్వాడీ భవనాల నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ రేవతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, పంచాయతీరాజ్ టీ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఏఈ ఉపేందర్, మండల హౌసింగ్ శాఖ ఏఈ ఉదయ్ కిరణ్, స్థానిక సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ భజన సతీష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహమూద్ ఖాన్, జిల్లా కార్యదర్శి వారాల వేణు,ఉప సర్పంచ్ కన్నదారి రమేష్, సర్పంచులు మంద నాగరాజు, మంగమ్మ, పోతునూరి సూరమ్మ, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి,పంచాయతీ ఈవో మహేష్, మాజీ మండల అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి, ఇంగువ రమేష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎడమ కంటి సుధాకర్ రెడ్డి, భజన ప్రసాద్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దుణుకు రాము, నాగినేని ప్రోలు గ్రామపంచాయతీ పార్టీ అధ్యక్షుడు ఎడమ కంటి పిచ్చిరెడ్డి , తిరుపతి చంటి,కాటం వెంకట్రామిరెడ్డి, పార్టీ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దుగ్గెంపూడి సుశాంత్ రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 76 జీవో ప్రకారం పెండింగ్ లో ఉన్న ఇండ్ల పట్టాలను ఇప్పించాలని మంత్రివర్యులు పొంగులేటికి వినతి పత్రం అందజేసిన సుదర్శన్ కోరి



**ఇల్లందు న్యూస్ :-** గురువారం సాయంత్రం ఇల్లందు పర్యటనకు వచ్చిన రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి 76 జీవో ప్రకారం మూడు సంవత్సరాలుగా ఇల్లందు మున్సిపాలిటీలో పెండింగ్ లో ఉన్న పట్టాలను ఇప్పించాలని, వాటి విషయంలో పట్టించుకోని పట్టాల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు న్యాయం చేయాలని , సుమారు 15 సంవత్సరాల క్రితం ఇల్లెందు జే కే లోని హరి హర క్షేత్రం ప్రక్కన నిర్మించి వదిలేసిన రాజీవ్ గృహకల్ప ఇండ్లకు సంబంధించి 21 మంది డబ్బులు కట్టి దరఖాస్తు చేశారని నిర్మించిన రాజీవ్ గృహకల్ప ఇండ్లు నేడు శిధిలా వస్థకు చేరుకున్నాయని, వాటి విషయంలో సంబంధిత అధికారులతో మాట్లాడి, పూర్తిగా శిథిలం కాకముందే రాజీవ్ గృహకల్ప ఇండ్లను లబ్ధిదారులకు మంజూరు చేయాలని, అదేవిధంగా మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న 76 జీవో ప్రకారం పెండింగ్ లో ఉన్న ఇండ్ల పట్టాలను ఇప్పించాలని ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుదర్శన్ కోరి వినతి పత్రాన్ని అందజేశారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్, మాజీ మంత్రి వర్యులు హరీష్ రావులకు కు హైకోర్టులో భారీ ఊరట



**ఇల్లందు న్యూస్:-** కమిషన్ పేరుతో కాలేశ్వరం ప్రాజెక్టు లక్ష్యాన్ని దెబ్బ తీయాలనే రేవంత్ ప్రభుత్వ కుట్రలను నేడు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు తిప్పి కొట్టిందని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ కాలేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను నిలిపివేస్తూ తెలంగాణ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిది అని ఇల్లందు మాజీ శాసనసభ్యులు హరిప్రియ నాయక్ అన్నారు.కాలేశ్వరం ప్రాజెక్టు విషయంలో బిఆర్ఎస్ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ మాజీ మంత్రివర్యులు హరీష్ రావు కు హైకోర్టులో భారీ ఊరట లభించడం హర్షనీయమని అన్నారు. ఇది కేవలం బి ఆర్ ఎస్ విజయం మాత్రమే కాదని, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షల విజయానికి సంకేతంగా హరిప్రియ నాయక్ అభివర్ణించారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై స్పందించిన హైకోర్టు ఈ నివేదిక ఆధారంగా ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని,పిసి కమిషన్ తన విచారణలో ఎలాంటి కనీస నిబంధనలు పాటించలేదని అన్నారు. 2025 జూలైలో ప్రభుత్వం సమర్పించిన ఈ రిపోర్టు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేనని, తెలంగాణ ప్రజల కోసం కాదని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం భారత రాష్ట్ర సమితి పార్టీ పై బురద చల్లేందుకే కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కాళేశ్వరం తెలంగాణ రాష్ట్ర వరప్రదాయని ప్రాజెక్టు అని ఇప్పటికీ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అదే కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారానే వ్యవసాయానికి సాగునీరు అందిస్తుందని ఆ విషయాన్ని మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను యావత్ తెలంగాణ ప్రజానీకం గమనిస్తున్నారని రాజకీయ కక్షతో ప్రాజెక్టు ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తే రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలే నేడు కాంగ్రెస్ ప్రభుత్వానికి హైకోర్టు ఏ విధమైన స్పష్టమైన తీర్పు ఇచ్చిందో అదే విధంగా ప్రజలు కూడా తగిన రీతిలో బుద్ధి చెబుతారని, ఎప్పటికైనా సత్యం మాత్రమే జయిస్తుందని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ కీర్తిని ఎవరు చెరిపి వేయలేరని అన్నారు.

# ఇల్లందులో బిజెపి ఆధ్వర్యంలో ఖర్గే దిష్టి బొమ్మ దహనం





**ఇల్లందు న్యూస్ :-** దేశ ప్రధాన మంత్రి ప్రధాని నరేంద్ర మోడీ ని తీవ్రవాదితో పోల్చడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే దిష్టిబొమ్మను బిజెపి శ్రేణులు దహనం చేశారు. దేశ ప్రధానమంత్రి తీవ్రవాదులతో పోల్చడం కాంగ్రెస్ పార్టీ పతనానికి నిదర్శనం అని బిజెపి భద్రాది జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు రామచంద్రనాయక్ అన్నారు. ప్రస్తుతం దేశంలో ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న శాసన సభాఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని అక్కడి ప్రజలు పట్టించుకునే పరిస్తిథిలో లేరని,ఆ అయోమయంలో బుర్ర పనిచేయక కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కర్గే మతి భ్రమించి మాట్లాడిన మాటలని, ప్రస్తుతం కేవలం మూడు రాష్ట్రాలకే పరిమితమైన కాంగ్రెస్ భవి షత్తులో కనుమరుగు అవ్వడం ఖాయమని రామచంద్రనాయక్ అన్నారు. ప్రస్తుతశీ ఎన్నికలు జరుగుతున్న పశ్చిమ బెంగాల్లో హిందువుల మీద రోహింగ్యాలు మాన ప్రాణాల మీద దాడులు జరిగితే కనీసం కాంగ్రెస్ పార్టీ నాయకులు నోరు మెదపని పరిస్థితి ఉందన్నారు. పార్టీ దేశ రక్షణను కాపాడుతూ,దేశ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ప్రధానిని తీవ్రవాదిగా పోల్చడం కాంగ్రెస్ పార్టీ దివాలకోరుతనానికి నిదర్శనం అన్నారు. అనేక దశాబ్దాల తరబడి భారత మహిళలు ఎదురు చూస్తున్న మహిళ బిల్లును పనికట్టుకొని వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ ఈ దేశ విధానానికి వ్యతిరేక పార్టీ అని, పూటకో అబద్ధం మాట్లాడుతున్న రోజులు గడుపుతున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. తెలంగాణ రైతులకు రైతు బంధు అని ఊరించి మొదటి విడత,రెండో విడత అని అట్టహాసంగా బహిరంగ సభ పెట్టుకోండని తోలు గుడ్డ పెట్టిన్నట్టు, ఒక్క ఎకారానికి రైతు బంధు చెల్లించి చేతులు దులుపుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.ఇలా అనేక రకాలు గా దేశ ప్రజలను మోసం చేస్తూ, అనేక రుగ్మతలను కింద పెట్టుకొని పతనానికి దగ్గరలో ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఎద్దేవా చేశారు. ఇతరుల గురించి జాగ్రత్తగా మాట్లాడితే మంచిదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు సూచిత్ర పాసి, ఉపాధకష్యులు శివకుమార్ కండెల్వాల్ యువమోర్చ నాయకులు పండు రెడ్డి, ఓ బి సి మోర్చానాయకులు శాశణాల రామయ్య, మహిళా మోర్చా నాయకురాలు సునీత, ధన్ను పాసి, రాష్ట్ర నాయకులు మావూనూరి మాధవ్, వంశీధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బిఆరెయస్ నాయకులతో కలిసి సంఘీభావం తెలిపిన దిండిగాల రాజేందర్





**ఇల్లందు న్యూస్:-** ఆర్టీసీ కార్మికులు రెండు రోజులుగా చేస్తున్న సమ్మెకు మద్దతుగా గురువారం బిఆరెయస్ వ్యవస్థపాక సభ్యులు, జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ అధ్యక్షులు దిండిగాల రాజేందర్ నాయకత్వంలో ఇల్లందు పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ఇల్లందు ఆర్టీసీ డిపో వద్దకు వెళ్లి సమచేస్తున్న ఆర్టీసీ కార్మికులకు సంఘీబావాన్ని తెలిపారు.

ఈ సందర్భంగా సమ్మెలో ఉన్న ఆర్టీసీ కార్మికులను ఉద్దేశించి దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ ముప్పైరెండు వేలమంది ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన హక్కులకోసం సమ్మెలోకి దిగారని, గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి వారి ఎన్నికల మేనిఫెస్టో లో వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని, వేతన బకాయిలు చెల్లిస్తామని, పి.ఆర్. సి. ని, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు అమలుచేస్తామని, మళ్ళీ ఆర్టీసీ లో కార్మిక సంఘాల ఏర్పాటుకు అనుమతిస్తామని హామీ ఇచ్చి, నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఓడదాటక ముందు ఓడ మల్లయ్య ఓడ దాటాక బోడ మల్లయ్య అన్నా చందంగా వ్యవహారిస్తుందని, సకల జనుల సమ్మె స్ఫూర్తితో హక్కులు సాధించే వరకు సమ్మె కొనసాగించాలని, ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇస్తామని వారి పోరాటానికి అండగా ఉంటామని దిండిగాల తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆరెయస్ నాయకులు టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ రంగనాథ్, టౌన్ ప్రెసిడెంట్ అబ్దుల్ జబ్బర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిలువేరు సత్యనారాయణ, టౌన్ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ నబీ, మండల ఉపాధ్యక్షులు దేరింగుల పోషం, నారపాక వసంతరావు, ములగుండ్ల ఉపేందర్ రావు, లలిత్ పాసి, రామ్ లాల్ పాసి, రాచపల్లి శ్రీను, తుంగపల్లి మహేష్, కుంట నవాబ్, శ్రీకాంత్, టేకులపల్లి శ్యామ్, బజారు సత్యనారాయణ, గడ్డి శీను, కరెంట్ ఆఫీస్ శ్రీకాంత్, ఫైనాన్స్ ఇర్ర మాన్,ఆటో యూనియన్ నాయకులు సైదులు, తదితరులు పాల్గొన్నారు

# వేసవిలో చెరకు రసం తాగితే డీహైడ్రేషన్, ఎండ దెబ్బ రాకుండా ఆపవచ్చా..

వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరిగే కొద్దీ శరీరాన్ని చల్లబరచేందుకు చాలా మంది సహజంగానే చల్లని పానీయాలవైపు మొగ్గు చూపుతారు. నిమ్మరసం (నీంబూ పానీ), చల్లని లస్సీలు వంటి సంప్రదాయ పానీయాలు తక్షణ ఉపశమనం ఇస్తాయని భావిస్తారు. ఈ జాబితాలో చెరకు రసం (షుగర్‌కేన్ జ్యూస్) కూడా ప్రముఖంగా ఉంటుంది. ఇది సహజంగా తీయగా, తాజాగా అనిపించడంతోపాటు శరీరాన్ని చల్లబరుస్తుందని చాలామంది నమ్మకం. అయితే తీవ్రమైన ఎండలో ఇది నిజంగా హీట్ స్ట్రోక్‌ను నివారిస్తుందా? శరీరానికి అవసరమైన హైడ్రేషన్‌ను అందిస్తుందా? అనే విషయాలపై చెరకు రసం గురించి కొన్ని అపోహలు ఉన్నాయి. వాటిని వైద్యులు వివరిస్తున్నారు. హైడ్రేషన్ జరుగుతుందా..హీట్ స్ట్రోక్ అనేది శరీరం తన ఉష్ణోగ్రతను నియంత్రించలేని ప్రమాదకర పరిస్థితి. ఇది ముఖ్యంగా డీహైడ్రేషన్, ఎలక్ట్రోలైట్ లోపం వల్ల వస్తుంది. చెరకు రసం తాగితే చల్లగా అనిపించినా, ఇది హీట్ స్ట్రోక్‌ను నివారించడానికి అవసరమైన ముఖ్య పోషకాలను అందించదు. చెరకు రసం ఎలక్ట్రోలైట్ డ్రింక్‌లా పనిచేస్తుందని ఒక పెద్ద అపోహ ఉంది. వాస్తవానికి చెమట ద్వారా శరీరం ఒక లీటర్‌కు సుమారు 900 మిల్లీగ్రాముల సోడియంను కోల్పోతుంది. కానీ ఒక గ్లాస్ చెరకు రసంలో కేవలం 11-17 మిల్లీగ్రాముల సోడియం మాత్రమే ఉంటుంది. సోడియం శరీరంలో నీటిని నిల్వ ఉంచడంలో కీలకం. ఇది తక్కువగా ఉంటే హైడ్రేషన్ పూర్తిగా జరగదు. అందుకే చెరకు రసం తాగడం అంటే అసలు శరీరాన్ని హైడ్రేట్ చేయడం కాకుండా చక్కెర నీరు తాగినట్లే అవుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనికంటే కొంచెం ఉప్పు కలిపిన నిమ్మరసం తాగడం ఎంతో మేలు చేస్తుంది.అధికంగా చక్కెర..ఇంకో ముఖ్య అంశం చక్కెర పరిమాణం. ఒక గ్లాస్ చెరకు రసంలో సుమారు 25 నుంచి 40 గ్రాముల వరకు చక్కెర ఉంటుంది. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను ఒక్కసారిగా పెంచే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా ఖాళీ కడుపుతో తాగితే ఇది మరింత ప్రభావం చూపుతుంది. తాత్కాలికంగా శక్తి ఇచ్చినా, దీర్ఘకాలికంగా హైడ్రేషన్‌కు పెద్దగా సహాయపడదు. హైజీన్ కూడా చెరకు రసం విషయంలో పెద్ద సమస్యగా మారుతుంది. రోడ్డుపై అమ్మే జ్యూస్



స్టాళ్లు ఎక్కువసేపు ఎండలో ఉంటాయి. యంత్రాలు సరిగ్గా శుభ్రం చేస్తారని నమ్మకం ఉండదు. వాడే ఐస్ కూడా శుద్ధి చేసిన నీటితో తయారై ఉండదు. ఈ కారణాల వల్ల ఈ.కోలి, టైఫాయిడ్, జాండిస్ వంటి ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది.ఉప్పు, నిమ్మరసం కలిపిన నీళ్లు బెటర్..అయితే వేసవిలో ఏం తాగాలి? అంటే.. నిపుణుల సూచన ప్రకారం సాదాసీదా నీరు అత్యుత్తమం. దానికి నిమ్మరసం, కొంచెం ఉప్పు కలిపితే శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్లు అందుతాయి. శరీరంలో నీటిని నిల్వ ఉంచేలా సహాయపడే పానీయాలపై దృష్టి పెట్టడం అవసరం. చెరకు రసం తాగితే తక్షణంగా చల్లగా అనిపించినా, ఇది హీట్ స్ట్రోక్ నివారణకు లేదా సరైన హైడ్రేషన్‌కు విశ్వసనీయ పరిష్కారం కాదు. తక్కువ సోడియం, ఎక్కువ చక్కెర, హైజీన్ సమస్యల కారణంగా దీన్ని అప్పుడప్పుడు మాత్రమే తీసుకోవడం మంచిది. వేసవిలో సరైన హైడ్రేషన్ కోసం నిమ్మరసం, ఉప్పు కలిపిన నీరు వంటి సులభమైన పానీయాలు మరింత ప్రయోజనకరంగా
ఉంటాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

# జైపూర్ హత్య కేసు 24 గంటల్లో నిందితుల అరెస్ట్

### మూఢనమ్మకమే కారణం



**జైపూర్ ఏప్రిల్ 23 :** మండలంలోనీ బెజ్జాల గ్రామంలో జరిగిన దారుణ హత్య కేసును 24 గంటల్లోపు ఛేదించినట్లు జైపూర్ పోలీసులు తెలిపారు. ఈ కేసులో నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు అధికారులు వెల్లడించారు. జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం, బెజ్జాల గ్రామానికి చెందిన గుమ్ముల రాజం అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన గుమ్ముల తిరుపతి, వెంకటి, నరసమ్మ, రాజబాబులు కలిసి హత్య చేశారు. తమ కుటుంబానికి మంత్రాలు చేస్తున్నాడని, దానివల్ల తమకు మంచి జరగడం లేదని భావించి ఈ హత్యకు పాల్పడినట్లు నిందితులు అంగీకరించారు.ఏప్రిల్ 21, న సాయంత్రం, గుమ్ముల రాజం శివాలయానికి వెళ్లి వస్తుండగా, గుమ్మల తిరుపతి కాపు కాసి, బెజ్జాల గ్రామ శివారులోని జెట్టి రాజయ్య పొలం మూలమలుపు వద్ద రాజంను కట్టెతో కొట్టాడు. అనంతరం రాయితో ముఖంపై తీవ్రంగా గాయపరిచి, మృతదేహాన్ని సమీపంలోని సుందిళ్ల ప్రాజెక్టు బ్యాక్వాటర్ కాల్వలో పడేసినట్లు ఏసీపీ తెలిపారు.మృతుడి భార్య ఫిర్యాదు మేరకు జైపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. నిందితులను అరెస్టు చేసి, 24 గంటలలోపు కేసును ఛేదించిన పోలీసులను ఏసీపీ వెంకటేశ్వర్లు అభినందించారు.ఈ కార్యక్రమంలో జైపూర్ సీఐ నవీన్ కుమార్, జైపూర్ ఎస్సై రాజశేఖర్, భీమారం ఎస్సై రాజేందర్, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## 14 రోజులపాటు రోజూ ఒక కోడిగుడ్డును తింటే శరీరంలో కనిపించే మార్పులు ఇవే..!



గుడ్లు రోజువారీ ఆహారంలో అత్యంత సాధారణంగా ఉపయోగించే పదార్థాల్లో ఒకటి. వీటిని తేలికగా వండుకోవచ్చు, ఎన్నో వంటకాలతో కలిపి తినవచ్చు, ముఖ్యంగా ప్రోటీన్ కోసం చాలా మంది గుడ్లపై ఆధారపడుతుంటారు. కొందరికి ఇవి ప్రతి రోజు బ్రేక్ఫాస్ట్లో తప్పనిసరి కాగా, మరికొందరికి కొలెస్ట్రాల్ గురించి సందేహాలు ఉంటాయి. అయితే గుడ్లు కేవలం సులభమైన ఆహారమే కాదు, ఇవి శరీరానికి అవసరమైన అనేక పోషకాలను కలిగి ఉంటాయి. మెదడు పనితీరు, శక్తి స్థాయిలు, చర్మం, జుట్టు, కంటి ఆరోగ్యం వంటి అంశాల్లో కూడా గుడ్లు ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఇక 14 రోజుల పాటు గుడ్లను ప్రతిరోజూ తింటే శరీరంలో కొన్ని మార్పులు కనిపిస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు.మెదడు పనితీరుకు, కళ్ల ఆరోగ్యానికి..మొదటగా మెదడు పనితీరు మెరుగుపడుతుంది. గుడ్లలో కోలిన్ అనే పోషకం అధికంగా ఉంటుంది. ఇది మెదడులో అసెటైల్కోలిన్ అనే న్యూరోట్రాన్స్మిటర్ తయారీలో సహాయపడుతుంది. ఇది జ్ఞాపకశక్తి, ఏకాగ్రతను మెరుగుపరచడంలో సహకరిస్తుంది. రెండవది, కొలెస్ట్రాల్ సమతుల్యం మెరుగుపడే అవకాశం ఉంటుంది. గుడ్లు కొలెస్ట్రాల్ పెంచుతాయని భావన ఉన్నప్పటికీ, చాలా మందిలో ఇవి హెచ్డీఎల్ (మంచి కొలెస్ట్రాల్) స్థాయిలని పెంచడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. ఇది గుండె ఆరోగ్యానికి ఉపయోగకరం. మూడవది, కంటి ఆరోగ్యానికి గుడ్లు మేలు చేస్తాయి. గుడ్ల పచ్చసొనలో లుటీన్, జియాజాంతిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి హానికరమైన బ్లూ లైట్ నుంచి కళ్లను రక్షించడంలో సహాయపడతాయి. దీర్ఘకాలికంగా కంటి ఆరోగ్యాన్ని కాపాడుతాయి.జుట్టు, చర్మం సంరక్షణకు..నాలుగవది, జుట్టు, చర్మం, గోర్లు ఆరోగ్యంగా ఉండటానికి గుడ్లు సహాయపడతాయి. గుడ్లలో సల్ఫర్ కలిగిన అమినో ఆమ్లాలు ఉంటాయి. ఇవి కెరాటిన్ అనే ప్రోటీన్ తయారీలో కీలక పాత్ర పోషిస్తాయి. దీంతో జుట్టు బలంగా, చర్మం ఆరోగ్యంగా, గోర్లు దృఢంగా మారుతాయి. ఇలా 14 రోజుల పాటు గుడ్లు తీసుకోవడం వల్ల శరీరంలో అనేక మంచి మార్పులు జరుగుతాయి. ఇక గుడ్లు తినని వారు కూడా ప్రత్యామ్నాయంగా కొన్ని ఆహారాలను తీసుకోవచ్చు. వెజిటేరియన్ల కోసం సోయా ఆధారిత ఆహారాలు మంచి ఎంపిక అని నిపుణులు సూచిస్తున్నారు. టోఫు, టెంపె, ఎడమామే వంటి పదార్థాలు గుడ్లకు దగ్గరైన ప్రోటీన్ వనరులుగా పనిచేస్తాయి. సమతుల ఆహారంలో భాగంగా గుడ్లను తీసుకుంటే అవి శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. మెదడు పనితీరు, గుండె ఆరోగ్యం, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో గుడ్లు ఉపయోగకరంగా ఉంటాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

## వేసవిలో చెరకు రసం తాగితే డీహైడ్రేషన్, ఎండ దెబ్బ రాకుండా ఆపవచ్చా..?

వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరిగే కొద్దీ శరీరాన్ని చల్లబరచేందుకు చాలా మంది సహజంగానే చల్లని పానీయాలవైపు మొగ్గు చూపుతారు. నిమ్మరసం (నీంబూ పానీ), చల్లని లస్సీలు వంటి సంప్రదాయ పానీయాలు తక్షణ ఉపశమనం ఇస్తాయని భావిస్తారు. ఈ జాబితాలో చెరకు రసం (షుగర్కేన్ జ్యూస్) కూడా ప్రముఖంగా ఉంటుంది. ఇది సహజంగా తీయగా, తాజాగా అనిపించడంతోపాటు శరీరాన్ని చల్లబరుస్తుందని చాలామంది నమ్మకం. అయితే తీవ్రమైన ఎండలో ఇది నిజంగా హీట్ స్ట్రోక్ను నివారిస్తుందా? శరీరానికి అవసరమైన హైడ్రేషన్ను అందిస్తుందా? అనే విషయాలపై చెరకు రసం గురించి కొన్ని అపోహలు ఉన్నాయి. వాటిని వైద్యులు వివరిస్తున్నారు.హైడ్రేషన్ జరుగుతుందా..హీట్ స్ట్రోక్ అనేది శరీరం తన ఉష్ణోగ్రతను నియంత్రించలేని ప్రమాదకర పరిస్థితి. ఇది ముఖ్యంగా డీహైడ్రేషన్, ఎలక్ట్రోలైట్ లోపం వల్ల వస్తుంది. చెరకు రసం తాగితే చల్లగా అనిపించినా, ఇది హీట్ స్ట్రోక్ను నివారించడానికి అవసరమైన ముఖ్య పోషకాలను అందించదు. చెరకు రసం ఎలక్ట్రోలైట్ డ్రింక్లా పనిచేస్తుందని ఒక పెద్ద అపోహ ఉంది. వాస్తవానికి చెమట ద్వారా శరీరం ఒక లీటర్కు సుమారు 900 మిల్లీగ్రాముల సోడియంను కోల్పోతుంది. కానీ ఒక గ్లాస్ చెరకు రసంలో కేవలం 11-17 మిల్లీగ్రాముల సోడియం మాత్రమే ఉంటుంది. సోడియం శరీరంలో నీటిని నిల్వ ఉంచడంలో కీలకం. ఇది తక్కువగా ఉంటే హైడ్రేషన్ పూర్తిగా జరగదు. అందుకే చెరకు రసం తాగడం అంటే అసలు శరీరాన్ని హైడ్రేట్ చేయడం కాకుండా చక్కెర నీరు తాగినట్లే అవుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనికంటే కొంచెం ఉప్పు కలిపిన నిమ్మరసం తాగడం ఎంతో మేలు చేస్తుంది.అధికంగా చక్కెర..ఇంకో ముఖ్య అంశం చక్కెర పరిమాణం. ఒక గ్లాస్ చెరకు రసంలో సుమారు 25 నుంచి 40 గ్రాముల వరకు చక్కెర ఉంటుంది. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను ఒక్కసారిగా పెంచే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా ఖాళీ కడుపుతో తాగితే ఇది మరింత ప్రభావం చూపుతుంది. తాత్కాలికంగా శక్తి ఇచ్చినా, దీర్ఘకాలికంగా హైడ్రేషన్కు పెద్దగా సహాయపడదు. హైజీన్ కూడా చెరకు రసం విషయంలో పెద్ద సమస్యగా మారుతుంది. రోడ్డుపై అమ్మే జ్యూస్ స్టాళ్లు ఎక్కువసేపు ఎండలో ఉంటాయి. యంత్రాలు సరిగ్గా శుభ్రం చేస్తారని నమ్మకం ఉండదు. వాడే ఐస్ కూడా శుద్ధి చేసిన నీటితో తయారై ఉండదు. ఈ కారణాల వల్ల ఈ.కోలి, టైఫాయిడ్, జాండిస్ వంటి ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది.ఉప్పు, నిమ్మరసం కలిపిన నీళ్లు బెటర్..అయితే వేసవిలో ఏం తాగాలి? అంటే.. నిపుణుల సూచన ప్రకారం సాదాసీదా నీరు అత్యుత్తమం. దానికి నిమ్మరసం, కొంచెం ఉప్పు కలిపితే శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్లు అందుతాయి. శరీరంలో నీటిని నిల్వ ఉంచేలా సహాయపడే పానీయాలపై దృష్టి పెట్టడం అవసరం. చెరకు రసం తాగితే తక్షణంగా చల్లగా అనిపించినా, ఇది హీట్ స్ట్రోక్ నివారణకు లేదా సరైన హైడ్రేషన్కు విశ్వసనీయ పరిష్కారం కాదు. తక్కువ సోడియం, ఎక్కువ చక్కెర, హైజీన్ సమస్యల కారణంగా దీన్ని అప్పుడప్పుడు మాత్రమే తీసుకోవడం మంచిది.

# డ్రైవర్ ఆత్మహత్యా యత్నం!

**హన్మకొండ జిల్లా:ఏప్రిల్ 23** తెలంగాణలో ఆర్టీసీ సమ్మె రెండవ రోజు కొనసాగు తుంది,తమ డిమాండ్ల సాధన కోసం ఆర్టీసీ కార్మి కులు చేస్తున్న సమ్మెలో గురువారం మధ్యాహ్నం తీవ్ర కలకలం రేపింది. వరంగల్ జిల్లా నర్సంపేట లో ఆర్టీసీ డ్రైవర్ పెట్రోల్ పోసుకుని నిప్పంటించు కోవడం ఇప్పుడు తీవ్ర సంచనలంగా మారింది. గత 2 రోజులుగా తోటి కార్మికులతో కలిసి సమ్మెలో పాల్గొన్న ఆ డ్రైవర్.. ఇవా ళ ఒక్కసారిగా ఆత్మహత్య చేసుకునేందుకు చేసిన ప్రయత్నం.. రాష్ట్రవ్యాప్తం గా ఆందోళన చేస్తున్న ఆర్టీసీ కార్మికులను తీవ్ర ఆగ్రహానికి గురి చేస్తోంది.దీంతో తాము నిరసనలు వ్యక్తం చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఏ మాత్రం స్పందించడం లేదని.. తమ డిమాండ్లపై దిగి రావడం లేదని తీవ్రం గా మండిపడుతున్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపోలో బస్సు డ్రైవర్గా పనిచేస్తున్న కోలా శంకర్ గౌడ్.. తాజాగా ఆత్మహత్యాయత్నం చేయడం ఇప్పుడు తీవ్ర సంచలనం రేపుతోంది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయకపోవడం.. తమ డిమాండ్లపై స్పష్ట మైన హామీ ఇవ్వకపోవడం తో.. గత రెండు రోజులుగా



అందరితో కలిసి ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు చేసిన కోలా శంకర్ గౌడ్.. తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు.ఈ క్రమంలోనే పెట్రోల్ బాటిల్ తీసుకువచ్చి.. నర్సంపేట బస్టాండ్ ఎదురుగానే.. తన ఒంటిపై పోసుకుని నిప్పు పెట్టు కున్నాడు.అది గమనించిన తోటి ఆర్టీసీ సిబ్బంది.. శంకర్ గౌడ్ను.. వెంటనే వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అయితే పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకోవడంతో.. శంకర్ గౌడ్ తీవ్ర గాయాల పాలయ్యారు. అతడి పరిస్థితి విషమంగా ఉందని, ఇప్పుడే ఏం చెప్ప లేమని ఆస్పత్రి వర్గాలు చెప్పినట్లు తెలుస్తోంది. ఇక శంకర్ గౌడ్కు ప్రస్తుతం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి డాక్టర్లు చికిత్స అందిస్తు న్నారు.గత రెండు రోజు లుగా జరుగుతున్న ఈ ఆర్టీసీ సమ్మెలో అక్కడక్క డా చిన్న చిన్న ఉద్రిక్తతలు జరగ్గా.. ఇప్పుడు ఏకంగా ఓ డ్రైవర్ తన ప్రాణాలు తీసుకునేందుకు కూడా సిద్ధపడటం తీవ్ర దుమారం రేపుతోంది. తాము సమ్మె చేస్తున్న ప్రభుత్వం మాత్రం దిగిరావడం లేదని ఆర్టీసీ కార్మికులు మండిపడుతు న్నారు.

# పారిశుధ్యం, రికార్డుల నమోదుపై పంచాయతీ అధికారి సూచనలు

**జైపూర్ ఏప్రిల్ 23 :**గ్రామ పంచాయతీల అభివృద్ధిలో పారిశుధ్య నిర్వహణ మరియు రికార్డుల నమోదు అత్యంత కీలకమని జైపూర్ ఎంపీడీవో సత్యనారాయణ,మరియు మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు పేర్కొన్నారు. గురువారం మండలంలోని గంగిపెల్లి, పెగడపెల్లి గ్రామ పంచాయతీలను ఆకస్మికంగా సందర్శించి, 'యాప్ ఇన్స్పెక్షన్' నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపించకుండా చూడాలని, పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఇంటింటికీ తిరిగి చెత్త సేకరించే సమయంలో ట్రాక్టర్లకు గన్నీ సంచులను కట్టి, తడి మరియు పొడి చెత్తను విడివిడిగా సేకరించాలని సూచించారు. సేకరించిన వ్యర్థాలను కంపోస్ట్ షెడ్కు తరలించి, పద్ధతి ప్రకారం వర్మీ కంపోస్ట్ ఎరువును తయారు చేయాలని తెలిపారు.

నర్సరీల్లోని మొక్కలకు నిత్యం నీరు పోస్తూ, వాటిని సంరక్షించడంలో నిర్లక్ష్యం వహించకూడదని ఆయన



ఆదేశించారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ పనుల వద్ద కూలీలకు ఇబ్బంది కలగకుండా టెంట్లు, తాగునీరు, షేడ్ నెట్లు, మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లనుఅందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన ఆయన, పనుల్లో వేగం పెంచి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు, అధికారులకు సూచించారు.



"పంచాయతీకి సంబంధించిన అన్ని రకాల రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ, పారదర్శకమైన పాలన అందించాలి," అని శ్రీపతి బాపురావు అన్నారు. ఈ పర్యటనలో ఎంపీడీఓ సత్యనారాయణ, ఏపీఓ బాలయ్య, పెగడపల్లి సర్పంచ్ రామగిరి రాము, పంచాయతీ కార్యదర్శులు ఏ. సత్యనారాయణ, శ్రీవాణి మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్లో సీఐఎస్ఎఫ్ డీఐజీ భద్రతా సమీక్ష

**జైపూర్ ఏప్రిల్ 23** సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్లో భద్రతా ఏర్పాట్లను సీఐఎస్ఎఫ్ డీఐజీ డా.ఎం.జి. రాఘవేంద్ర కుమార్ గురువారం సమీక్షించారు. ప్లాంట్ అంతర్గత భద్రత, సిబ్బంది సన్నద్ధతను పరిశీలించేందుకు ఆయన ఈ తనిఖీలు చేపట్టారు. ప్లాంట్కు చేరుకున్న డీఐజీకి ఎస్టీపీపీ జీఎం ఎం. మదన్ మోహన్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.అనంతరం సింగరేణి సంస్థ తరపున ఆయనను ఘనంగా సన్మానించారు. ప్లాంట్ పనితీరు, విద్యుత్ ఉత్పత్తిలో సాధిస్తున్న పురోగతిని జీఎం ఈ సందర్భంగా డీఐజీకి వివరించారు. డీఐజీ రాఘవేంద్ర కుమార్ ప్లాంట్లోని సీఐఎస్ఎఫ్ బెటాలియన్ విభాగాలను సందర్శించి, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కీలక సూచనలు చేశారు. ప్లాంట్ లోపలికి వచ్చే వాహనాలు, వ్యక్తుల తనిఖీ విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆధునిక సెన్సార్లు, సీసీటీవీ కెమెరాల



నిఘాను ఎప్పటికప్పుడు పర్యవేక్షిం చాలని సూచించారు.ప్లాంట్ యాజమాన్యం మరియు సీఐఎస్ఎఫ్ విభాగాలు సమన్వయం తో పనిచేస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆయన పేర్కొన్నారు. ప్లాంట్ రక్షణ విషయంలో అధికారులు తీసుకుంటున్న చర్యల పట్ల డీఐజీ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో సీఐఎస్ఎఫ్ కమాండెంట్ చాంచల్ సర్కార్, ఎస్టీపీపీ డీజీఎం (పర్సనల్) కిరణ్ బాబు, జీఎం వ్యక్తిగత కార్యదర్శి శంకర్, పలువురు అసిస్టెంట్ కమాండెంట్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన కొత్తపెల్లి సర్పంచ్

### అభివృద్ధి పెద్దపీట మంత్రి వివేక్ వెంకటస్వామి

**భీమారం, ఏప్రిల్ 22, :** భీమారం మండలం కొత్తపల్లి గ్రామ సర్పంచ్, తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర గనుల మరియు కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దుర్గం తిరుపతి మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి కోసం, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరానని ఈ సందర్భంగా తెలిపారు. సర్పంచ్ దుర్గం తిరుపతి తో పాటు నాయకులు భోగే రవీందర్, లింగాల మహేందర్, భోగే మహేందర్ మహేందర్ తదితరులు ఉన్నారు. భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపెల్లి మోహన్ రెడ్డి, మద్దికల్ సర్పంచ్ పోతెం సమ్మయ్య, ఆరేపల్లి సర్పంచ్ ఆకుదారి వీరయ్య,ఎలికేశ్వరం కాంగ్రెస్ నాయకుడు పర్తిరెడ్డి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.త్వరలో



గ్రామ సమస్యలను పరిష్కరిస్తామని, గ్రామ అభివృద్ధికి పాటుపడుతూ మంత్రి వివేక్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారని తెలిపారు.

# ముగ్గురమ్మల స్వరూపం- త్రికూట పర్వత గుహలో వెలసిన వైష్ణోదేవి చరిత్ర ఇదే



వైష్ణోదేవి ఆలయం ప్రసిద్ధి చెందిన అమ్మవారి పుణ్యక్షేత్రం. ఈ పుణ్యక్షేత్రం వైష్ణవ దేవి కొండలపై నెలకొని ఉంది. హిందువులు వైష్ణవ దేవినే మాతా రాణి అని, వైష్ణవి అని కూడా సంభోదిస్తారు. వైష్ణోదేవి యాత్ర చాలామంది చేసి ఉంటారు కానీ అందరికీ అమ్మవారి చరిత్ర గురించి తెలిసి ఉండకపోవచ్చు. ఈ కథనంలో వైష్ణో దేవి ఆలయంలో కొలువైన అమ్మవారి చరిత్ర గురించిన తెలుసుకుందాం.

**ముగ్గురమ్మలు మూర్తీభవించిన దేవిగా!**

తనను దర్శించిన భక్తులకు ధర్మార్థ కామ మోక్షాలు ప్రసాదించే జగజ్జననిగా వైష్ణో దేవి మాత పూజలందుకుంటోంది. ఈ చల్లని తల్లి దర్శనార్థం భక్తులు ఎక్కడెక్కడి నుంచో సంవత్సరం పొడుగునా అశేష సంఖ్యలో తరలి రావడం ఈ తల్లి మహిమకి నిదర్శనం. ఆ దేవిని దర్శించినవరెవరూ రిక్త హస్తాలతో వెను తిరగరని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

**వైష్ణోదేవి ఆలయం ఎక్కడుంది?**

వైష్ణోదేవి ఆలయం జమ్ము కశ్మీర్?లోని కాట్రా అనే ప్రదేశంలో పర్వత శిఖరాల్లో సముద్రమట్టానికి 5200 అడుగుల ఎత్తులో వెలసి ఉంది. త్రికూట పర్వత గుహలో వెలసిన వైష్ణోదేవి తన భక్తుల కోర్కెలు తీర్చే చల్లని తల్లి. అత్యంత పురాతనమైన ఈ ఆలయం ఏ యుగానికి చెందినదో ఆధారాలు లేవు. శాస్త్రవేత్తలు తమ పరిశోధనలో ఈ ఆలయం వున్న గుహ ఒక మిలియన్ సంవత్సరాల ప్రాచీనమైనదని కనుగొన్నారు.

**ఉత్తరాది వారి కొంగు బంగారమై విలసిల్లే ఈ దేవి**

వైష్ణోదేవి ప్రాశస్త్యం దక్షిణాదిలో అంత ఎక్కువగా కనబడదు. అందుకే అక్కడివారు ఈ దేవిని లక్ష్మీ స్వరూపమని కొందరు, పార్వతీ స్వరూపమని కొందరు చెబుతారు. నిజానికి మహాలక్ష్మి, మహాకాళీ, మహా సరస్వతి ఈ ముగ్గురి తేజోమయ స్వరూపమే ఈ తల్లి.

**వైష్ణోదేవి పవిత్ర గాథ**

పూర్వం జగన్మాత తాను అసుర సంహారంలో నిమగ్నమై ఉన్న సమయంలో భూలోకంలో ధర్మాన్ని రక్షించి, ప్రజలని కాపాడేందుకు మహాలక్ష్మి, మహాకాళి, మహా సరస్వతుల తేజస్సుతో ఒక శక్తిని ఆవిర్భవింప చేసింది. సంకల్పమాత్రం చేత అక్కడ అందమైన యువతి ప్రత్యక్షమైంది. వారు ఆ యువతిని భూలోకంలో ధర్మ సంరక్షణార్థం రత్నాకర సాగర్ అనే ఆయనకి పుత్రికగా విష్ణు అంశతో జన్మించి ధర్మ హిత కార్యాలు చేయమని, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత శ్రీ మహా విష్ణువు లో ఐక్యం చెందుతావని చెబుతారు. ఆ మహాశక్తుల ఆదేశానుసారం రత్మాకరసాగర్ ఇంట జన్మించిన ఆ బాలిక వైష్ణవిగా పెరగసాగింది.

**చిరుప్రాయంలోనే తపస్సు**

వైష్ణవి చిన్నతనం నుంచి జ్ఞాన సముపార్జనలో లీనమైంది. తపస్సుతో తన జీవన ధ్యేయం సాధ్యమని తలచి అడవుల్లోకి వెళ్లి తపస్సు చేయసాగింది. అదే సమయంలో 14 సంవత్సరాలు అరణ్యవాసంలో వున్న శ్రీరామచంద్రుడు అక్కడికి వచ్చాడు. వైష్ణవి శ్రీరామచంద్రుణ్ణి ఆ శ్రీమహావిష్ణువుగా గుర్తించి, తనని ఆయనలో లీనం చేసుకోమని కోరింది. శ్రీరామచంద్రుడు దానికి తగిన సమయం కాదని, తన అరణ్యవాసం తర్వాత తిరిగి వైష్ణవి దగ్గరకు వస్తానని , ఆ సమయంలో ఆమె తనని గుర్తిస్తే తప్పక తనలో ఐక్యం చేసుకుంటానని తెలిపాడు.

**శ్రీరాముని గుర్తించని వైష్ణవి**

ఆ ప్రకారమే శ్రీరామచంద్రుడు అరణ్యవాసం, రావణవధానంతరం అయోధ్యకు తిరిగి వెళ్తూ ఆమె దగ్గరకు ఒక వృద్ధుడి రూపంలో వచ్చాడు. కానీ ఆ సమయంలో వైష్ణవి ఆయనని గుర్తించలేకపోతుంది. అందుకని భగవంతునిలో ఐక్యమయ్యే ఆవిడ కోరిక తీరలేదు. అప్పుడు బాధపడుతున్న వైష్ణవిని శ్రీరామచంద్రుడు ఓదార్చి, ఆమె తనలో ఐక్యమవటానికి తగిన సమయమింకా రాలేదని, కలియుగంలో తాను కల్కి అవతారం ధరిస్తానని, అప్పుడు ఆమె కోరిక నెరవేరుతుందని ధైర్యం చెప్పాడు. త్రికూట పర్వత సానువుల్లో ఆశ్రమం నెలకొల్పుకుని తపస్సు కొనసాగిస్తూ, ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలు అవరోహించమని, ప్రజల మనోభీష్టాలు నెరవేర్చి, ప్రజల కష్టాలు తీర్చమని ఆదేశించాడు. శ్రీరామచంద్రుని ఆజ్ఞానుసారం వైష్ణవి త్రికూట పర్వతసానువుల్లో ఆశ్రమాన్ని నెలకొల్పుకుని తన తపస్సు కొనసాగించింది. అనతికాలంలోనే ఆవిడ శక్తిని గ్రహించిన ప్రజలు అమ్మవారి దర్శనం కోసంఆవిడ కోరిక తీరలేదు. అప్పుడు బాధపడుతున్న వైష్ణవిని శ్రీరామచంద్రుడు ఓదార్చి, ఆమె తనలో ఐక్యమవటానికి తగిన సమయమింకా రాలేదని, కలియుగంలో తాను కల్కి అవతారం ధరిస్తానని, అప్పుడు ఆమె కోరిక నెరవేరుతుందని ధైర్యం చెప్పాడు. త్రికూట పర్వత సానువుల్లో ఆశ్రమం నెలకొల్పుకుని తపస్సు కొనసాగిస్తూ, ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలు అవరోహించమని, ప్రజల మనోభీష్టాలు నెరవేర్చి, ప్రజల కష్టాలు తీర్చమని ఆదేశించాడు. శ్రీరామచంద్రుని ఆజ్ఞానుసారం వైష్ణవి త్రికూట త్రికూట పర్వతానికి రావడం మొదలు పెట్టారు.

**భైరవ నాథుని ఆగడాలు**

కొంతకాలం తర్వాత గోరఖ్ నాథ్ అనే తాంత్రికుడు వైష్ణవి గురించి, ఆమె దీక్ష గురించి తెలుసుకుని, శ్రీరామచంద్రుడు ఆదేశించిన ప్రకారం ఆమె ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలను అధిరోహించిందో లేదో తెలుసుకోవాలనే కుతూహలంతో, వివరాలు తెలుసుకోవడానికి అత్యంత సమర్థుడైన తన శిష్యుడు భైరవనాథుణ్ణి పంపాడు. భైరవ నాథుడు చాటుగా వైష్ణవిని గమనించాడు. తపస్విని అయినా వైష్ణవి ఎల్లప్పుడు ధనుర్బాణాలు ధరించి వుండటం, ఆవిడకి రక్షగా లంగూర్, ఒక భయంకర సింహం వుండటం గమనించాడు. భైరవ నాథుడు వైష్ణవి అందానికి ముగ్ధుడై తనని వివాహం చేసుకోమని ఆమెని వేదించసాగాడు.

**భైరవ సంహారం**

ఒకానొక సమయంలో భైరవుడు వైష్ణవిపట్ల అమర్యాదగా ప్రవర్తించాడు. అయితే ఈ వివాదం పెద్దది చేసి భైరవుని శిక్షించటం ఇష్టంలేని వైష్ణవి తన తపస్సును కొనసాగించటానికి వాయురూపంలో పర్వతాల్లోకి వెళ్తుంది. కానీ భైరవుడు ఆమెని వదలకుండా వెంటాడుతాడు. ఆ సమయంలో త్రికూట పర్వతంలోని ఈ పవిత్ర గుహ బయట దగ్గర తనను వెంటాడుతున్న భైరవుడి తలని ఒక్క వేటుతో నరుకుతుంది. తెగిన భైరవుడి తల కొంచెం దూరంలో ఒక పర్వత శిఖరం మీద పడింది. అప్పుడు తన తప్పుతెలుసుకున్న భైరవుడు వైష్ణవీదేవిని క్షమించమని ప్రార్థిస్తాడు. మాత దయతలచి తన భక్తులంతా తన దర్శనం తర్వాత భైరవుణ్ణి దర్శిస్తారని, అప్పుడే వారి యాత్ర సంపూర్ణమవుతుందని వరమిస్తుంది.

**ముగ్గురమ్మల స్వరూపం**

తదనంతరం వైష్ణవి తన ధ్యేయం నెరవేర్చుకోవడానికి, శ్రీ మహావిష్ణువు లో లీనమయ్యే అర్హత సంపాదించుకోవడానికి, త్రికూట పర్వతం పైన గుహలో లక్ష్మి, సరస్వతి, పార్వతి స్వరూపాలైన 3 తలలతో 5.5 అడుగుల ఎత్తయిన రాతి రూపం ధరించింది. వైష్ణోదేవి గుహాలయం లో మనకి కనిపించే మూడు రాతి రూపాలను స్థానిక ప్రజలు పిండి అంటారు. వాటినే మహాకాళీ, వైష్ణో దేవి, మహా సరస్వతి గా అక్కడి పండితులు చెప్పారు ఇదే వైష్ణో దేవి కథ. వైష్ణోదేవి యాత్ర చేయాలనుకునే వారు కాలినడకన, డోలీల్లో, గుర్రాలపై కొండమీదకు చేరుకోవచ్చు. ఎత్తైన కొండల మీద నుంచి కనిపించే అందమైన ప్రకృతి దృశ్యాలు ప్రయాణం బడలికను తెలియనీయదు. యాత్ర మొత్తం భక్తులు 'జై మాతాకీ' అంటూ లయ బద్ధంగా చేసే యాత్రికుల్లో ఎనలేని ఉత్సాహాన్ని కలిగిస్తాయి.

# హరిద్ర గణపతి పూజ ఇలా చేస్తే- శుభ ఫలితాలు, సంతాన సౌభాగ్యం కలగడం తథ్యం!

జ్యోతిష శాస్త్రం ప్రకారం నవగ్రహాల్లో గురు గ్రహాన్ని శుభ గ్రహంగా భావిస్తారు. ఒక్క గురువు అనుకూలంగా ఉంటే చాలు మిగిలిన అన్ని గ్రహాలు వ్యతిరేకంగా ఉన్నప్పటికీ శుభ ఫలితాలు పొందవచ్చు. కానీ గురు గ్రహం అనుకూలత లేకుండా మిగిలిన ఎన్ని గ్రహాలు అనుకూలంగా ఉన్నా లాభం లేదు. గురు గ్రహ అనుకూలత కోసం గురువును ఆరాధించడంతో పాటు కొన్ని ప్రత్యేక పరిహారాలు పాటించడం వల్ల శుభ ఫలితాలు పొందవచ్చునని జ్యోతిష శాస్త్ర పండితులు చెబుతున్నారు. ఆ పరిహారాలేంటో ఈ కథనంలో తెలుసుకుందాం.

**హరిద్ర గణపతి**

పసుపు రంగు గురు గ్రహానికి ప్రతీక. హరిద్ర అంటే పసుపు అని అర్థం. హరిద్ర గణపతి అంటే పసుపు కొమ్ము గణపతి అని అర్థం. స్వచ్ఛమైన పసుపు కొమ్ము మీద గణపతి ఆకారాన్ని చెక్కి, ఆ గణపతిని పూజించిన గురు గ్రహ అనుగ్రహం కలుగుతాయి. జాతక చక్రంలో గురువు అనుకూలంగా లేని వారు పసుపు కొమ్ము గణపతిని పూజిస్తే వ్యతిరేక ఫలితాల నుంచి విముక్తి కలుగుతుంది.

**హరిద్ర గణపతి పూజ ఎలా చేయాలి?**

పూజామందిరంలో ఎరుపు లేదా పసుపు రంగు వస్త్రం పరిచి దానిపై పసుపుకొమ్ము గణపతిని ప్రతిష్ఠించాలి. పసుపు కొమ్ము గణపతికి దూపదీప నైవేద్యాలు సమర్పించి మనసులో ఉన్న కోరికను చెప్పుకోవాలి. "ఓం హరిద్ర గణపతాయనమః" అనే మంత్రాన్ని ప్రతిరోజు 108 సార్లు జపించాలి. గురు గ్రహ కారకత్వాల్లో సంతాన కారకత్వం ప్రధానమైనది. సంతాన సమస్యలు ఉన్నవారు పసుపు కొమ్ము గణపతిని పూజించడం మంచిది. ఈ పసుపు గణపతిని పూజించడం వెనుక ఒక కథ ఉంది.

**పసుపు కొమ్ము ఇలా పుట్టింది!**

త్రిపురాసురులనే ముగ్గురు రాక్షసుల లోకకంటకులై ప్రజలను పీడిస్తుండేవారు. చివరకు శివుని చేతిలో వారు ఓడిపోయిన, వారు ముగ్గురు ఏకకాలంలో మరణించేలా వరం ఇవ్వాలని శివుని కోరుకుంటారు. వారి కోరిక ప్రకారం వారిని ఒకే కాలంలో సంహరించే ప్రయత్నంలో నందీశ్వరుడు త్రి శృంగములు కలిగినవాడు కావున ముగ్గురిని తన శృంగముల్లో ఒకే కాలమందు పైకెత్తగా శివుడు తన త్రిశూలంతో వారి ముగ్గురిని ఏక కాలంలో సంహరిస్తాడు. ఈ సందర్భంగా జరిగిన ఒక చిన్న అపశ్రుతి వల్ల నంది మధ్య శృంగం త్రిశూల ఉధృతికి నేల రాలింది. పరమేశ్వరుని వరం వల్ల నేలరాలిన ఆ 'పశువు కొమ్ము', పసుపు కొమ్ముగా మారి తొలి పూజలందుకొనే విఘ్నేశ్వరుని మూర్తి రూపంగా హరిద్ర మూర్తిగా పూజలందుకుంటోంది.



అందుకే మనం ఏ పూజ చేసినా, ఏ వ్రతం చేసినా, ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా ఆరంభంలో పసుపు గణపతిని చేసి పూజించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం.

శుభానికి ప్రతీక పసుపు కొమ్ము గణపతి

గురుగ్రహం పసుపు వర్ణానికి అధిపతి. పసుపు కొమ్ము గణపతి శుభానికి ప్రతీక కావడం వల్ల మనం ఆరంభించే అర్చనాది కార్యక్రమాలు, ఆధ్యాత్మిక క్రతువులు శుభారంభాన్ని, మోక్ష కారకాన్ని కలుగజేస్తాయి. జ్యోతిష శాస్త్రంలో గురువు జ్ఞాన కారకుడు, సంతాన కారకుడు, గృహ సౌఖ్యం, ఆచారాలు మొదలైన వాటికి సంబంధించిన ఇబ్బందులు ఉన్నవారు పసుపు కొమ్ము గణపతిని పూజించడం మంచిది.

గురువు అంటే?

గురువు అంటే అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించేవాడని పురాణాలు చెబుతున్నాయి. జీవితంలో ఎదగడానికి, నిర్దేశించుకున్న ఆశయాలను నెరవేర్చుకోవడానికి అవసరమైన మార్గాన్ని సూచించి, ఆ దిశగా నడిపించేది గురువే. అలాంటి గురువు అనుగ్రహం కోసం దేవతల గురువైన 'బృహస్పతి'ని ప్రార్థిస్తుంటాం.

**వ్యాధుల నుంచి రక్షించే గురు గ్రహం**

గురు గ్రహం ఒక రాశి నుంచి బయలుదేరి తిరిగి అదే రాశికి చేరుకోవడానికి 'పుష్కర కాలం' పడుతుంది. మేధోపరమైన ఉన్నత లక్షణాలను ప్రసాదించే గురువు, కొన్ని రకాల వ్యాధుల బారిన పడటానికి కారకుడు అవుతుంటాడు. జాతకంలో గురువు స్థానం సరిగ్గా లేనప్పుడు కాలేయ సంబంధమైన వ్యాధులు సంక్రమిస్తుంటాయి. ఇక పైకి తెలియకుండా లోలోపల విస్తరించే షుగర్, కేన్సర్ వంటి వ్యాధులు కూడా గురువు అనుగ్రహం లేకపోవడం వల్లనే కలుగుతాయి. ఇలాంటి వారు పసుపుకొమ్ము గణపతిని పూజించడం వల్ల దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**ఈ గురువులు పూజనీయులు**

జాతకరీత్యా గురు గ్రహం అనుకూలంగా లేనప్పుడు కలిగే దుష్ఫలితాల బారి నుంచి ఉపశమనం కోసం దత్తాత్రేయ స్వామి, రాఘవేంద్ర స్వామి, శిరిడీ సాయిబాబా, రామకృష్ణ పరమహంస వంటి గురువులను పూజించడం వల్ల బృహస్పతి అనుగ్రహాన్ని పరిపూర్ణంగా పొందవచ్చు.

**శివస్వరూపం**

సాక్షాత్తు పరమేశ్వరుని స్వరూపంగా భావించే దక్షిణామూర్తిని స్మరించడం వల్ల గురుగ్రహాన్ని శాంతింపజేసి, వ్యతిరేక ఫలితాల నుంచి బయట పడవచ్చు. శనగలు గురు సంబంధమైన ధాన్యంగా చెబుతారు. కనుక, వాటిని దానం చేయడం వల్ల కొంత ఉపశమనం లభిస్తుంది.

గురుసేవ పరమార్థం

గురుచరిత్ర పారాయణ చేయడం, గురు ధ్యానం, గురు స్మరణ, గురుసేవ మాత్రమే గురుగ్రహ అనుగ్రహానికి కారణమవుతాయి.

**హరిద్ర గణపతి పూజాఫలం**

సంతాన సమస్యలు ఉన్నవారు పసుపు కొమ్ము గణపతిని పూజించాలి. హరిద్ర గణపతిని పూజ గదిలో పెట్టుకుని పూజిస్తే ఇంటికి, ఇంట్లో ఉన్న వారికి అన్ని ఆటంకాలు తొలగుతాయి. అన్ని విధాల ధన, కనక, వస్తు, వాహనాలు వృద్ధి చెందుతాయి. ముఖ్యంగా గురువారం రోజు హరిద్ర గణపతిని పూజించడం వల్ల సకల శు భాలు చేకూరుతాయని శాస్త్ర వచనం.

శుభం భూయాత్!

**ముఖ్య గమనిక :** పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# యెజ్డి రోడ్‌స్టర్‌లో స్పెషల్ ఎడిషన్- టీజర్ చూశారా

ద్విచక్ర వాహన తయారీ సంస్థ క్లాసిక్ లెజెండ్స్ మాతృ సంస్థ అయిన యెజ్డి మోటార్‌సైకిల్ తన "రోడ్‌స్టర్ యెజ్డి రోడ్‌స్టర్?"లో కొత్త ప్రత్యేక ఎడిషన్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. కంపెనీ ఈ బైక్‌ను మార్చి 3, 2026న విడుదల చేయబోతోంది. యెజ్డి మోటార్‌సైకిల్ సోషల్ మీడియా హ్యాండిల్ ద్వారా కంపెనీ కొత్త క్రిప్టిక్ టీజర్ చిత్రాన్ని షేర్ చేసింది. ఈ అప్?కమింగ్ బైక్ గురించి ఎటువంటి కచ్చితమైన వివరాలను వెల్లడించనప్పటికీ, దీని క్యాప్షన్?లో రోడ్‌స్టర్ అనే హ్యాష్‌ట్యాగ్ ఉంది. కంపెనీ ఈ ప్రత్యేక ఎడిషన్‌ను నియో-రెట్రో మోటార్‌సైకిల్ ఆధారంగా తీసుకొస్తుందని తెలుస్తోందిఇంకా ఈ టీజర్ ఇమేజ్‌లో నల్లటి ఫుల్-ఫేస్ హెల్మెట్ ధరించిన రైడర్, దాని వైజర్‌పై ఎర్రటి చంద్రబింబాన్ని చూడొచ్చు. అయితే కంపెనీ ఇమేజ్‌లో "ఘ్ఘ్రబం అంత్' ఖ , ఠ్'ం ఖ ంఅస్త్రఅ" అని పేర్కొంది. ఇంకా ఈ యెజ్డి రోడ్‌స్టర్ స్పెషల్ ఎడిషన్ టీజర్?లోని క్యాప్షన్?లను గమనిస్తే "" అనే హ్యాష్‌ట్యాగ్ కూడా ఉంది. దీన్నిబట్టి యెజ్డి రోడ్‌స్టర్ ' ప్రత్యేక కాస్మెటిక్ డీటెయిలింగ్, యునిక్ పెయింట్ జాబ్‌ను కలిగి ఉంటుందని భావిస్తున్నారు, ఇది ప్రామాణిక మోడల్ నుంచి భిన్నంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ ప్రత్యేక ఎడిషన్ మోటార్‌సైకిల్‌లో ఆప్షనల్ యాక్సెసరీలను స్టాండర్డ్‌గా అందించవచ్చు, అయితే కంపెనీ దీనిపై పూర్తి వివరాలు ఇంకా నిర్ధారించలేదు. 2025 యెజ్డి రోడ్‌స్టర్ డిజైన్: యెజ్డి రోడ్‌స్టర్‌లో లేటెస్ట్ వెర్షన్?ను ఇటీవలే ఆగస్టు 2025లో ప్రారంభించారు. ఇందులో కాస్మెటిక్ మార్పులు, మెకానికల్ అప్‌గ్రేడ్‌లు ఉన్నాయి. దీనిలో కొత్త రగ్డ్ రియర్ ఫెండర్, మెరుగైన ఎర్గోనామిక్స్ కోసం అప్డేటెడ్ హ్యాండి





ల్‌బార్లు, హెడ్‌ల్యాంప్‌లు టెయిల్‌లైట్‌లతో సహా కొత్త లైటింగ్ ఎలిమెంట్స్, అలాగే కొత్త ఇండికేటర్లు ఉన్నాయి. ఈ బైక్ క్రోమ్ బెజెల్‌తో కూడిన ఫుల్లీ డిజిటల్ సింగిల్-పాడ్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌ను కలిగి ఉంది. హ్యాండిల్‌బార్‌లలో ఖూదీ టైప్-ూ, టైప్-జ ఛార్జింగ్ పోర్ట్‌లు ఉన్నాయి. ఈ మోటార్‌సైకిల్?లో డ్యూయల్-ఛానల్ ూాదీూతో డిస్క్ బ్రేక్‌లు, ట్యూబ్‌లెస్ టైర్‌లతో అల్లాయ్ వీల్స్ అందించారు. 2025 యెజ్డి రోడ్‌స్టర్ ఇంజిన్: 2025 మోడల్‌లో అతిపెద్ద మార్పు కొత్త ఆల్ఫా2 334 ఛఛ సింగిల్-సిలిండర్, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్. ఈ ఇంజిన్ 29 ఎప్త్రజూ, 29.8 చీఎ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. మెరుగైన శుద్ధీకరణ, పనితీరు కోసం కంపెనీ ఈ ఇంజిన్‌ను అప్‌గ్రేడ్ చేసింది. హార్డ్‌వేర్ విషయానికొస్తే, ఇది ముందు భాగంలో టెలిస్కోపిక్ ఫోర్కుల ద్వారా సస్పెండ్ చేసిన డబుల్-క్రెడిల్ ఫ్రేమ్‌ను, వెనుక భాగంలో ప్రీలోడ్-అడ్జస్టబుల్ ట్విన్ షాక్ అబ్జార్బర్‌లను కలిగి ఉంది.

# "షుగర్, బీపీ" కంట్రోల్లో ఉండాలా? - నిపుణులు ఏం చెప్తున్నారంటే!

సంపూర్ణ ఆరోగ్యం సొంతమవ్వాలంటే ఆహారంతో పాటు వ్యాయామమూ అవసరమే. శారీరక శ్రమ దీర్ఘకాలిక వ్యాధులను దూరంగా ఉంచడంలో సహాయపడుతుంది. కొన్ని సాధారణ వ్యాయామాలు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రణలో ఉంచడానికి, రక్త ప్రసరణను మెరుగుపరచడానికి, గుండెను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. ఈ క్రమంలో ఆరోగ్యంగా ఉండటానికి చాలామంది ఒకే రకమైన వ్యాయామంపై దృష్టి పెట్టితే సరిపోతుందని భావిస్తారు. కానీ, ఏరోబిక్, స్ట్రెంత్, బ్యాలెన్స్ శిక్షణ కలయిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!బ్రిస్క్ వాకింగ్ : చాలామంది నడక వల్ల కలిగే ప్రయోజనాలను తక్కువగా అంచనా వేస్తారు. కానీ, రోజుకు కనీసం 30 నిమిషాల పాటు వేగంగా నడవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. ఇలా నడిస్తే బీపీ అదుపులో ఉండటంతో పాటు చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోతుందని చెబుతున్నారు. అలాగే, ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తుందట. రోజు గంటసేపు నడవడం వల్ల డయాబెటిస్ వచ్చే ప్రమాదం తగ్గడమే కాకుండా, శరీరంలోని బెల్లీ ఫ్యాట్ తగ్గించుకోవడానికి కూడా సహాయపడుతుంది. ఈ క్రమంలో భోజనం చేసిన తర్వాత 10 నిమిషాలు పాటు నడవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉండటానికి తోడ్పడుతుంది. ఇది హృదయ స్పందన రేటును పెంచుతుందని, రక్త సరఫరాను మెరుగుపరుస్తుందని, రక్తపోటును తగ్గిస్తుందని పేర్కొంది. మీకు నిత్యం 'అజీర్తిగా' అనిపిస్తోందా? - అయితే మీలో 'ఆ సమస్య' ఉండొచ్చట!స్ట్రెంత్ ట్రైనింగ్ : చాలామంది స్ట్రెంత్ ట్రైనింగ్ అంటే కేవలం కండరాలను, బలాన్ని పెంచుకోవడానికి బరువులు ఎత్తడం మాత్రమే అనిపిస్తుంది. కానీ, ఇది రక్తప్రవాహంలో చేరే గ్లూకోజ్?ను శరీరం సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. తద్వారా రక్తంలో అధిక చక్కెర స్థాయిలు వల్ల



గుండెపై పడే ఒత్తిడి తగ్గుతుందని వివరిస్తున్నారు. ఈ క్రమంలో టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారిలో క్రమం తప్పకుండా చేసే స్ట్రెంత్ ట్రైనింగ్ వల్ల ూా1జ స్థాయిలు మెరుగుపడతాయని, చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది బరువు తగ్గడానికి కూడా ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుంది. యోగా : యోగ వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది తక్కువ తీవ్రత కలిగిన శారీరక కదలికలు, ధ్యానం, శ్వాస నియంత్రణను సమన్వయం చేస్తుంది. తద్వారా మనసుకి, శరీరానికి మధ్య అనుసంధానాన్ని మెరుగుపరుస్తుంది. క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ముఖ్యంగా, బీపీ మందులు వాడే వారికి ఇది ఎంతో సహాయపడుతుంది. హై-ఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్ : ఇందులో కొద్దిసేపు అత్యంత తీవ్రమైన వ్యాయామాలు, ఆ తర్వాత ఎక్కువసేపు తక్కువ తీవ్రత కలిగిన ఎక్సర్?సైజ్?లను మార్చి మార్చి చేస్తారు. ఇలా చేయడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం 40 శాతం తగ్గుతుందని చెబుతారు. ఈ క్రమంలో మధుమేహం ఉన్నవారిలో ఈ రకమైన శిక్షణ వల్ల మంచి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. ఇది గుండె ఆరోగ్యానికి కూడా గణనీయమైన ప్రయోజనాలను చేకూరుస్తుందని చెబుతున్నారు. అలాగే, రక్తనాళాల పనితీరును మెరుగుపరుస్తుంది. వచ్చే ప్రమాదం చాలా తక్కువగా ఉంటుంది. నీటి వ్యాయామాలు : నీటిలో చేసే వ్యాయామాలు కేవలం వినోదం లేదా విశ్రాంతి కోసం మాత్రమే కాదు. అవి మొత్తం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు. ఎలాగంటే, 45 నిమిషాల పాటు ఈత కొట్టడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయి, రక్తపోటును తగ్గించుకోవచ్చు. మధుమేహం ఉన్నవారికి లేదా మధుమేహం వచ్చే ప్రమాదం ఉన్నవారికి, ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరుస్తుందని, కేలరీలను కరిగిస్తుందని, ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుందని పేర్కొంది.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# మ్యాక్స్‌వెల్ రికార్డ్ బ్రేక్ చేసిన వైభవ్



రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్‌లో రికార్డుల మీద రికార్డులను తన ఖాతాలో వేసుకుంటున్నాడు. తాజాగా లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌లో 8 పరుగులకే పెవిలియన్ చేరినప్పటికీ వైభవ్ తన పేరిట పలు రికార్డులు లిఖించుకున్నాడు. అతడితోపాటు జట్టు స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ కూడా ఓ అరుదైన ఘనత అందుకున్నాడు.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్‌కు ఘనమైన ఆరంభం దక్కలేదు. జైస్వాల్ వేగంగా ఆడినా, లీగ్‌లో తొలిసారి వైభవ్ ఇబ్బంది పడ్డాడు. 11 బంతులు ఎదుర్కొని కేవలం 8 పరుగులే చేశాడు. అతడిని మెహ్సిన్ ఖాన్ పెవిలియన్‌కు చేర్చాడు. అయితే 2 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్దే వైభవ్ సూపర్ రికార్డు సాధించాడు. గతేడాది ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన ఈ చిచ్చరపిడుగు 500 పరుగుల మైలురాయి అందుకున్నాడు. అతడు కేవలం 237 బంతుల్లోనే ఈ ఫీట్ సాధించాడు. దీంతో ఐపీఎల్ చరిత్రలో అత్యంత తక్కువ బంతుల్లో ఈ మైల్‌స్టోన్ సాధించిన బ్యాటర్‌గా అరుదైన ఘతన సాధించాడు. ఈ క్రమంలోనే స్టార్ బ్యాటర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ రికార్డ్‌ను వైభవ్ బద్దలుకొట్టాడు. 500 పరుగులు పూర్తి చేసేందుకు మ్యాక్స్‌వెల్ 260 బంతులు తీసుకున్నాడు. ఈ మ్యాచ్ ఆడిన నాటికి వైభవ్ వయసు 15ఏళ్ల 26 రోజులు. ఈ నేపథ్యంలో ఐపీఎల్‌లో 500 రన్స్ పూర్తి చేసుకున్న అత్యంత పిన్న వయస్కుడిగానూ వైభవ్ రికార్డు కొట్టాడు. స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ ఈ మ్యాచ్‌లో మూడు వికెట్లు పడగొట్టాడు. ఎయిడెన్ మార్క్రమ్ సహా, మయంక్ యాదవ్, మోహ్సిన్ ఖాన్‌ను పెవిలియన్‌కు చేర్చాడు. మొత్తం నాలుగు ఓవర్ల కోటాలో ఒక మెయిడెన్ సహా 20 రన్స్ ఇచ్చి 3 వికెట్లు దక్కించుకున్నాడు. ఈ క్రమంలోనే రాజస్థాన్ రాయల్స్ తరఫున ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా నిలిచాడు. ఇదివరకు యుజ్వేంద్ర చాహల్ (66 వికెట్లు) పేరిట ఈ రికార్డు ఉంది. తాజాగా ఆర్చర్ ఆ రికార్డ్‌ను అధిగమించాడు.

# 2028 ఒలింపిక్స్‌లో అధికారికంగా క్రికెట్

ప్రపంచంలో రెండో అత్యంత ప్రజాదరణ పొందిన క్రీడ అయినప్పటికీ, ఒలింపిక్ వేదికపై కనిపించి దశాబ్దాలు దాటిపోయింది. చివరిసారిగా 1900 పారిస్ ఒలింపిక్స్‌లో క్రికెట్ మ్యాచ్‌లు జరిగాయి. సరిగా 128 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్ క్రీడల్లో మళ్లీ మెరవబోతోంది. 2023 అక్టోబర్‌లో ముంబైలో జరిగిన అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. లాస్ ఏంజిల్స్ 2028 నిర్వాహకులు క్రికెట్ పోటీల కోసం దక్షిణ కాలిఫోర్నియాలోని పామోనాలో ఉన్న ఫెయిర్ గ్రౌండ్స్‌ను వేదికగా ఎంపిక చేశారు. ఈ చారిత్రక మైదానంలో బుధవారం నాడు స్టేడియం నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది. ఈ స్టేడియం సుమారు పదివేల కంటే ఎక్కువ మంది ప్రేక్షకులు కూర్చునే సామర్థ్యంతో నిర్మించబోతున్నారు. అంతర్జాతీయ ప్రామాణాలతో కూడిన ఈ ప్రీమియర్ క్రికెట్ స్టేడియం పురుషుల, మహిళల పోటీలకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ నిర్మాణ పనుల ప్రారంభాన్ని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఒక మైలురాయిగా అభివర్ణించింది. ఒలింపిక్ చరిత్రలో తొలిసారిగా ఒక క్రీడ మ్యాచ్ సమయాలను భారతీయ ప్రామాణిక సమయానికి అనుగుణంగా రూపొందించడం విశేషం. భారత ఉపఖండంలోని వంద కోట్లకు పైగా ఉన్న క్రికెట్ అభిమానులను ఆకర్షించేందుకు నిర్వాహకులు ఈ నిర్ణయం తీసుకున్నారు. లాస్ ఏంజిల్స్ స్థానిక కాలమానం ప్రకారం మ్యాచ్‌లు ఉదయం 9 గంటలకు, సాయంత్రం ఆరున్నర గంటలకు ప్రారంభమవుతాయి. ఇది భారత కాలమాన ప్రకారం



వరుసగా రాత్రి 9.30 గంటలకు, ఉదయం 7 గంటలకు అవుతుంది. ఈ సమయాలు భారత టీవీ ప్రేక్షకులకు, డిజిటల్ వీక్షకులకు అత్యంత అనుకూలమైనవి. సాధారణంగా ఒలింపిక్స్ క్రీడల్లో కాంస్య పతక పోరు ముగిసిన తర్వాతే స్వర్ణ పతక పోరు జరుగుతుంది. కానీ క్రికెట్ విషయంలో ఈ సంప్రదాయాన్ని పక్కన పెట్టి, స్వర్ణ పతక మ్యాచ్‌ను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య నిర్వహించాలని నిర్ణయించారు. ఇది భారత్ ప్రైమ్‌కు సరిగా సరిపోతుంది. భారత జట్టు ఫైనల్‌కు చేరుకుంటుందని నమ్మకంతోనే వీక్షకుల సంఖ్యను పెంచుకోవడానికి నిర్వాహకులు ఈ మార్పులు చేసినట్టు తెలుస్తోంది. ౹ా28 ఒలింపిక్స్‌లో క్రికెట్ అత్యంత వేగవంతమైన టీ 20 ఫార్మాట్‌లో నిర్వహిస్తారు. పురుషుల, మహిళల విభాగాల్లో చెరో ఆరు జట్లు ఈ మెగా ఈవెంట్‌లో పాల్గొంటాయి క్రికెట్ ఒలింపిక్స్‌లో చేర్చడం ద్వారా కొత్త దేశాలకు ఈ క్రీడను విస్తరించవచ్చని ఐసీసీ భావిస్తోంది. ఇప్పటికే ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడల్లో టీ20 ఫార్మాట్ విజయవంతమైంది. ఐసీసీ ఛైర్మన్ జైషా ఈ పరిణామాలపై సంతోషం వ్యక్తం చేశారు. వేదికల ప్రకటన అనేది ఒలింపిక్స్‌లో క్రికెట్ పునరాగమనానికి పడిన తొలి అడుగు అని ఆయన పేర్కొన్నారు. ఐఓసీతో కలిసి క్రికెట్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఒలింపిక్ ఉద్యమంలో భాగం కావడం వల్ల క్రికెట్‌కు వివిధ దేశాల ప్రభుత్వాల నుంచి మరింత నిధులు , మద్దతు లభిస్తుందని ఐసీసీ పేర్కొంది. అమెరికా క్రీడా అభిమానులు హోమ్ రన్‌లు, లాంగ్ బాల్స్‌ను ఇష్టపడతారని, క్రికెట్‌లో ఇవి పుష్కలంగా ఉంటాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఒలింపిక్స్ ద్వారా అమెరికన్లకు క్రికెట్ పట్ల ఆసక్తి పెరుగుతుందని నిర్వాహకులు భావిస్తున్నారు. ౹ా28లో క్రికెట్‌తోపాటు బేస్ బాల్/ సాఫ్ట్ బాల్, ఫ్లాగ్ ఫుట్‌బాల్, లాక్రోస్, స్క్వాష్ వంటి క్రీడలు కూడా కొత్తగా చేరాయి. భారత్ , ఉపఖండం కోసం మీడియా హక్కుల విక్రయం విషయంలో నిర్వాహకులు మూడు రకాల ప్యాకేజీలు సిద్ధం చేశారు. మల్టీప్లాట్‌ఫామ్, టీవీ ఓన్లీ, డిజిటల్ ఓన్లీ. దీని ద్వారా భారీ ఆదాయం సమకూరుతుందని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.

# ధోనీ వల్లే స్టేడియాలు పసుపు మయం

## - చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్



దిగ్గజ క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోనీ వల్లే తాము ఎక్కడికి వెళ్లినా స్టేడియాలు పసుపు మయం అవుతున్నాయని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అన్నాడు. దురదృష్టవశాత్తు ఆయన ఆడటం లేదని, కానీ ఈ క్రేజ్ సృష్టికర్త ధోనీనే అని స్పష్టం చేశాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో వాంఖడే వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో సీఎస్‌కే టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన రుతురాజ్ గైక్వాడ్‌ను ముంబైలో సీఎస్‌కే క్రేజ్ గురించి హోస్ట్ ప్రశ్నించాడు. ధోనీ వల్లే ఈ క్రేజ్ అని గైక్వాడ్ బదులిచ్చాడు. టాస్ గెలిస్తే తాము కూడా బౌలింగ్ ఎంచుకోవాలనుకున్నామని గైక్వాడ్ తెలిపాడు. 'మేం కూడా ముందుగా బౌలింగ్ చేయాలనుకున్నాం. కానీ ఇది 50-50 నిర్ణయమే. పిచ్ బాగుంది. వాంఖడేలో ముందుగా బ్యాటింగ్ చేసినా.. బౌలింగ్ చేసినా మెరుగైన ప్రదర్శన కనబర్చడం ముఖ్యం. కాబట్టి మొదట బ్యాటింగ్ చేసినా సరే అద్భుతమైన ప్రదర్శన ఇవ్వడం కీలకం. మేం మెరుగైన ప్రదర్శనే చేస్తున్నాం. కానీ కీలక సమయాల్లో అవకాశాలను చేజార్చుకుంటున్నాం.గత మ్యాచ్‌లో మా బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. బ్యాటింగ్‌లో కూడా మంచి ఆరంభం లభించింది.

# ఈ అవార్డు గుజరాత్ మంత్రికి అంకితమిస్తున్నా- రవీంద్ర జడేజా



లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన లో స్కోరింగ్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ భళా అనిపించింది. బ్యాటుతో తడబడ్డా బంతితో రాణించిన రాజస్థాన్ 40 పరుగుల తేడాతో విజయం సాధించింది. సీనియర్ ప్లేయర్ రవీంద్ర జడేజా ఆల్‌రౌండ్ ప్రదర్శనతో రాణించి జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించాడు. దీంతో అతడికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. అయితే ఈ అవార్డును అతడు 'గుజరాత్ విద్యాశాఖ మంత్రి'కి అంకితం ఇచ్చాడు. మ్యాచ్ అనంతరం అవార్డ్ ప్రజెంటేషన్‌లో జడేజా కీలక వ్యాఖ్యలు చేశాడు. జట్టు విజయంలో కీలకంగా మారినందుకు సంతోషంగా ఉందని చెప్పాడు. 'మ్యాచ్ గెలిపించినందుకు హ్యాపీగా ఉంది. అయితే అవార్డును నేను గుజరాత్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రికి డెడికేట్ చేస్తున్నా. ఎందుకంటే నేను ఇవాళ అద్భుతమైన ప్రదర్శన చేస్తానని ఆమె నిన్ననే నాతో చెప్పింది. ఆమెకు థాంక్స్' అని జడ్డూ పేర్కొన్నాడు. కాగా, ఆ మంత్రి ఎవరో కాదు జడేజా సతీమణి రివాబా జడేజానే!సుదీర్ఘ ఐపీఎల్ కెరీర్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకోవడం జడేజాకు ఇది 17వసారి. అలాగే చెన్నై సూపర్ కింగ్స్ తరఫున కాకుండా ఇతర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ ఈ అవార్డు దక్కించుకోవడం మాత్రం ఇదే తొలిసారి. సీఎస్కేకు కాకుండా జడేజా ఇతర ఆయా జట్ల (రాజస్థాన్, కొచ్చి టస్కర్స్ కేరళ, గుజరాత్ లయన్స్)కు 75 మ్యాచ్‌ల్లో ప్రాతినిధ్యం వహించాడు. ఇక చెన్నై తరఫున 186 మ్యాచ్‌ల్లో బరిలోకి దిగగా అందులో 16 సార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. లఖ్‌నవూతో మ్యాచ్‌లో పిచ్ బ్యాటింగ్‌కు అంతగా సహకరించలేదు. టాపార్డర్ విఫలమైన వేళ జడేజా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. క్రీజులో నిలబడి స్కోర్ బోర్డును నడిపించాడు. 29 బంతులు ఆడిన జడ్డూ 43 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు.




# వాంఖడేలో శతకంతో గర్జించిన శాంసన్ ..

## - ముంబై ముందు భారీ లక్ష్యం..!

వరల్డ్ కప్ హీరో సంజూ శాంసన్ (101 నాటౌట్) ఐపీఎల్‌లో దంచేస్తున్నాడు. వరసగా రెండో సెంచరీతో చెన్నై సూపర్ కింగ్స్‌కు భారీ స్కోరందించాడు. వాంఖడే స్టేడియంలో టాపార్డర్ విఫలమైనా.. పట్టుదలగా ఆడిన శాంసన్ ముంబై బౌలర్లకు చుక్కలు చూపించాడు. స్పిన్నర్ గజన్‌ఫర్(2-25), అశ్వనీ కుమార్(2-37) రెండేసి వికెట్లు తీసినా జోరు తగ్గించని సంజూ డెత్ ఓవర్లలో రెచ్చిపోయాడు. క్రిష్ భగత్ బౌలింగ్‌లో మూడు సిక్సర్లతో శతకం అందుకోవడంతో పాటు చెన్నై స్కోర్ రెండొందలు దాటించాడు.టాస్ ఓడిన చెన్నై సూపర్ కింగ్స్ ఇన్నింగ్స్‌ను దూకుడుగా ఆరంభించింది. హార్దిక్ వేసిన రెండో ఓవర్లో రుతురాజ్ గైక్వాడ్(22) గట్టిగానే అరుసుకున్నాడు. రెండు ఫోర్లు, సిక్సర్‌తో దడ పుట్టించాడు. మరో ఎండ్‌లో సంజూ శాంసన్(101 నాటౌట్ : 54 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లు) సైతం ఉతికేసినా.. ఫామ్ అందుకున్నట్టే కనిపించిన గైక్వాడ్.. గజన్‌ఫర్(2-25) బౌలింగ్‌లో సిక్సర్ కొట్టబోయి తిలక్ వర్మకు దొరికాడు. దాంతో, 32 వద్ద చెన్నై తొలి వికెట్ పడింది. అనంతరం శాంట్నర్ ఓవర్లో వరసగా రెండు ఫోర్లు బాదిన సర్ఫరాజ్ ఖాన్ (15) అనూహ్యంగా నాలుగో బంతికి బౌల్డయ్యాడు. ఆ తర్వాత వచ్చిన శివం దూబే(5)ను గజన్‌ఫర్ బౌల్డ్ చేసి రెండో వికెట్ సాధించాడు.

# మూడో టీ20లోనూ భారత మహిళల జట్టు వరుసగా ఓటమి



సౌతాఫ్రికా పర్యటనలో భారత మహిళల జట్టు వరుసగా మూడో టీ20లోనూ ఓటమిపాలైంది. జొహెన్నస్‌బర్గ్ వేదికగా ఆతిథ్య సౌతాఫ్రికాతో తాజాగా జరిగిన మూడో మ్యాచ్‌లో భారత్ 9 వికెట్ల తేడాతో ఓడిపోయింది. టీమ్ఇండియా నిర్దేశించిన 193 పరుగుల భారీ టార్గెట్‌ను సఫారీ జట్టు కేవలం 1 వికెటే కోల్పోయి 16.3 ఓవర్లలోనే ఛేధించడం విశేషం. కెప్టెన్ లారా వోల్వార్ట్ (115 పరుగులు, 53 బంతుల్లో) సూపర్ సెంచరీతో అదరగొట్టగా, సున్ లస్ (64లి పరుగులు) హాఫ్ సెంచరీతో రాణించింది. దీంతో సౌతాఫ్రికా ఘన విజయం సాధించింది. భారత్ బౌలర్లలో శ్రేయాంక పాటిల్ మాత్రమే వికెట్ తీయగలిగింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 192 పరుగులు చేసింది. ఓపెనర్ షఫాలీ వర్మ (64 పరుగులు), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (66 పరుగులు) హాఫ్ సెంచరీలతో మెరిశారు. స్మృతి మంధాన (37 పరుగులు) ఫర్వాలేదనిపించింది. సౌతాఫ్రికా బౌలర్లలో మ్లాబా 2, నదైన్ డి క్లర్క్ 1 వికెట్ దక్కించుకున్నారు. కాగా, తాజా విజయంతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను సౌతాఫ్రికా 3-0తో దక్కించుకుంది. తొలి రెండు మ్యాచ్‌ల్లోనూ టీమ్ఇండియా ఓడింది. ఇరుజట్ల మధ్య నామమాత్రపు నాలుగో టీ20 మ్యాచ్ ఏప్రిల్ 25న జరగాల్సి ఉంది. వాస్తవానికి ఈ పర్యటనలో భారత్ గత రెండు మ్యాచ్‌ల్లో కంటే ఈసారి బ్యాటింగ్‌లో మెరుగ్గా రాణించింది. సిరీస్ దక్కించుకోవాలంటే కచ్చితంగా నెగ్గాల్సిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లు మంధాన- షఫాలీ మంచి ఆరంభం ఇచ్చారు. వన్‌డౌన్‌లో జెమీమా రోడ్రిగ్స్ (0) విఫలమైనా, కెప్టెన్ హర్మన్ చెలరేగింది. ఓపెనర్లు ఇచ్చిన శుభారంభాన్ని కొనసాగిస్తూ జోరును ప్రదర్శించింది. 173.68 స్ట్రైక్ రేట్‌తో 66 రన్స్ చేసింది. చివర్లో రిచా ఘోష్ (18లి) కూడా బాగా ఆడింది. దీంతో భారత్ భారీ స్కోర్ చేసింది. ఇంతటి స్కోర్ చేయడంతో టీమ్ఇండియా గెలుస్తుందని అనుకున్నారంతా. కానీ సౌతాఫ్రికా ఇన్నింగ్స్ ప్రారంభం అయ్యాక అంచనాలు తారుమారయ్యాయి. ఓపెనర్లు వోల్వార్ట్, లుస్ రెచ్చిపోయారు. ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. ఈ క్రమంలోనే వోల్వార్ట్ సెంచరీ, లుస్ హాఫ్ సెంచరీలు సాధించారు. వీళ్లు విధ్వంసం సృష్టించడంతో చాలా ముందే భారత్ ఓటమి ఖరారైంది. 15.3 ఓవర్ వద్ద ఎట్టకేలకు భారత్ తొలి వికెట్ తీసింది. సెంచరీ సాధించిన వోల్వార్ట్‌ను శ్రేయంక ఔట్ చేసింది. అప్పటికి సౌతాఫ్రికా స్కోర్ 183. ఈ ఏడాది జూన్‌లో ఇంగ్లాండ్ వేదికగా మహిళల టీ20 వరల్డ్‌కప్ జరగనుంది. గతేడాది వన్డే ప్రపంచకప్ నెగ్గిన ఉత్సాహంలో భారత్ ఈ టోర్నీలో అడుగుపెట్టనుంది. టైటిల్ ఫేవరెట్‌గా దిగనున్న టీమ్ఇండియాకు ఆ టోర్నీ ముందు ఇలాంటి సిరీస్ ఆందోళన కలిగిస్తుంది. ఈ పర్యటనలో ఇప్పటిదాకా మూడు మ్యాచ్‌లు ఆడగా, మూడింట్లోనూ భారత్ పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. ఇప్పుడు 193 పరుగుల భారీ లక్ష్యాన్ని సైతం కాపాడుకోలేదు. కనీసం గట్టి పోటీ కూడా ఇవ్వలేదు. దీంతో వరల్డ్‌కప్ ముంగిట ఇలా అయితే ఎలా అంటూ ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు!

శుక్రవారం, ఏప్రిల్ 24, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 12

# రామాయణంలో రావణ, కుబేర యుద్ధం

## భారీ స్థాయిలో చిత్రీకరిస్తున్న దర్శకుడు




బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ దర్శకత్వంలో రణబీర్ కపూర్ హీరోగా రూపుదిద్దుకుంటున్న అత్యంత భారీ బ్జడెట్ చిత్రం 'రామాయణం' గురించి ఒక సంచలన వార్త ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా రామాయణం కథ అనగానే శ్రీరాముడి బాల్యం లేదా జననంతో మొదలవుతుందని మనందరికీ తెలుసు, కానీ ఈ చిత్రంలో దర్శకుడు నితీష్ తివారీ సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో రావణుడిగా నటిస్తున్న కన్నడ సూపర్ స్టార్ యష్ పవర్‌ఫుల్ ఎంట్రీతో, రావణ–కుబేర యుద్ధంతో ప్రారంభం కాబోతుందని తెలుస్తుంది. తన సోదరుడైన కుబేరుడిపై దాడి చేసి, స్వర్ణ లంకను మరియు పుష్పక విమానాన్ని రావణుడు స్వాధీనం చేసుకునే ఘట్టాన్ని అత్యంత భారీ స్థాయిలో వెండితెరపై చూపించబోతున్నట్లు సమాచారం. భారతీయ సినీ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా సుమారు 4,000 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మితమవుతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. ఇందులో రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. ఇటీవల లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ప్రత్యేక స్క్రీనింగ్‌లో ప్రదర్శించిన 20 నిమిషాల ఫుటేజీ చూసిన విశ్లేషకులు, ముఖ్యంగా లంకా నగరం మరియు రావణుడి యుద్ధ సన్నివేశాల్లోని ఘట్టాలు హాలీవుడ్ స్థాయిని మించి ఉన్నాయని ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. రావణుడి శక్తిని, ప్రతాపాన్ని చూపే ఈ విజువల్ స్పెక్టాకిల్ మొదటి భాగం 2026 దీపావళికి, రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది.

------

# ఎమ్మెస్ రాజు దర్శకత్వంలో 'అగధ'... మరో కీలక పాత్ర పరిచయం




ప్రముఖ నిర్మాత, దర్శకుడు ఎమ్మెస్ రాజు డైరెక్షన్ లో పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతోన్న మిస్టికల్ డివైన్ థ్రిల్లర్ 'అగధ'. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి తాజాగా మరో కీలక పాత్రను పరిచయం చేశారు. ఇందులో 'సింహా' అనే ముఖ్య పాత్రలో నటుడు శ్రవణ్ రెడ్డి నటిస్తుండగా, ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది.
ఈ పోస్టర్‌లో శ్రవణ్ రెడ్డి చీకటి నడుమ చేతిలో కాగడా పట్టుకుని ఇంటెన్స్ లుక్‌తో కనిపిస్తున్నారు. అతని చుట్టూ ఉన్న వాతావరణం, చూపుల్లోని తీవ్రత చూస్తుంటే.. రహస్యాన్ని ఛేదించే ప్రమాదకరమైన ప్రయాణంలో ఉన్న వ్యక్తిగా అతని పాత్ర ఉండబోతుందని స్పష్టమవుతోంది. గతంలో ఎమ్మెస్ రాజు తన 'డర్టీ హరి' చిత్రంతో శ్రవణ్ రెడ్డిని తెలుగు తెరకు పరిచయం చేసిన సంగతి తెలిసిందే.
శ్రీ ఆదివరాహ ప్రొడక్షన్స్ పతాకంపై కాశీ విశాలాక్షి బలుసు నిర్మిస్తున్న ఈ చిత్రంలో 'మహాదేవి' పాత్రలో కామాక్షి భాస్కర్ల నటిస్తున్నారు. ఇప్పటికే ఆమె పాత్రకు సంబంధించిన లుక్‌కు మంచి స్పందన వచ్చింది. 85 రోజుల షూటింగ్, భారీ సెట్ వర్క్, 45 నిమిషాల నిడివి గల వీఎఫ్ఎక్స్‌తో 'అగధ' ప్రేక్షకులకు ఒక ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుందని దర్శకుడు ఎమ్మెస్ రాజు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటోంది.

# వరుస ఫ్లాప్‌లతో శ్రీలీల డిసప్పాయింట్



కన్నడ సినిమాలతో కెరీర్ ప్రారంభించి, టాలీవుడ్‌లో తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన శ్రీలీల ప్రస్తుతం తన కెరీర్‌లో కీలక దశను ఎదుర్కొంటోంది. ప్రారంభంలో వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని టాప్ హీరోయిన్ రేసులోకి వచ్చిన ఆమె ఇప్పుడు మాత్రం వరుస ఫలితాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు కనిపిస్తోంది. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన 'పెళ్లి సందడి' సినిమాతో శ్రీలీల టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా? ఆమెకు మాత్రం మంచి గుర్తింపు వచ్చింది. మొదటి సినిమా ఎ÷–లాప్ అయినా కూడా, ఇండస్ట్రీలో ఆమెకు వరుస అవకాశాలు రావడం విశేషం. రవితేజ సరసన నటించిన 'ధమాకా' సినిమా బ్లాక్‌బస్టర్ కావడంతో శ్రీలీల కెరీర్ ఒక్కసారిగా టర్న్ అయింది. ఆ విజయంతో ఆమె టాలీవుడ్‌లో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. వరుసగా అరడజను సినిమాలు ఆమె చేతిలో పడగా, కొన్నింటి ఫలితాలు నిరాశపరిచాయి. గత కొన్ని సంవత్సరాలుగా శ్రీలీల వరుస సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, పెద్ద హిట్ మాత్రం ఆమెకు దక్కలేదు. 'పుష్ప 2'లో చేసిన ప్రత్యేక డాన్స్ నంబర్‌తో ఇతర భాషల ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఆమెకు తమిళ, హిందీ ఇండస్ట్రీల్లో అవకాశాలు కూడా వచ్చాయి. తమిళంలో చేసిన 'పరాశక్తి' సినిమా బాక్సాఫీస్ వద్ద విఫలమైంది. దీంతో అక్కడ ఆమెకు ఆశించిన గుర్తింపు రాలేదు. ఇక హిందీలో అనురాగ్ బసు దర్శకత్వంలో చేస్తున్న సినిమా ఆలస్యం అవుతుండటం కూడా ఆందోళన కలిగిస్తోంది. ఆ ప్రాజెక్ట్ ఎప్పుడు పూర్తవుతుందో స్పష్టత లేకపోవడం గమనార్హం. ఇటీవల వచ్చిన 'ఉస్తాద్ భగత్ సింగ్'లో పవన్ కళ్యాణ్ సరసన నటించినా? సినిమాలో ఆమె పాత్రకు పెద్దగా గుర్తింపు రాలేదు. అదే సమయంలో గత ఏడాది వచ్చిన సినిమాలు కూడా కమర్షియల్‌గా పెద్ద విజయాలను అందుకోలేకపోయాయి. ప్రస్తుతం తెలుగులో పెద్దగా ప్రాజెక్టులు లేకపోవడంతో, శ్రీలీల తన భవిష్యత్తును బాలీవుడ్ సినిమాపైనే ఆధారపెట్టినట్టు కనిపిస్తోంది. ఇదిలా ఉండగా ధనుష్ హీరోగా తెరకెక్కుతున్న ఓ సినిమాలో ఆమెకు అవకాశం వచ్చిందనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. సినీ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ సంవత్సరం శ్రీలీల కెరీర్‌కు అత్యంత కీలకం. కనీసం ఒకటి రెండు హిట్స్ సాధిస్తేనే ఆమె మళ్లీ టాప్ రేసులోకి రావచ్చని అంటున్నారు.

# మెక్సికోలో వారణాసి సీన్స్ ప్రదర్శన



రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం 'వారణాసి'కోసం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీప్రియులు ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఒక వార్తను ఎస్ఎస్ కార్తికేయ పంచుకున్నారు. మెక్సికోలో జరగనున్న ఓ సినీ వేడుకలో ఈ చిత్రంలోని కొన్ని సన్నివేశాలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. మెక్సికో వేదికగా ఏప్రిల్ 24 నుంచి 26 వరకు జరగనున్న కామిక్ కాన్ ఎక్స్‌పీరియన్స్‌లో 'వారణాసి'కి సంబంధించిన ఎక్స్‌క్లూజివ్ కంటెంట్‌ను ప్రదర్శించనున్నారు. ఈ సినిమాకు సంబంధించిన మేకింగ్ వీడియోలు, బిహైండ్ ది సీన్స్‌తో పాటు కొన్ని కీలకమైన సన్నివేశాలతో కూడిన గ్లింప్స్‌ను ప్రేక్షకులకు చూపించనున్నారు. ఈ వేడుకకు కార్తికేయ హాజరు కానుండగా.. రాజమౌళి ప్రత్యేక వీడియో సందేశంతో అక్కడి అభిమానులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో విడుదల కానుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో భారీ షెడ్యూల్ జరుగుతోంది. అంతర్జాతీయస్థాయిలో భారతీయ సినిమా సత్తాను చాటేలా ఈ సినిమాను రాజమౌళి అత్యున్నత సాంకేతిక విలువలతో రూపొందిస్తున్నారు. మహేశ్‌కు జోడీగా ప్రియాంక చోప్రా నటిస్తున్నారు.

# నేను నోరు తెరిస్తే అంతే సంగతులు

## గీతామాధురి యూట్యూబ్ ఇంటర్వ్యూ



తెలుగు సినీ సంగీత ప్రపంచంలో తన స్వరంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ప్రముఖ గాయని గీతా మాధురి మరోసారి వార్తల్లో నిలిచారు. పాటలతోనే కాదు, టీవీ షోలతో, సోషల్ మీడియాలో తన యాక్టివ్‌నెస్‌తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఆమె, తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. గీతామాధురి ఇటీవల ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కొన్ని ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఈ ఇంటర్వ్యూకి సంబంధించిన ప్రోమో విడుదల కాగా, అందులో ఆమె చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ప్రోమోలో గీతామాధురి మాట్లాడుతూ నేను ఎప్పుడో ఒక రోజు కాఫీ షాప్‌కి వెళ్తాను. ఆ రోజే ఏదో ఒక ప్రేమ జంట అక్కడికి వస్తుంది. నేను వెళ్లినప్పుడే ఎవరో ఒకరు దొరుకుతారు. ఇలా చాలా మంది నాకు కనిపించారు' అంటూ నవ్వుతూ చెప్పారు. అయితే ఈ విషయంపై ఆమె చేసిన మరో కామెంట్ సంచలనం సృష్టించింది.నేను చూసిన వాటి గురించి నోరు తెరిస్తే కాపురాలు కూలిపోతాయి అంటూ గీతామాధురి చెప్పడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.గీతామాధురి చెప్పిన ఆ జంటలు ఎవరు? వారు టాలీవుడ్‌కు చెందినవారా? లేక ఆమె వ్యక్తిగత పరిచయాల్లో ఉన్నవారా? అనే విషయంపై నెటిజన్లు చర్చలు మొదలుపెట్టారు. అయితే ఈ అంశంపై పూర్తి వివరాలు తెలుసుకోవాలంటే పూర్తి ఎపిసోడ్ విడుదలయ్యే వరకు వేచి చూడాల్సిందే. ఇక గీతామాధురి కెరీర్ విషయానికి వస్తే? ఒకవైపు కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూ, మరోవైపు పాటలు, టీవీ షోలతో బిజీగా గడుపుతున్నారు. నందు భార్యగా, ఇద్దరు పిల్లల తల్లిగా కుటుంబాన్ని చూసుకుంటూనే తన కెరీర్‌ను బ్యాలెన్స్ చేసుకుంటున్నారు.

---------

# రాకా మూవీలో దీపికదే కీ రోల్



అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'రాకా'. భారీస్థాయిలో రూపొందుతోన్న ఈ సినిమాలో బన్నీకి జోడీగా బాలీవుడ్ నటి దీపికా పదుకొణె నటిస్తున్నారు. ఇటీవల ఆమె రెండోసారి తల్లి కానున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ సినిమాపై రూమర్స్ మొదలయ్యాయి. షూటింగ్ ఆలస్యం అవుతుందని.. దీపిక స్థానంలో మరో నటిని తీసుకోనున్నారని వార్తలు వచ్చాయి. తాజాగా వాటిని 'రాకా' టీమ్ ఖండించింది. సినిమాలో దీపిక పాత్ర నిడివి తగ్గించారనే ప్రచారాన్ని కూడా కొట్టేసింది. సినిమాలో ఆమె పాత్ర కీలకమైనదని షూటింగ్ కూడా అనుకున్న షెడ్యూల్స్ ప్రకారమే సాగుతోందని స్పష్టం చేసింది. రూమర్స్‌ను షేర్ చేయొద్దని విజ్ఞప్తి చేసింది. సన్ పిక్చర్స్ నిర్మిస్తోన్న ఈ ఫాంటసీ ఎంటర్‌టైనర్‌లో దీపిక కొన్ని క్రేజీ యాక్షన్ సన్నివేశాల్లోనూ నటించనున్నట్లు తెలుస్తోంది. అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ ఆమె ఈ సీక్వెన్స్ చేస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో ఆమెతో పాటు మరికొందరు హీరోయిన్‌లు కూడా నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. రష్మిక, జాన్వీకపూర్, మృణాల్ ఠాకూర్ పేర్లు కూడా వినిపిస్తున్నప్పటికీ, అధికారికంగా మాత్రం ఇంకా చిత్రబృందం వెల్లడించలేదు. ఇందులో ప్రధాన పాత్రల్లో ఎవరు అతిథి పాత్రల్లో ఎవరనే విషయంపై స్పష్టత రావడానికి మరింత సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఏడాది ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలోని లుక్ కోసం అల్లు అర్జున్ రోజూ 3, 4 గంటలు సమయం వెచ్చిస్తున్నారని సినీవర్గాలు చెప్పాయి.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com